16.3.54

THE ANDHRA PATRIKA · MADRAS.

Reg. No. M. 1118 6 పేజీలు వెల 1 అణా.

అందరికీ అందుబాటైన ఆయుర్వేదచికిత్స: ఉత్తమ పరిశోధన సాగించాలని శ్రీ శ్రీప్రకాశ

—6 వ పేజీ

ఆంధ్రపత్రిక

300384

సంపుటం 40. సంచిక 341 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారము 16-3-1954

తూర్పు బెంగాలులో గవర్నరు పరిపాలన: గవర్నర్ జనరల్ ఉత్తరువు

—3 వ పేజీ

డిమాండ్లవారీగా బడ్జెట్‌పై శాసనసభలో చర్చ ప్రారంభం

"పురపాలక సంఘాధ్యక్షులకు కార్య నిర్వహణాధికారిని ఇవ్వాలి"

ద్వంద్వ విధానానికి స్వస్తి చెప్పాలని ఆంధ్రమున్సిపల్ ఛైర్మన్ల సమావేశ తీర్మానం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, మార్చి 15: పురపాలకసంఘ పరిపాలనలో ప్రస్తుతం కొనసాగుతున్న ద్వంద్వ పద్ధతికి స్వస్తిచెప్పడానికి వీలుగా పురపాలకసంఘాల, ప్రజారోగ్య, పట్టణ ప్లానింగ్ చట్టాలు రద్దుచేసి, వాటిస్థానే కొత్తశాసనాన్ని ప్రవేశపెట్టాలనీ, తద్వారా పురపాలకసంఘాధ్యక్షులకు కార్యనిర్వహణాధికారాన్ని కూడా కలుగజేసి పరిపాలన సమర్థతతో నిర్వహించబడటానికి దోహదం చెయ్యాలనీ నిన్న ఇక్కడ డా॥ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ మున్సిపల్ ఛైర్మన్)గారి అధ్యక్షతన సమావేశమైన ఆంధ్రరాష్ట్ర పురపాలకసంఘాధ్యక్షులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

పురపాలకసంఘ పరిపాలనను గురించి కేంద్రసభాపతి ముదలియార్ నివేదిక మీద ప్రభుత్వం ప్రచురించాలనీ, మోటారు బండ్ల పన్నుల వసూలు, టోలు గేటుపన్నుల పరిహారాలను పరిశీలించి మోటారుబండ్ల పన్నుద్వారా వచ్చే రాబడిలో హెచ్చు భాగాన్ని పురపాలకసంఘాలకు మంజూరుచేయాలనీ, అన్నిప్రాంతీయ సంఘాలలో సంఘాధ్యక్షులకు ప్రాతినిధ్యం కల్పించేయబడాలనీ, తిరుపతి పురపాలక సంఘాధ్యక్షుడు తిరుపతి దేవస్థానం కాబట్టి ప్రత్యేకంగా నియమించాలనీ మరికొన్ని తీర్మానాలు చేశారు.

అధ్యక్షులమండలి

ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల సమితి (ఛాంబర్ ఆఫ్ మునిసిపల్ చైర్మన్స్)ని ఏర్పాటుచేయాలని నిన్న జరిగిన సమావేశమైన రాష్ట్రంలోని పురపాలక సంఘాధ్యక్షుల ప్రథమ సమావేశమిదేనని తీర్మానించారు.

మండలి నిర్మాణానికి ఒక చిత్తు పథకాన్ని తయారుచేయటానికి ప్రియులు ఎ.సి. సుబ్బారెడ్డి (ఏలూరు) కన్వీనరుగానూ, డాక్టరు ఎ. ఎల్. నాగేశ్వరరావు (రాజమండ్రి), డి. వెంకటరావు (ఏలూరు), సి. వి. కె. రావు (కాకినాడ), డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ) గారలతో ఒక సంఘాన్ని నియమించారు. మే నెలాఖరుకు జరిగే సర్వసభ్య సమావేశంనాటికి, వీరు చిత్తు పథకాన్ని అందజేయాలి.

[నిన్న ప్రారంభమైన మున్సిపల్ అధ్యక్షుల సమావేశంలో స్థానిక పరిపాలనాశాఖామంత్రి తిమ్మారెడ్డిగారు అర్థాంతరంగా ఈ విధంగా కూడా తెలియజేశారు.]

రాష్ట్రంలోని పురపాలక సంఘాలు ప్రభుత్వాన్ని డబ్బుకోరని పంటూ లేవే లేనివీ, కూచి ప్రభుత్వమే లోటుతో నడిచేటప్పుడు ఎంతో పరిపక్వతతో పరిపాలనలో సహకరించడంలో అనుమానాస్పదమైన విషయమేనని, పురపాలక సంఘాలు ఖర్చు తగ్గించుకోటానికి ప్రయత్నించినప్పటికీ, పరిపాలనాధికారులు, ప్రజాప్రతినిధుల ద్వంద్వ శాసనాధికారంగా ఎవరూ క్రిందకు తీసుకోవడం జరగటం లేదన్నారు. ఈ పథకంలో ఆంధ్రప్రభుత్వం సంస్థరణలు చేపట్టదలచిందనీ, ఎరైన పంథాలో సవరణ పక్షంలో ఇవి సత్ఫలితాలుగా కలగవనీ, పురపాలక సంఘాలు అధ్యక్షులు ఆచరణయోగ్యమైన సిఫారసులు సూచనలు చేస్తే ప్రభుత్వం అమలుపరచటానికి భేదపడదనీ, ప్రభుత్వం మంచివి చేస్తుందనీ, దేశం అభివృద్ధిపొందాలనీ, మంచిని తామే చేస్తున్నామని ఇతర పార్టీలు ప్రచారం చేసుకుంటున్నా, ప్రభుత్వం తమ విధిని నిర్వర్తిస్తున్నందుకు గర్వపడుతుందన్నారు.

వివిధ ప్రభుత్వశాఖల మధ్య పరస్పర సహకారభావం లేదనీ, పురపాలక సంఘాలలో కమీషనర్లూ, ఇంజనీర్, ప్రజారోగ్యశాఖకూ మధ్య పరైన సహకారం కనపడటం లేదన్నారు.

పురపాలక సంఘాధ్యక్షులు చేసిన సూచనలు, సలహాలు అనుసరించగానూ ఆచరణలోకి తెస్తగానూ లేవనీ, పురపాలక సంఘాలు ప్రజాన్యాయ పద్ధతిన పనిచేయాలని ఉన్నా ప్రజాస్వామ్యం అవసరమైతే నిరంకుశత్వంగా

(3వ పేజీ చూడుడు)

పదివేలేళ్లనాటి రాతి పరికరాలు

న్యూఢిల్లీ, మార్చి 15: పదివేలేళ్లనాటి పనిముట్టుగా తీర్చిన లభించిన రాతి పరికరాలు బెంగాలులోని దుర్గాపూరులో దొరికాయి. పురావస్తుశాఖవారు వీటినికనుగొన్నారు. ఇవి పలువా రోజుల నాటివై వుంటాయన్న లెక్క ప్రకారం చూస్తే అప్పటికి గంగానదీ పరివాహమైదానాలలో మానవులు నివసించిన కాలం కాగం లేదు. దుర్గాపూర్-బర్ద్వాన్ జిల్లాలో వుంది. దామోదర వాలీ కార్పొరేషన్ వారు అక్కడొక బాలికోదుతున్నారు.

కర్నూలులో ఏప్రిల్ మొదటివారంనాటికి 300 ఇళ్లు తయారు

కర్నూలు, మార్చి 15: రాజధాని నగరంలో నిర్మింపబడుతున్న మొదటి మూడువందల గృహాలు, ఏప్రిల్ మొదటివారంలో ప్రభుత్వ సిబ్బంది ఉపయోగించుకోటానికి ఇవ్వటం జరుగుతుంది.

ఈ గృహాలకు పైకప్పులూ త్రాగునీటి వసతులూ సిద్ధపరచాలి. నీటిసౌకర్యాలు ఏర్పాటవుతున్నాయి. ఏప్రిల్ ప్రారంభంనాటికి విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు కూడా పూర్తి అవుతాయి.

పదిమంది గెజిటెడ్ అధికారులకూ, మిగిలినవి ప్రెస్ రిపోర్టర్, పోలీసు, పబ్లిక్ వర్క్స్ శాఖలలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులకూ కేటాయిస్తారు.

మొత్తం ప్రభుత్వదశలో 500 గృహాల నిర్మాణం జరగవలసివుంది. మిగతా 200 గృహాలనిర్మాణం తర్వాతి జరుగుతుందని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

అమెరికన్ సేన కొరియానుంచి తరలింపు

టోక్యో, మార్చి 14: అమెరికన్ 187 డివిజన్ సైనికులు వియ్యుంగుకి పైగా కేడు కొరియానుంచి బయలుదేరారు. అమెరికా కొరియానుంచి ఉపసంహరించదలచిన రెండు డివిజనులలో 5 వ డివిజన్ ఒకటి.

తిరుకొచ్చిలో వామపక్ష ప్రభుత్వాన్ని బలపర్చడానికే ప్రజాసోషలిస్టుల నిర్ణయం

తిరువనంతపురం, మార్చి 15: తిరుకొచ్చి శాసనసభ ప్రజాసోషలిస్టు పార్టీవారు వామపక్ష ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని బలపర్చటానికి నిశ్చయించారు.

పార్టీ సమావేశం గతరాత్రి పట్టం తానుపిళ్ళై అధ్యక్షతన జరిగింది. 19 మంది సభ్యులు హాజరైనారు. దాదాపు 4 గంటలసేపు చర్చలు జరిగాయి. అనంతరం కాంగ్రెసును అధికారంలోకి రాకుండా చేయటానికీ, రాజ్యాంగం భగ్నం కాకుండా చేయటానికీ వామపక్ష ఐక్య సంఘటన ఏర్పరచి మంత్రివర్గాన్ని బలపర్చటానికి ఏకగ్రీవంగా తీర్మానించాయి అయితే ఈ సహకారం పనర్దిరంపులకు ఒక పద్ధతు పెట్టారు. అదేమటంటే, వామపక్ష ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రజాసోషలిస్టుపార్టీ సిద్ధాంతాలనూ, కార్యక్రమాన్నీ అనుసరించి పంతివరకూ, రాష్ట్ర క్షేమంకోసం పని చేసినంతవరకూ మాత్రమే తాము వారిని సమర్థిస్తారని.

తాము ఏర్పాటు చేసే మంత్రివర్గానికి ప్రజాసోషలిస్టుపార్టీ సహకారం అర్థిస్తూ వామపక్ష ఐక్య సంఘ నాయకుడు టి. వి. థామస్ తానుపిళ్ళైకన్న నొక జాబు వ్రాశారు. ప్రజాసోషలిస్టు పార్టీ నిర్ణయం థామసుకు తెలియచేశారు.

థామస్ రేపు సాయంత్రం రాజప్రముఖ్‌ను కలుసుకోనున్నారు. తాము 40 మంది సభ్యులు గల వామపక్ష ఐక్యసంఘాలకు నాయకుడుగా ఎన్నికైనారనీ, కలుసుకొని మాట్లాడే అవకాశం కలిగించ వలసిందనీ నిన్న పుదయం ఆయన రాజప్రముఖ్‌ని కోరనున్నారు.

ఇదిలా వుండగా, శాసనసభ కాంగ్రెసుపార్టి నాయకుడు గోవిందమీనన్ నిన్న నాయంత్రం రాజప్రముఖ్‌ను కలుసుకొని మాట్లాడారు. పరిస్థితులు గమనించి మంత్రివర్గ నిర్మాణం విషయంలో కాంగ్రెసుపార్టి మెంటరీబోర్డు సలహా సంప్రతింపులతో తగు చర్యలు తీసుకోవటానికని ఏర్పాటు చేయబడిన ముగురు సభ్యుల సంఘం ఇవ్వాళ సమావేశం కానున్నది.

వామపక్ష సంఘటనబాధ్యత

ప్రజాసోషలిస్టుపార్టి సంయుక్త కార్యదర్శి అశోకమెహతా బొంబాయిలో మాటలాడుతూ, తిరుకొచ్చిలోని వామపక్ష ఐక్యసంఘటనవారు రాష్ట్రక్షేమంకోసం పార్టీక్షేమం అధికమనిభావించరని అభిప్రాయపడ్డారు.

విద్యుచ్ఛక్తిశాఖపద్దుక్రింద 93 లక్షల గ్రంటు ప్రతిపాదనకు ఆమోదం

నిర్ణయించిన వ్యవధి చాలని ప్రతిపక్షసభ్యుల పేచీ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, మార్చి 15. మూడురోజుల విరామానంతరం శాసనసభ ఈ వుదయం స్పీకరు వెంకట్రామయ్యగారి అధ్యక్షతన సమావేశమయినది. ప్రశ్నోత్తరాలు పూర్తి అయిన తరువాత, 1954-55 వ సంవత్సరం బడ్జెట్ డిమాండ్లను పరిశీలనకు తీసుకొనవలసిందిగా సభవారిని కోరుతూ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు తీర్మానం ప్రతిపాదించగా సభవారు ఆమోదించారు. వివిధ డిమాండ్లు ఏ వరసక్రమంలో పరిశీలించవలసినదీ ముఖ్యమంత్రి సూచించారు. ఆ తరువాత విద్యుచ్ఛక్తి సప్లయిశాఖ పద్దుకు 93 లక్షల 37 వేల మూడువందల రూపాయలను కేటాయించమని కోరుతూ ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు డిమాండును సభలో ప్రతిపాదించారు.

ఈ డిమాండుమీద అసెంబ్లీలో సుమారు రెండుగంటల సేపు చర్చజరిగిన తరువాత వోటింగు లేకుండానె సభవారు దానికి కేటాయించబడిన డబ్బును ఆమోదించారు

ముఖ్యమంత్రి సూచించిన డిమాండ్ల వరసక్రమంలో విద్యుచ్ఛక్తి సప్లయిశాఖ డిమాండుకు ప్రథమ స్థానం వచ్చింది. ఆ డిమాండును పరిశీలనకు ఉపక్రమించేముందు శ్రీ సి. వి. కె. రావు (కమ్యూ-కాకినాడ) గారు మాటాడుతూ వివిధ డిమాండ్లకు కేటాయించబడిన వ్యవధి పని, ఆయా డిమాండు ఎప్పుడెప్పుడు పరిశీలనకు వచ్చేదీకూడా ప్రభుత్వం సూచించాలన్నారు.

అంతట ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు మాటాడుతూ వివిధ బడ్జెట్ డిమాండూ ఏక్రమంలో పరిశీలనకు వచ్చేది, వీటి పరిశీలనకు వ్యవధీ ఇదివరకే నిర్ణయించి బడినవన్నారు

శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూ-జగ్గయ్యపేట): నిర్ణయించబడిన కాల వ్యవధికి కట్టుబడి ఉండాలి.

స్పీకరు: నిర్ణయించబడిన వ్యవధ అనుసరించబడుతుంది. గ్రాంటు మీద చర్చకు కొన్నిగంటలు కేటాయించబడినవి. ఇక అవి యం పదిలిపెట్టండి.

విద్యుచ్ఛక్తి శాఖకు 93 లక్షల 37 వేల రెండువందల రూపాయలు కేటాయించమని కోరే డిమాండును సభలో ప్రతిపాదించుతూ ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఇలా అన్నారు:

"రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సప్లయిని అభివృద్ధిచెయ్యాలని ఆంధ్రప్రభుత్వం వారి సంకల్పం. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ఉండగా విద్యుచ్ఛక్తి సప్లయికి సంబంధించినంతవరకూ ఆంధ్రప్రాంతం వెనుకబడివుంది. ఈవాడుకూడా ఈ విషయంలో ఆంధ్రప్రాంతం వెనుకపడి వున్నది. శేషించిన మద్రాసు రాష్ట్రంతో పోల్చితే ఆంధ్రరాష్ట్రం చాలా వెనుకబడి వున్నది. మాచ్‌ఖండ్, తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు పూర్తి అయితే ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందుతుంది ఈ రెండు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులతో నెల్లూరు జిల్లాలోను తెలంగాణా జిల్లాలలోనూ మరికొన్ని (థర్మల్) విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాలున్నవి. ఈ ప్రాజెక్టుల నుంచే కాక మైసూరు, మద్రాసు రాష్ట్రాలనుంచికూడా ఆంధ్రకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడుతుంది. మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తి అయితే ఒంగోలు వరకూగల ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయవచ్చు.

"వంటనే కాకపోయినా రెండేండ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది తుంగభద్ర ప్రాజెక్టు వంటనె పూర్తి అవుతుందని చెప్పడానికి వీలులేదు. ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలు రెండూ ఈ ప్రాజెక్టును నిర్మించుతున్నవి. ఆ ప్రాజెక్టు విద్యుత్తియయ్యే విద్యుచ్ఛక్తిలో అధికభాగం ఆంధ్రకు సుమారు 80 వంతులు ఆంధ్రకు సప్లయి చేయబడుతుంది. మిగిలినది మైసూరుకు సప్లయి చేయబడుతుంది. ఈ ప్రాజెక్టు వద్ద తయారయ్యే విద్యుచ్ఛక్తికి ఎక్కువ భాగం రాయలసీమకు ఉపయోగపడగలదు ప్రజలకు ఉపయోగపడే ఇతర థర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాలు కూడా ఉన్నవి. ఈ రెండు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులూ పూర్తి అయ్యేటప్పటికి ఇంకా ఎక్కువ అవసరం కావుండా నిలయినన్ని ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయించడానికి వీలుగా సిబ్బందినీ, వస్తువులనూ సమకూర్చాలని ప్రభుత్వ సంకల్పం.

"మాచ్‌ఖండ్ నుంచి సుమారు లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సప్లయి అవుతుంది. 1955 వ సంవత్సరానికి సుమారు 50 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అక్కడ తయారవుతుంది ప్రాజెక్టు పూర్తి అయేటప్పటికి లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. ఆ ప్రాజెక్టును కూడా ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలు రెండూ కలిసి నిర్మించుతున్నవి. అక్కడ తయారయ్యే విద్యుచ్ఛక్తిలో కూడా ఎక్కువభాగం ఆంధ్రకు సుమారు నూటికి 70-80 వంతులు ఆంధ్రకు సప్లయి అవుతుంది. మిగిలినది ఒరిస్సాకు సప్లయి కాగలదు. ఆ ప్రాజెక్టును 99 సంవత్సరాలపాటు ఆంధ్రకు బాడుగకు ఇవ్వడానికి ఒరిస్సా ప్రభుత్వం అంగీకరించింది. ఆ ప్రాజెక్టూ, తెలితిర హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తియయ్యేలోగా గ్రామాల్లో డీజిల్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పి జ్జే

(2వ పేజీ చూడుడు)

చేనేత సప్తాహ పరిసమాప్తి

అఖిల భారత చేనేతబోర్డు అధ్యక్షుని ప్రకటన

బొంబాయి, మార్చి 14: దేశవ్యాపంగా జరిగిన ప్రథమ చేనేత సప్తాహం చాలా విజయవంతంగా సమాప్తమైందని అఖిల భారత చేనేత బోర్డు అధ్యక్షుడు టి. శ్యామిశాధికారి అన్నారు.

ఈ సప్తాహం దేశ ఆర్థిక వ్యవస్థలో ఈపరిశ్రమకుంతి ప్రధాన స్థానమున్నదో ప్రజలకు బాగా తెలియచేసిందనీ, ప్రజలకు ఈవిషయమై ఇప్పుడుగుర్తించిన అభిరుచిని పరిపాలించేందుకు ఇక కృషి జరగాలనీ అయిన అన్నారు.

అనంతపురం ప్రభుత్వ కళాశాలలో అసర్బ్‌కోర్సు

వచ్చే జూన్‌నుంచి ప్రారంభించడానికి సాధ్యపడదని ఉపముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, మార్చి 15: "అనంతపురం ప్రభుత్వ కళాశాలలో వచ్చే జూన్‌నుంచి పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించడం సాధ్యం కాదు. ఈ వ్యవహారం పూర్తిగా ఉపప్రభుత్వానికి సంబంధించినది కాదు కళాశాలకు సంబంధించిన అనుమతి కూడా ఇందుకు కావాలి. త్వరలో పెనుకొల్పాలనుకొంటున్న శ్రీ వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తు ఆధ్వర్యాన తిరుపతిలో సైన్సుకోర్సులు ప్రారంభించ బడుతున్నవి" అని విద్యాశాఖ మంత్రి ఎస్. బి. సి. పట్టాభిరామారావుగారు ఈరోజు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయాన ప్రకటించారు.

అనంతపురం ప్రభుత్వ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు ప్రారంభించే విషయం పరిశీలనలో ఉన్నదని వాగిరెడ్డిగారి ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి జవాబు చెప్పారు.

శ్రీ వాగిరెడ్డి: ఈ సమస్య పరిశీలనకు ప్రభుత్వానికి ఎంతకాలం పడుతుంది? ప్రభుత్వం ఒక నిర్ణయానికి ఎప్పుడు రాగలుగుతుంది?

మంత్రి: నిమ్మర్షిగా ఏళ్లు, నెలల్లో నేను జవాబు చెప్పలేను. కాని చాలా కాలంనుంచీ ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. అయితే అనంతపురం కళాశాల మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధించ బడిన కళాశాల. ఈ కళాశాలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధించాలని సూచన ఒకటి అఖిల మద్రాసురాష్ట్ర ప్రభుత్వ పరిశీలనకు వచ్చింది. కాని యీలోగా రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయం కావాలని ఆందోళన వచ్చింది. రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అవసరమయిన ఒక బిల్లు తయారు చేయబడుతున్నది. ఆ బిల్లు తయారయ్యేవరకూ ఏమీ జవాబు చెప్పడానికి సాధ్యం కాదు.

శ్రీ వాగిరెడ్డి: అనంతపురం కళాశాలలో సైన్సుకోర్సులు ప్రారంభించడానికి కావలసిన అన్ని కళాశాలన్నీ ఉన్నవి. కనుక 1954 జూన్‌లో ఆ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించే విషయం ప్రభుత్వం పరిశీలించుతుందా?

మంత్రి: ఈ కోర్సులను ప్రారంభించాలని ప్రభుత్వమూ మంత్రులూ ఎంతగా వాంఛించినా ఇందుకు ముందుగా ఆ విశ్వవిద్యాలయంవారి అనుమతి కావాలి. కొత్తగా నెలకొల్పాలనుకుంటున్న విశ్వవిద్యాలయానికి ఆ కళాశాల అనుబంధించబడే వరకూ ఏమి చెయ్యడమూ సాధ్యంకాదు.

శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి: తిరుపతి విశ్వవిద్యాలయం నెలకొల్పబడేవరకూ వేచి ఉండకుండా అన్ని సౌకర్యాలూ వున్న అనంతపురం కళాశాలలో ఆప్సెస్సోర్సులు ప్రారంభించే విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుందా?

మంత్రి: విద్యార్థులకు ఇష్టమున్నదు ఇబ్బందులు ఏమీలేవు. ఈ కోర్సులలో శిక్షణపొందదలచిన రాయలసీమ విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరవచ్చు. రాయలసీమవిద్యార్థులకొరకు తిరుపతిలో సైన్సు తరగతులు ఏర్పాటు చేయబడుతున్నవి.

శ్రీ టి. ఎన్. వెంకట సుబ్బారెడ్డి: అంటేఆంధ్రవిశ్వవిద్యాలయం. రాయలసీమ విద్యార్థులకు ప్రవేశం లేదనీ దాని అర్థమేగా? మద్రాసు విశ్వవిద్యాలయంవారు ఇకముందు వారి విద్యార్థులకు అధిక ప్రాముఖ్యం ఇస్తారు

(2 వ పేజీ చూడుడు)

అన్నంరాష్ట్రతీరంపైప్రెంచి పీట్నాంసేనలదండయాత్ర

రేవుపట్టణం ఆక్రమణ

సైగాన్, మార్చి 14: కొన్ని వేలమంది ఫ్రెంచి, వీట్నాం సైనికులు నిన్న నౌకలద్వారా దాడిచేసి, మధ్యఅనాంతీరంలో ఉన్న క్వీనాన్ రేవును ఆక్రమించుకున్నారు. నౌకల ఫిరంగులు, విమానాలు తోడ్పడుతుండగా ఆ సేలు తీరానికి దిగి రేవును పట్టుకున్నవి. వీట్మిన్‌ల ప్రతిఘటన చెప్పుకోదగినట్లు లేదు.

దీనితోపాటుగా, క్వీనాన్ రేవుకు సమీపంలోనే ఉన్న పూకాద్వీపాన్ని కూడా ఫ్రెంచి కమాండో సైనికులు వశపరుచుకున్నారు.

క్వీనా సైనా సముద్రం మీదఉన్న ప్రముఖరేవుల్లో ఒకటి. ఇది సైగాన్‌కు 250 మైళ్లు ఈశాన్యంగా ఉన్నది. ఇండోచైనా మధ్యభాగంలో ఉన్న ప్రధాన రహదార్లలో ఒకదానికి ఇది కీలకస్థానంలో ఉన్నది.

దీన్ బీన్ ఫూ పర్వత ప్రాంతంమీద వీట్మిన్‌ల ఒత్తిడి ఎక్కువయినట్లు ఫ్రెంచి అధికారులు చెప్పడంచారు. తమ ఫిరంగులు అక్కడ అరు ఫ్రెంచి విమానాలను కూల్చివేసినట్లు వీట్మిన్ రేడియో ప్రకటించింది. హో చి యీ-హైఫాంగ్ రహదారి వెంట తమ బలాలు ఫ్రెంచి శ్రేణుల వెనక్కి జోరుబడి అనేక ఫ్రెంచి స్థావరాలను ధ్వంసం చేసినట్లు కూడా ఆ రేడియో ప్రకటించింది.

దీన్ బీన్‌ఫూ పరిసరాల్లో వీట్మిన్ విజయం

సైగాన్, మార్చి, 15: ఉత్తర ఇండోచైనాలో ఫ్రెంచి పర్వత ప్రాంతం దీన్‌బీన్‌ఫూ-ఈశాన్య దిక్కులో ఒక స్థావరాన్ని ఫ్రెంచి సేనలు ఖాళీ చేయవలసి వచ్చిందని ఫ్రెంచి సైన్యకార్యాలయం నేడు వెల్లడించింది. అక్కడి ఫ్రెంచి సైన్యం సురక్షితంగా ఇతర ప్రాంతాలకు కదిలిపోయిందని ఆ ప్రకటన తెలియజేసింది.

ఈ పోరాటంలో రక్తపాతం పటాలం యాభయ్యో తమకు పట్టుబడటమో, చచ్చిపోవటమో జరిగిందని వీట్మిన్ రేడియో నేడు ప్రకటించింది.

తిరిగి హోషిమిన్ సూచన

హాంకాంగ్, మార్చి 18: ఇండోచైనాలో యుద్ధవిరమణ సంప్రదింపులు జరపటానికి తాము సిద్ధమేనని వీట్మిన్ నాయకుడు హోషిమిన్ నేడు తిరిగి సూచించాడు.

ప్రధాని నెహ్రూ ఇండోచైనా యుద్ధవిరమణకు ఇటీవల చేసిన విజ్ఞప్తి మీద నేడు వ్యాఖ్యానిస్తూ, వీట్మిన్ రేడియో హో సూచనను వెల్లడించింది.

హైఫాంగ్ రేవునుంచి హోనోయ్‌కి అమెరికన్ లయుధసంపత్తులు రవాణా అవుతున్న ప్రధానమార్గాన్ని నేడు వీట్మిన్‌లు దాడిచేసి ధ్వంసం చేశారు. ఆ తరువాత ఫ్రెంచి సేనలు తిరిగిమార్గాన్ని విరాటంకంచేసినట్లు ప్రకటించబడ్డది.

హైద్రాబాద్ హరిజనులకు నివేశన స్థలాలు

హైదరాబాదు, మార్చి 14: ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఇవాళ అమ్మగూడాలో 824 మంది హరిజనులకు, ఇండ్లు కట్టుకొనే నిమిత్తం, 22 ఎకరాలమేర నివేశనస్థలాల సర్టిఫికెట్లను పంచిపెట్టారు.

నీకిందరాబాదులో నెలకొనియుండిన బ్రిటిషు సైనికులకు ఖాళీచేసి బయటకుపోవడానికి అరవదినంనుంచి వచ్చిన హరిజనులు ఆ సైనికులు స్వదేశం తిరిగిపోయినదాటినుంచి నిరాశ్రయులుగా ఉండిపోయారు. ఈ అవాంతరాలకుగాను అమ్మగూడాలో నిర్మింపబోతున్న ఈ కాలనీకి 'జైజవాహర్ నగర్' అని పేరు పెట్టదలచుకొన్నారు.

రామకృష్ణరావుగారు ఈ సందర్భంలో మాట్లాడుతూ, హరిజనుల పునరావాసంకోసం సమైన భూమిని ప్రభుత్వం కొనుగోలుచేసిందనీ, గృహనిర్మాణం పథకం ప్రధానమైనదనీ, ఆమోదించకు కూడా ఆమోదించారనీ, ఇండ్లు కట్టుకోవడానికి కావలసిన ఇటుకలనూ, కలపనూ కావలసిన ప్రభుత్వం పర్చిపెట్టయత్నింపగలదనీ, కాయకష్టంయూత్రం హరిజనులే ఉచితంగా చేసుకోవలసివుంటుందనీ చెప్పారు. హరిజనులకు గృహవసతిని సంపూర్ణంగా తామే కల్పించి యివ్వడానికి ప్రభుత్వానికి తగినంత ధనం లేదనీ, అదీ కాక గ్రామ సీమల్లో ఇంకా బోలెడంతమంది హరిజనులకు గూడ ప్రభుత్వం పాయంచేయవలసి వున్నదనీ, కాబట్టి హరిజనుల నిమిత్తం కర్చుపెట్టదలచుకొన్న డబ్బంతా ప్రభుత్వం పట్టణప్రాంతాలకే వినియోగింపజాలదనీ అయన అన్నారు.

హరిజనులయోగక్షేమాలపట్టమాపుతున్న శ్రద్ధాసక్తులకు ముఖ్యమంత్రిని పార్లమెంటు సభ్యుడు యం. ఆర్. కృష్ణాగారు ప్రస్తుతించారు.

ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి అనంతలక్ష్మిగారు ఆ పాదుకుపడ ఉన్న కాలనీలోని హరిజనులకు ధాన్యమూ, బట్టలూ పంచిపెట్టారు.

ఈ పనులకొరకు సంఘసేవాశాఖ డెప్యూటీ మంత్రి శంకరదేవుగారూ, సంఘసేవాశాఖ డైరెక్టరు కె. అబ్దుల్ గఫూరుగారూ కూడా హాజరయ్యారు.

శాసనసభ్యులు జె. బి. ము త్యాలరావుగారి పందవ సమర్పణంతో సమావేశం ముగిసింది. స్వ. వి.

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ ఫాల్గుణ శు॥ ద్వాదశి 1954 సం॥ మార్చి 16 మంగళవారం
సం॥ ద్వాదశి ప 12-44 ఆర్రా రా 8-37
వర్జ్యం ప 8-32 ల 10-16
శు॥ త్రయోదశి మార్చి 17 బుధవారం
బు॥ త్రయోదశి ప 8-18 శుభ రా 10-46
వర్జ్యం ప 9-42 ల 11-27 కు

ఆంధ్రపత్రిక

ఉదయమునే మొదలించిన పనులన్నీ భద్రమగు తన మనసును గట్టి పాటుతన కవిసేయుటకిని పరాయణమగు పరమదర్శనమగుము తెల్పన్-(మహాశతము)

శ్రీ విజయ సం॥ ఫాల్గుణ శు॥ ద్వాదశి
మంగళవారం

స్థానిక స్వపరిపాలన

స్థానిక స్వపరిపాలనా సంస్థలు వాటి హక్కులు, అధికారాలనుగురించి మాత్రమే గాక, వాటివిధులు, బాధ్యతలు గురించికూడా సదా విచారించుకుంటూ వుంటే, స్థానిక సంస్థలు ఒక సమస్యగా తియారయ్యేవిశావు, సభ్యులు తాము ప్రజాప్రతినిధులమని గర్వపడింతో తృప్తిచెందక, ప్రజాప్రతినిధులుగా తాము ప్రజలకు చేస్తున్న సేవ ఏమో అనుక్షణం ఆలోచించుకుంటూ వుంటే అధికారులతో సంఘర్షణకు వ్యవధి వుండదు; అవకాశమూ వుండదు. రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన సదుద్యోగులు ప్రజాప్రతినిధులు కారని, వారికి ప్రజలసమస్యలు తెలియవని కనుక అధికారులు అధికారుల అదుపు ఆజ్ఞలకు లోబడి వుండాలనే వాదాను ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని ఆధారంగా పెట్టుకొని అయినా సమర్థింపలేము. నియంతృత్వ విధానంక్రింద మాత్రమే స్థానిక పరిపాలన మొదలు, దేశపరిపాలనవరకూ అన్ని అధికారాలు ఒకేశాఖవరంగా వుంటవి. శాసనాలు చేసేవారూ, వాట్ని అమలు జరిపేవారు ఒక్కరుగానే వుంటారు. కార్యనిర్వాహక నిర్ణయవర్గం వేరుగానూ, కార్యాచరణ వర్గం వారు వేరుగానూ వుండడం అన్నది ప్రజాస్వామికంలో మాత్రమే కన్పిస్తుంది. ప్రజాస్వామిక పరిపాలలోని విశిష్టతే ఇది. ఈ పద్ధతిని రద్దుచేయడానికి ప్రయత్నించేవారు ప్రజాస్వామ్యాన్నే రద్దుచేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పవలసి వస్తుంది.

పురపాలక సంఘాల కమిషనర్లకూ పురపాలక సంఘ అధ్యక్షులకూ వాస్తవానికి సంఘర్షణలకు ఎట్టి అవకాశమూ లేదు. కార్పొరేషను కమిషనర్లు, కార్పొరేషను సంఘమూ ఎంతో సమరసంగా వ్యవహరించి పట్టణ అభివృద్ధికి కృషిచేయ కలుగుచున్నప్పుడు పురపాలక సంఘాలలోమాత్రం ఇట్టి సంఘర్షణ ఎందుకు రావలసి వస్తున్నదో బోధపడదు. పురపాలక సంఘాలు రాజకీయాలకు రంగస్థలము లైనప్పుడు, కొందరు కమిషనర్లు పక్షరాజకీయాలలో ప్రముఖపాత్ర వహించడం జరుగవచ్చు. కొందరు కమిషనర్లు, పురపాలక సంఘాధ్యక్షులతో చేరవచ్చును. మరికొందరు ప్రతిపక్షంతో చేరవచ్చును. అట్టి విపరీత పరిస్థితులలో పురపాలక సంఘ రాజకీయాలన్నీ కమిషనర్లు తిమ్మారెడ్డిగారి ప్రకటనమీదట్టి కేంద్రంగా వృద్ధిశావడం సహజం. కమిషనర్ల పదవులను రద్దుచేసి పురపాలక సంఘాధ్యక్షులను సర్వాధికారులుగా సృష్టించడంతో ఈ సమస్య పరిష్కారం కాదు.

కర్నూలులో ఆదివారం సమావేశమైన రాష్ట్రంలోని పురపాలకసంఘ అధ్యక్షు, ఉపాధ్యక్షుల మహాసభను ప్రారంభిస్తూ ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు "పురపాలక సంఘాలు నిజమైన స్వతంత్రప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థలుగా రూపొందడానికివీలుగా పురపాలక సంఘాల చట్టాన్ని సవరించాలి" అన్నారు. ఆ సవరణ ఎలాజరగాలో మాత్రం వారు సూచించలేదు. వారికి పురపాలక సంఘాల అనుభవంకూడా ఉన్నది. అయితే వారికి పురపాలక సంఘాల అధికారాల విషయంలో, విశాఖ పురపాలక సంఘ అధ్యక్షుడుగావున్న అభిప్రాయాలు, ఆ పదవినివొదలి ఆర్థికమంత్రి అయినతర్వాత వుండకపోవచ్చును. స్థానిక పరిపాలనను, రాష్ట్ర పరిపాలనను ప్రత్యక్షంగా చూచిన విశ్వనాథంగారు కర్నూలు సమావేశ విచారణకు కొన్నిసూచనలు చేయకలిగివుంటే సమావేశంవారు పరిష్కారమైన నిర్ణయానికి రాకలిగి వుండేవారు. అయితే "సాహసించి ఖైదీల సందర్శిని విడుదలచేసినట్లే" పురపాలక సంఘ చట్టాన్ని సవరించివేయబోతున్నామని, ఖైదీలువంతో పంపించినట్లే, పురపాలక సంఘాలు ప్రభుత్వ సాహచర్యకు సంతోషించాలని విశ్వనాథంగారు కర్నూలు సభానిదులను హెచ్చరించారు!

ఏపని చేస్తే ఏం జరుగుతుందో అనే ఆలోచనతో నిమిత్తం లేకుండా 'సాహసే లక్ష్మి' అనే విశ్వాసంతో పనులు చేసుకుపోవడమే ప్రభుత్వ విధానమని ఆర్థికమంత్రి ఇవాళ కొత్తగా వివరింప బనిలేదు. అక్టోబరు 1 వ తేదీ మొదలు మార్చి 15 వ తేదీవరకూ ప్రభుత్వ చర్యలన్నీ అలాగే వున్నవి. వాటి ఫలితాలను వీరు తిరిగి సామాన్య పౌరులై నప్పుడుగాని స్వయంగా అనుభవించి తెలుసుకొనలేరు.

కర్నూలు సభ లక్ష్యాలను వివరిస్తూ విజయవాడ పురపాలక సంఘాధ్యక్షుడు దలపతిరావుగారు పురపాలక సంఘాలు, అన్నింటికి తుదకు ఆసంఘాలకు కూడా,అతీతంగా వుండి సర్వాధికార సమన్వితస్వతంత్రసంస్థలుగా వుండాలని కోరారు. గ్రామపరిపాలనను పంచాయితీలు, నగరపరిపాలనను పురపాలక సంఘాలు ఈ విధమైన సర్వాధికారాలతో నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వాలు అనవసరం కావచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరి పైనా అధికారం వుండని పరిస్థితులు ఏర్పడవచ్చును.

స్థానిక స్వపరిపాలనా విధానాన్ని సవరింపవలసిందే. ఆ విషయంలోఅభిప్రాయభేదాలు లేవు. కర్నూలు సదస్సుకు అధ్యక్షతవహించిన స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ పిరిమ్మా రెడ్డిగారన్నట్లు "పురపాలక సంఘాలకు ఎన్నిక అయ్యే ప్రజాప్రతినిధులకూ, పరిపాలనా నిర్వాహకులకూ సంఘర్షణ తొలగించి పురపాలక సంఘాలు నిజంగా ప్రజాస్వామిక పరిపాలనకు వినియోగపడేదృష్టితో పురపాలకసంఘ చట్టాన్ని సవరించాలి". శ్రీ తిమ్మారెడ్డిగారి ప్రకటనమీదట్టి కమిషనర్ల పదవులను రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి ప్రస్తుతం లేదనే భావం కలుగుతున్నది. ఈ సంఘర్షణను తొలగించడానికి ఏదోఒక వ్యవస్థను రద్దుచేయడమే మార్గమనే అభిప్రాయం స్థానిక పరిపాలనా మంత్రికివున్నట్లు వారి ప్రసంగం సూచించడంలేదు. అయితే వీరికి స్పష్టమైన అభిప్రాయాలూ లేవు "నిబంధనలతో నాకు నిమిత్తంలేదు" అంటూ "ఏదోవిధంగా నిబంధనలతో చాలాఅవసరంఉన్నది" అని అన్నారు. "స్థానిక స్వపరిపాలనా సంస్థలకు సంబంధించినంతవరకు వ్రాయబడిన నిబంధనలు ఏమీ లేకుండా వుంటే బాగుంటుందనుకుంటున్నాను" అంటూనే మంత్రిగారు "అయితే స్థానిక పరిపాలన విషయంలో గతంలో కల్గిన అనుభవం దృష్ట్యా స్పష్టంగా వ్రాయబడిన నిబంధనలు ఉండడం అవసరమని భావిస్తున్నాను" అని కూడా అన్నారు. ఇవియిలా ఉండగా మంత్రిగారికి నేటి పురపాలక సంఘాలలో ఏ మాత్రం విశ్వాసం వున్నట్లు కన్పించదు. "ప్రజలకు కావలసిన సౌకర్యాలన్నీ కల్పించామనీ, అన్నివిధాలా అభివృద్ధిచెందామని పురపాలక సంఘాలన్నీ చెప్పే శుభసమయం రావాలి కాని ఇప్పటి పరిస్థితులు చూస్తే అటువంటి మంచిరోజు ఇక శతాబ్దానికైనా వస్తుందా అన్న అనుమానం కలుగుతున్నది" అని మంత్రిగారన్నారు. ఈ దృక్పథంతో స్థానిక స్వపరిపాలనా సంస్థల సంస్కరణకు ప్రభుత్వం అనుసరించే విధానం స్థానిక సంస్థలకు 'ఎంతవరకు తృప్తికరంగా వుంటుందో చెప్పలేము.

ఆంధ్ర హైకోర్టు

రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానానుసారం జులై 5 నుంచీ ఏర్పడే ఆంధ్రహైకోర్టు తాత్కాలికమైనదని, అట్టి తాత్కాలిక హైకోర్టు స్థాపన రాజ్యాంగ విరుద్ధమని, కనుక అసెంబ్లీ తీర్మానానుసారం ఆంధ్రహైకోర్టు నిర్మాణం జరగరాదని కొందరు వాదిస్తున్నట్లు తెలుస్తున్నది ఇట్టివారిలో కొందరు న్యాయవాదులు గూడా వున్నారని విన్నప్పుడు మాకు ఆశ్చర్యం కల్గింది. జులై 5 న ఏర్పడే ఆంధ్రహైకోర్టు తాత్కాలికంగాదు. హైకోర్టుస్థానమే తాత్కాలికంగా గుంటూరులో వుండాలని అసెంబ్లీతీర్మానం తాత్పర్యం. హైకోర్టు స్థానాన్ని ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చును, పరిస్థితులను బట్టి మార్చుకోవచ్చును. సౌకర్యాలనుబట్టి మార్పు చేసుకోవచ్చును. అందుకు రాజ్యాంగ శాసనం ఏ విధంగానూ అడ్డురాదు. రాష్ట్రహైకోర్టు రాష్ట్ర సరిహద్దులలో వుండాలన్న దొక్కటేనియమం. రాజ్యాంగ శాసనంలోని 214 సెక్షన్ ప్రకారం ప్రతి రాష్ట్రానికీ ఒక హైకోర్టు వుండాలని మాత్రమే వున్నది. ఆ ప్రకారమే ఆంధ్రకు ప్రత్యేకం హైకోర్టు ఏర్పడుతుంది. అది తాత్కాలికం కాదు. రాష్ట్ర రాజధాని వలెనె, రాష్ట్ర హైకోర్టు స్థానంకూడా రాజ్యాంగంతో నిమిత్తం లేకుండానే నిర్ణయం కావచ్చును. హైకోర్టు స్థాపనకు, రాజ్యాంగాన్ని ఆధారం చేసుకొని ప్రతిబంధకాలను కల్పించడానికి ప్రయత్నించే ప్రముఖులు ఈ విషయాన్ని తెలుసుకోవడం మంచిది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నాలను పాటించక గుంటూరులోనే హైకోర్టు స్థాపనకు అవసరమైన ఏర్పాట్లు చేయడం సంతోషించ తగిన విషయం,విశాలాంధ్ర,హైద్రాబాదు రాజధానిగా ఏర్పడే వరకూ ఆంధ్ర హైకోర్టు గుంటూరులోనే వుండగలదనే విషయంలో మాకెట్టిసందేహమూ లేదు. కొందరు ఇప్పటికే హైకోర్టు స్థానాన్ని గుంటూరు నుంచి మరొకచోటికి మార్చించడానికి ప్రయత్నిస్తున్నట్లు, అందుకు రాజధాని మార్పు అస్త్రాన్ని ప్రయోగిస్తున్నట్లు కన్పిస్తున్నది. విరి ప్రయత్నాలు విఫలం కాక తప్పదు. రాజధాని మార్పుకు గుంటూరులో హైకోర్టు స్థాపన ప్రతిబంధకం కాదు సరిగదా ఈ నిర్ణయం అట్టిమార్పుకు అత్యంత అనుకూలమైన పరిస్థితులను కల్పించిందని మా అభిప్రాయం. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అసెంబ్లీ నిర్ణయం రద్దుగాదని జులై 5 నుంచి గుంటూరులో ఆంధ్ర హైకోర్టు పనిచేయగలదని మా సంపూర్ణవిశ్వాసం.

అమ్మోనియా సల్ఫేట్ ధర తగ్గింపు

రైతులకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ మార్చి 14 : అమోనియా సల్ఫేటు ఎరువును హెచ్చుగా ఉపయోగించడానికి రయితులను ప్రోత్సాహపర్చడానికిగాను రాష్ట్రీయ ప్రభుత్వాలు సమయి చేసే ఈ ఎరువు డిలివరీ ధర టన్నుకు 815 రూపాయలుగా భారతి ప్రభుత్వం నిర్ణయించింది. రవాణా ఛార్జీలు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

టన్నుకు 845 రూపాయల చొప్పున ధరకు మించకుండా ఈ ఎరువును రయితులకు అమ్మడానికి రాష్ట్రీయ ప్రభుత్వాలు అంగీకరించాయని ఈ సందర్భమున ఆహార, వ్యవసాయశాఖ చేసిన ప్రకటన తెలుపుతున్నది.

ఇదివరలో రాష్ట్రీయ ప్రభుత్వాలు ఈ ఎరువును అమ్మకం చేస్తున్న ధర టన్నుకు 860-450 రూపాయల మధ్యగా వుండెను.

లేయాకు, కాఫీ తోటలకు ఎరువులు సరఫరా చేసే కంపెనీలకు మార్చి 15 నుంచీ ఈ ఎరువును టన్నుకు 815 రూపాయలకు సరఫరా చేస్తారు.

గయానాలో మరొక సంస్థపై నిషేధం

జార్జిటౌన్ (బ్రి. గయానా), మార్చి 14 : బ్రిటిష్ గయానా అభ్యుదయ యువజనసంఘాలినిషేధిస్తూ గవర్నర్ శాఖేజ్ నేడు ఉత్తరువు చేశారు.

ఇదికాక ఇంతకుముందే డెమరారా యువజన సమ్మేళన, పయోనీర్ యూత్ లీగ్, బ్రిటిష్ గయానా శాంతి సంఘాలను కూడా ప్రభుత్వం నిషేధించింది.

అండమాన్ దీవులలో రాష్ట్రపతి పర్యటన సమాప్తి

స్థానిక భారత పౌరులకు వీడ్కోలు సందేశం

పాన్ కారీ, మార్చి 14 : ప్రకృతి సౌందర్యమునకు, సంపదకు ఆలవాలము అయిన అండమాన్, నికోబారు దీవుల మధురస్మృతులతో అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాదు భారతి నా కాదళ పతాకావాన అయిన 'ఐ ఎన్. ఎస్. ఢిల్లీ'లో మాతృభూమికి బయలుదేరారు.

నికోబారు ద్వీపసమూహము నందలి ఒక ద్వీపమైన పాన్ కారీనుండి ఈనాటి మధ్యాహ్నము బయలుదేరడానికి పూర్వము అధ్యక్షుడు యిక్కడజరిగిన ఒక సభిలో ఉపన్యసిస్తూ ఈ దీవులలో నివసిస్తున్న 85 వేలమంది ప్రజలు తమపట్ల ప్రదర్శించిన అనురాగాతిశయమునకు కృతజ్ఞత వెల్లడించారు. 'మీ శ్రేయస్సును భారతప్రభుత్వం మరవదు. భారతదేశంలో మీకు అర్హమైన స్థానమును అలంకరించండి. మాతృదేశంతో మీ సంబంధాలను దృఢతరం చేయండి. భారతజాతీయభాష అయిన హిందీని నేర్చుకోడంలో మీరుచూపుతున్న ఉత్సాహము ప్రశంసార్హము' అని డా॥ రాజేంద్రప్రసాద్ అన్నారు.

భారతి పతాకనాక మార్చి 17 ఉదయం విశాఖపట్నం చేరుతుంది. ఆదేశ అధ్యక్షుడు శిక్షణనౌకా 'మేఘల'ను తనిఖీ చేస్తారు. ఆంధ్రవిశ్వ విద్యాలయమును వీక్షించి మరుసటి ఉదయమును న్యూఢిల్లీకి విమానంలో వెళ్లిపోతారు.

నికోబార్ ద్వీపసమూహములో ముఖ్యద్వీపమైన కార్-నికోబార్ ద్వీపము సమీపాన 5 కి॥ 120 మైళ్లదూరమువవున్నది. ఇది సుందరము సహజము అయిన హార్బరు. వ్యూహరచనలో ఈ రేవు ప్రాముఖ్యము యింతింతేగాదు. ఈ కారణమున నే ఈ ద్వీపమును తమ స్వాధీనం చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం వారు అధికార సంక్రమణకు రాయబారాలు జరిగినప్పుడు కోరారు. ఈ కాడుగూడా అది సహజమైన రక్షణగా వున్నది. ఈ కారణమువల్ల దొంగతనంగా చేపలు పట్టడానికి మలయా మున్నగు ప్రదేశాలనుండి యిక్కడి చాలామంది వస్తూ వుంటారు. వారిలో కొంతమందిని పట్టుకున్నా చాలమంది తప్పించుకొని పోతూవుంటారు.

భారత ప్రభుత్వంవారు ఈ ద్వీపాలలో 'పరోక్ష పరిపాలనా' విధానమును అనుసరిస్తున్నారు ఇక్కడి, కార్ నికోబార్‌లో గూడా గ్రామ పెద్ద (కెప్టెన్) పరిపాలనా విధానంలో ప్రాముఖ్యంవహిస్తున్నాడు. కార్ నికోబార్‌లో గ్రామ పంచాయతీ సంఘాలు యేర్పడ్డవి. ఈ ద్వీపాల పరిపాలకుడైన అసిస్టెంటు కమిషనరు ఈ పంచాయతీ సంఘాలతో ఆలోచించి కొబ్బరి ధర నిర్ణయిస్తాడు. ఈ ద్వీపాల సంపత్తి కొబ్బరే పై ఆధారపడివున్నది. కార్ నికోబార్, పాన్ కారీలనుండి పాలకు 20 లక్షల రూపాయలు విలువ చేసే 1800 టన్నుల కొబ్బరి ఎగుమతి అవుతున్నది. ప్రభుత్వం నియోగించిన ఒక వర్తకుడు ఎగుమతులు చేస్తూవుంటాడు. ఇంతేగాక మాతృదేశమునుండి తెప్పించాల్సిన సరుకులను తెప్పించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ద్వీపవాసులకు సరఫరాచేస్తాడు కొలంబోమేయర్ ఈ ఎగుమతి వ్యాపారాన్ని సమకూర్చడం కోరారు. ఈ ద్వీపాలకు కొబ్బరి ఎగుమతి ఆదాయమే ప్రధానమైన రక్షణగా వున్నది. ఈ కారణమువల్ల దొంగతనంగా చేపలు పట్టడానికి మలయా మున్నగు ప్రదేశాలనుండి యిక్కడి చాలామంది వస్తూ వుంటారు. వారిలో కొంతమందిని పట్టుకున్నా చాలమంది తప్పించుకొని పోతూవుంటారు.

కొరవంఘాలే నిర్వర్తిస్తాయని అండమాన్, నికోబార్లు ఛీఫ్ కమిషనరు తెలిపారు.

అధ్యక్షుడు యిక్కడ జరిగిన ఒక విందులో గ్రామపెద్దలను. (కెప్టెన్లు) కలుసుకుని వారికి బహుమతులు పంచిపెట్టారు. 67 ఏండ్ల వృద్ధస్త్రీ రాణీ ఇస్టోన్, ఆమె కుమార్తె ఈ విందుకు చీరలు కట్టుకునివచ్చారు. ఈ ద్వీపంలో అధ్యక్షునికి స్వాగతమిచ్చినవారిలో వీరే మొదటవారు. ఈ ద్వీపాల్లో స్త్రీలు సాధారణంగా చీరలు కట్టరు బర్మా స్త్రీలు ధరించే ఉడుపులవంటి ఉడుపులు ధరిస్తారు.

అధ్యక్షుని కాశ్మీరు పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 14 : అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాదు వచ్చేమాసం లో కాశ్మీరు పరిపాలకుల రాజధానియైన జమ్మూనుండి శ్రీనగరు జులుంటారని తెలుస్తున్నది.

అధ్యక్షుడు కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తులో ఉపన్యసిస్తారు.

కటక్‌లో నేతాజీ జన్మించిన గృహం

ఒరిస్సా ప్రభుత్వాధీనం

కలకత్తా, మార్చి 14: కటకములోని జానకీనాథ్ భవనమును, నేతాజీ సుభాష్ చంద్రబోసు జనసంబంధ పవిత్రమైన భవనమును ఒరిస్సా ప్రభుత్వం వారు సంపాదించారని తెలుస్తున్నది.

ఈ భవనమును జాతీయ కార్యకలాపాలకు ఉపయోగిస్తారని, ఆ భవనంలో నేతాజీ పుట్టినదని జాతీయ స్మారకచిహ్నం చేస్తారని తెలుస్తున్నది.

శ్రీ॥ శ్రీ॥ శరద్చంద్రబోసు కుమారుడు శ్రీ అమియనాథ బోసు ఈ సందర్భమున యిట్టివల రెండుప్రశ్నలు వ్రాశారు. మొదటిప్రశ్నము శరద్చంద్రబోసు కుటుంబము ఈ భవనమును ఒరిస్సా ప్రభుత్వానికి దానంచేసిన పత్రము. రెండవది ఈ భవనములోని భూమికి, ఇతర కట్టడాలకు సంబంధించినది. ఈ భూమిని, కట్టడాలను ఒరిస్సాప్రభుత్వం బోసు కుటుంబమునుండి కొన్నది.

రాయలసీమలో నూతుల సబ్సిడీ వసూలు వొయిదా

రెవిన్యూ మంత్రి ప్రకటన

కర్నూలు, మార్చి 15: రాయలసీమలో నూతులకు సబ్సిడీ ఇచ్చే ప్రణాళికను తిరిగి ప్రారంభించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందని రెవిన్యూ మంత్రి కె. కోటిరెడ్డిగారు ఇవాళ శాసనసభిలో చెప్పారు.

మరో అనుబంధ ప్రశ్నకు సమాధానంగా జూలాకటి పూర్వం ఇచ్చిన నూతుల సబ్సిడీలు వసూలు చేయరాదని ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని తెలియకోరారు.

ఆంధ్రలో చిన్న రేవుల అభివృద్ధికి ప్రభుత్వ శ్రద్ధ

44 లక్షలు పెట్టి బందరు కాకినాడ రేవులు మరమ్మతు: శ్రీ సంజీవ రెడ్డి వివరణ

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

కర్నూలు మార్చి 15 : ఆంధ్ర రాష్ట్రంలోని చిన్నచిన్న సముద్ర రేవులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొంటుందని, రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యినాళ శాసన సభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. చిన్న రేవులను అభివృద్ధి చేయాలని నిర్ణయించేముందు ఆ రేవులకు సంబంధించి సమగ్రమైన సర్వేజరపడం అవసరమని శ్రీ సంజీవరెడ్డిగారు శ్రీ కె. కృష్ణారావుగారి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

కాకినాడ రేవు అభివృద్ధికి 2 లక్షల 75 వేల రూ.లు ఖర్చు కాగల ఒక స్కీము, బందరు రేవు అభివృద్ధి 170 వేల రూ.లు ఖర్చు కాగల మరొక స్కీము ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదని డిప్యూటి ముఖ్యమంత్రి వెల్లడించారు. చిన్న రేవుల అభివృద్ధి విషయంలో కె. కృష్ణారావుగారి ప్రశ్నకు సమాధానంగా శ్రీ సంజీవరెడ్డిగారు యీ వివరాలు తెలియచేశారు.

మచిలీపట్నం రేవు: బార్ ఛానెల్ ఒకటి త్రివ్వడానికి 150 వేల రూ.లు వార్ఫులో విద్యుత్ పదుపాయాలు కలుగజేయడానికి 15 వేల రూ.లు సిగ్నల్ గది నిర్మాణానికి 15 వేల రూ.ల ఖర్చు పెట్టాలని సంకల్పింపబడింది.

సిగ్నల్ గదికి జనరేటర్ కొనేందుకు 1952 నవంబరు లగాయితూ 1150 రూ.లు ఖర్చుపెట్టబడినవి. సిగ్నలింగ్ లైటుకు 250 రు.లు సిగ్నలింగు దీపానికి అవసరమైన ట్రాన్స్‌ఫార్మరు కొనడానికి 151 రూలు కర్చుపెట్టబడింది. నవంబరు నుంచి కాకినాడ రేవుకు మరమ్మతు లేమి జరుగలేదు "కృష్ణరావుగారు కళింగపట్నం భీమునిపట్నం రేవులహోదా యేమైనా పెంచుతారా?

మంత్రిగారు :ప్రస్తుతం చేపట్టిన చిన్న రేవుల అభివృద్ధి పనులే యింకా పూర్తికాలేదు. మిగతా చిన్న రేవుల అభివృద్ధికి పూనుకొనడం యిప్పుడు సాధ్యంగాదు.

సి. వి. కె. రావు: గవర్నరు మంత్రులు కాకినాడ వచ్చినప్పుడు ఆ రేవు అభివృద్ధి గురించి కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకొన్నది.

మంత్రి: మేము ఆ సూచనల కనుగుణంగా చర్య తీసుకొంటున్నాము.

శ్రీ లక్ష్మణదాసు: కళింగపట్నం రేవు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటుందా?

మంత్రి : ఈ రేవుగురించి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచిస్తున్నది. వాగిరెడ్డిగారు : ఇసుకదిబ్బల ప్రమాదం నుండి భీమునిపట్నాన్ని కాపాడడానికైనా, ఆ రేవును ప్రభుత్వం బాగుచేస్తుందా.

మంత్రిగారు : ఇసుకదిబ్బలను తొలగించివేసేపని మున్సిపాలిటీది. మున్సిపాలిటీయిందు నిధి లేనిచో ప్రభుత్వ సహాయంఅడిగితే ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదు.

పర్వతరాజుగారు: నర్సాపురం రేవు నుంచి కొబ్బరికాయల ఎగుమతి ప్రారంభమైంది. ఈ రేవుపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధచూపుతుందా?

మంత్రిగారు: ప్రతిరేవునుంచి ఎగుమతి జరుగుతుంటుంది. ప్రతి ఒక సభ్యుడు ఫలానా రేవు బంగరేమని ప్రశ్నిస్తే, ఆలోచిస్తున్నాం అని మాత్రమే నేను చెప్పగలను.

ఈ రేవు అభివృద్ధికి సంబంధించిన వివిధ విషయాలను సవివరంగా పరిశీలించి, ఒక పథకక్రమాన్ని రూపొందించి అమలుపరచడానికి ఉన్నది.

జి. అంజనేయులుగారు: మచిలీపట్నం రేవులో కొలువ బాగుచేయడానికి అఖండ గోదావరి డ్రెడ్జెరును ప్రభుత్వం తెప్పిస్తుందా? మంత్రిగారు: కొలువ బాగుచేయడం ముఖ్యమే. కాని డ్రెడ్జెరును తెప్పిస్తే చాలా ఖర్చవుతుందని చెప్పారు.

పోతిరాజుగారు: మచిలీపట్నం రేవు కొలువలో రు॥ త్రివ్వకానికి, విద్యుద్దీపకాంతికి ఎంతఖర్చు పెట్టబడింది. బడ్జెట్‌లో ఏమైనా ప్రత్యేకంప జరిపవచ్చా?

మంత్రిగారు: కొలువలోతుగా త్రివ్వడానికి 150000, విద్యుత్ పదుపాయాలకు 15000

సిగ్నల్ గదికి 1500 రూ.లు కేటాయించబడినవి. బడ్జెట్‌లో డబ్బు ప్రత్యేకంచకపోయినా ఇబ్బంది లేదు. అవసరమైన యంత్రసామగ్రి దొరకగానే పని ప్రారంభించవచ్చు.

గోపాల కృష్ణయ్యగారు : నీమద్దువాడరేవులో అలాగే ప్రభుత్వం యేర్పాటు చేస్తుందా?

మంత్రిగారు : ఈ ప్రశ్న యెంతవరకు సందర్భోచితంగా ఉన్నదో నాకు తెలియడంలేదు. అయినా ఈ విషయం ఆలోచిస్తాము.

ప్రగడకోట రయ్యగారు : కొద్దిపట్నంతో బాడరేవును బాగుచేయించుము. ఈ రేవు అభివృద్ధి : పయత్నమై పనుర్పించిన విజ్ఞాపనపై ప్రభుత్వం యేమి చర్య తీసుకొన్నదీ తెలుసుకోవచ్చా.

మంత్రిగారు : మాకు కొన్ని విజ్ఞాపనలు వచ్చాయి. ఈ విషయాలన్నీ మేముఆలోచిస్తున్నాం.

నీలాద్రిరావు రెడ్డిగారు, బాడవ రేవు విషయంగూడా ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదా.

మంత్రిగారు: ఉన్నదో లేదో చెప్పలేను కాని, యీ రేవు విషయం గూడా ఆలోచిస్తాము.

డిమాండ్లపై అసెంబ్లీ చర్చ

(1-వ పేజీ తరువాయి)

ఆ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు పూర్తికాగానే అని పని ప్రారంభించే విషయంలో ఆలస్యం జరగకుండా ఉంటుంది.

"ఇప్పుడు ఈ డిమాండుకింద కేటాయింపబడిన డబ్బులో ఎక్కువ భాగం ఈ శాఖ నిర్వహణకే వినియోగించబడుతుంది. ఈలోగా కాలాన్ని గ్రామాలన్నింటిలో డీజెల్, థర్మల్ విద్యుద్ధక్తి ఉత్పాదక కేంద్రాలు నెలకొల్పాలి. విద్యుద్ధక్తి సప్లయికి కావలసిన తీగలు నెలకొల్పబడుతవి. 1955 మార్చిఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తిఅయ్యేటప్పటికి 75 వేల ఆరువందల కిలోవాట్ల విద్యుద్ధక్తి సప్లయి చేయబడుతుంది. 1958 నాటికి లక్షా ముప్పయి వేల కిలోవాట్ల విద్యుద్ధక్తి సప్లయి చేయబడగలదు.

బడ్జెటుడిమాండ్సుచర్చవివరాలు

కర్నూలు, మార్చి 15: శాసనసభి ఈనాటినుంచి ఈనెల 26 తే వరకూ ఈక్రింద సూచించిన క్రమంలో బడ్జెట్ డిమాండ్సను చర్చిస్తుంది:

విద్యుచ్ఛక్తి డిమాండు (2 గం) మోటారుబళ్ళ చట్టం (1 గం) సివిల్ సర్వీస్ (1 గం) జిల్లా పరిపాలన, ఇతిర ఖర్చులు (8 గం) సమాజ అభివృద్ధి కేంద్రాలు (2 గం) పరిశ్రమలు (3 గం) సహకారం (2 గం) వైద్యశాఖ (2 గం) భూమిశిస్తు (4 గం) కార్మికులు (పారిశ్రామిక కార్మికులు కలిపి) (2 గం) మంత్రులు, రాజధాని ప్రధానోద్యోగులు (8 గం) హరిజన అభివృద్ధి (8 గం) విద్యాశాఖ డిమాండు (8 గం) ఇరిగేషన్ (8 గం) ఎక్సైజ్ పన్నులు (2 గం) పోలీసు డిమాండు (8 గం) జైళ్ళు డిమాండు (1 గం)

అనంతపురంలో ఆనర్సు కోర్సు

(1-వ పేజీ తరువాయి)

సైన్సుతరగతుల విషయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిమితాలు కలిగివున్నవి. కనుక మనరాష్ట్రంలో సైన్సుకోర్సులు ప్రారంభించే విషయంగురించి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు తీసుకొంటుందా?

మంత్రి : మేము అడిగి తెప్పాము. తిరుపతి కళాశాలలో సైన్సు తరగతులు ప్రారంభించ బడుతవి. త్వరలో ఈ కళాశాలలన్నీ శ్రీ వెంకటేశ్వర కళాశాలకు అనుబంధించ బడగానే ఈ కోర్సులకు సంబంధించిన నిర్ణయం జరుగుతుంది.

శ్రీ వాగిరెడ్డి : శ్రీ సి. ఆర్. రెడ్డి గారి సిఫారసులప్రకారం ఈ కళాశాలను ఆంధ్రవిశ్వవిద్యాలయానికి అనుబంధించే విషయంలో జరుగుతున్న ఆలస్యం కారణంగా సైన్సు తరగతుల విషయంలో రాయలసీమ విద్యార్థులకు ఇబ్బంది కలుగుతున్నది. కనుక అనంతపురంలో పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులు ప్రారంభించే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

మంత్రి : 1954 జూలైనుంచి అనంతపురం కళాశాలలలో సైన్సు తరగతులు ప్రారంభించమని కమిటీవారు సిఫారసు చెయ్యలేదు. రాయలసీమ విద్యార్థులకు అసౌకర్యమేమీ జరుగకుండా చూస్తాము. అందుకే ప్రభుత్వం తిరుపతిలో సైన్సు కోర్సులను ప్రారంభించుతున్నది.

శ్రీ కె. వరదాచారి: త్వరలో నెలకొల్పాలనుకొంటున్న వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సైన్సు కోర్సులు ప్రారంభించ నున్నారంటే చరిత్ర, రాజకీయ శాస్త్రం మొదలైనవి విద్యాబోధన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడగలవు.

శ్రీ హనుమంతరావు: రాష్ట్ర విభజన జరగగానే యీ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అనుబంధించక పోవడానికి కారణమేమిటి? సి. ఆర్. రెడ

పరిశ్రమలకు ద్రవ్య సహాయం చేసే సంస్థ

ఆరోపణలకు ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి జవాబు

న్యూఢిల్లీ, మార్చి 12: "విచారణ సంఘంవారు పరిశ్రమలకు ద్రవ్య సహాయం చేసే సంస్థపై జరిగిన 9 ఆరోపణలను పరిశీలించి 8 ఆరోపణలు కేవలము నిరాధారములని, సంస్థ దోషమేమీ లేదని నిర్ణయించారు. ఒక ఆరోపణలో కొంత సత్యమున్నదని, అదయినా సంస్థ దోషంగాక ప్రభుత్వమూ, పార్లమెంటు దోషమని తేలిపారు. ఈ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషను ఏ పరిశ్రమలను ప్రోత్సహించాలి - ప్రభుత్వం నిర్వచించాలని కమిటీ కోరింది. ఈ ఒక్క ఆరోపణనే కమిటి కొంతవరకు బుజువు చేసింది" అని ఆర్థికశాఖ డిప్యూటి మంత్రి శ్రీ ఎ. సి. గుహా యీ వేళ పార్లమెంటులో తెలిపారు.

కమిటీ విచేదకపై శ్రీలంకసుందరం గారు లేవదీసిన చర్చకు సమాధానమిస్తూ గుహా యింకా ఇలా అన్నారు. కార్పొరేషను తమ విచక్షణాజ్ఞానమును ఉపయోగించి కొన్ని సంస్థలకు కమిటీ ఉదహరించింది. ఇట్టి అధికారం వారికి వున్నది. ఈ అధికారాన్ని ఉపయోగించే విషయమై భేదాభిప్రాయం వుండవచ్చు. కాని సంస్థదుర్దేశ్యంతో వ్యవహరించిందని లేదా సంస్థ మేనేజింగ్ డైరెక్టరు, ఇతర డైరెక్టలు సంస్థ ద్రవ్యాన్ని దుర్వినియోగం చేశారని సూచించేటటువంటి నివేదికలో ఒక్కటైనా లేదు.

ఒక్క పోరేపూరు గాజు ఫాక్టరీతప్ప తక్కిన పెట్టుబడులన్నీ మంచివిగా వున్నాయి. పోరేపూరు పెట్టుబడి మూసుచికాకు కలిగిస్తునే వున్నది. దాని విషయమై విచారిస్తున్నాము. ప్రభుత్వం వారి ఎరిక, అంగీకారం లేకుండా యేమీ జరగదు.

పోరేపూరు మినహా కమిటీ చేసిన 84 సూచనలను మేము అంగీకరించాము.

ఈ సంస్థలో ప్రభుత్వంవారికి 100కి 40 శాతములు వాటాలు మాత్రం వున్నాయి. ప్రయివేటు సంస్థలకు 60 శాతములు వున్నాయి. తమ డైరెక్టర్లను ఎన్నుకోడానికి వారికి హక్కున్నది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు కాట్లకోసం ప్రార్థిస్తున్నారు. దీనికి యేమీ జరగలేదు. కాన్వాసింగ జరుగుతున్నట్లు బుజువు గూడా యేమీ లేదు."

కాంగ్రెస్ సభ్యులు శ్రీ బన్సాల్, మెహర్కి గారలు కార్పొరేషను సమర్థించారు.

విరుదునగర్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కామరాజనాడార్ మాట్లాడుతూ కమిటి నివేదికలోని మాటలు పరస్పర విరుద్ధంగా వున్నవని చెప్పుతూ దానిపై ప్రభుత్వచర్య గూడా నిర్ద్వంద్వంగా లేదన్నారు. కార్పొరేషను డైరెక్టరు సంబంధంవున్న యే కంపెనీకి సంస్థ అప్పు లివ్వగూడదని కమిటి వారు చేసిన సూచన కమిటీవారి అధికారాన్ని అనవసరంగా పరిమితం చేస్తున్నదని ఆయన అన్నారు.

మద్రాసు కార్పొరేషను పబ్లిక్ నోటీసు

విషయము: ఆస్తి పన్ను-1954-55 సంవత్సరమునకు 15, 16, 20, 22, 23, 25, 27, 28, 33, 42 నం. డివిజన్లలో ముదింపుయొక్క వివరణ.

పైన తెల్పిన డివిజన్లలో 1954-55 సంవత్సరమునకు ఆస్తి పన్ను ముదింపు యొక్క పారణ వివరణ చేయడమైనదనియు, ఇందుకు సంబంధించిన ముదింపు పుస్తకములు రెవిన్యూ ఆఫీసు (రెవిన్యూ శాఖ)లో అన్ని పని దినములలోను ఉ॥ 11 గంటలనుండి మా॥ 5 గంటల మధ్య తనిఖీ చేసికొనవచ్చు పనియనుసరించి ముద్రాసు సిటీ మ్యునిసిపల్ చట్టము యొక్క 2-వ నిబంధన, 4-వ షెడ్యూలు రకింద నేను ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ఇచ్చుచున్నాను:—

డివిజను నం. 15 పాపుకార్ పేట.
,, నం. 16 ట్రిప్లికేన్ చేరిక
,, నం. 20 శెంబియం.
,, నం. 22 కీల్పాక్.
,, నం. 23 పరశువాక్కం.
,, నం. 25 పేరేరి.
,, నం. 27 ఎడపాలయం.
,, నం. 28 పొర్కు టాక్.
,, నం. 33 పుదుపాక్కం.
,, నం. 42 జాం బజార్.

తెలిపిన పేటిషన్లు, అవి ఈ నోటీసు ప్రకటించిన తేదీనుండి 15 దినములలోపున లేక, ఏంపెనీ అయినచో, 30 దినముల లోపున కార్పొరేషను ఆఫీసుకు చేరినచో, విచారింపబడును. ముదింపులో పన్ను ఎక్కువ చేయబడిన ప్రతి సందర్భమునను ఒక ప్రత్యేక నోటీసు జారీ చేయబడును. అట్టి సందర్భమున్నటిలోను పైన తెలిపిన 15 లేక 30 రోజులు పదరు నోటీసు యజమానికి లేక ఆక్రమించి యున్నవారికి జారీ చేయబడిన తేదీ నుండి లెక్కింపబడును.

వి. యస్. సుబ్బరాయన్,
కమిషనరు,
రిప్పన్ బిల్డింగ్సు.

ముద్రాసు,
30-3-1954.

చేనేత పరిశ్రమకు ఆంధ్రప్రభుత్వ ప్రోత్సాహం

అమ్మకంపన్ను రద్దువల్ల దాదాపు 5 లక్షలు నష్టం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, మార్చి 14: ఈ నెల 7వ తేదీన ప్రారంభమయిన అఖిల భారత చేనేత సప్తాహం వల్ల చేనేత పారిశ్రామికునికి సహాయ పడే అవకాశం ఆంధ్ర ప్రభుత్వానికి లభించింది. గుడ్డు, మాంసం, పూలు, కూరగాయలతో పాటు చేనేత వస్త్రాలను కూడా అమ్మకం పన్ను విధించే వస్తువుల నుంచి ప్రభుత్వం మినహాయించడంవల్ల చిన్న చిన్న ఉద్యోగుల బాధలనుంచి చేనేత పారిశ్రామికులకు నిజంగా విముక్తి లభించుతుంది.

ఖాతాలు వ్రాయవలసిన బాధ చేనేత పారిశ్రామికులకు తప్పుతుంది. అమ్మకంపన్ను విధించే వస్తువులనుంచి చేనేత వస్త్రాలను మినహాయించడంవల్ల ప్రభుత్వానికి వార్షికం అయిదు లక్షల రూపాయల ఆదాయం తగ్గుతుంది. అయితే చేనేత వస్త్రాలను కేవలం విక్రయించే దుకాణాలకు మాత్రమే యీ మినహాయింపు సౌకర్యం లభించుతుంది. చేనేత పారిశ్రామికుల అభ్యున్నతికోసం ప్రభుత్వం అయిదు లక్షల రూపాయల విరాళం ఇచ్చిందని చేనేత పారిశ్రామికులు భావించడటం న్యాయం కాగలదు.

ఆ తరువాతి దాదాపు ప్రభుత్వపనులన్నింటికీ చేనేత వస్త్రాలనూ, ఖద్దరునూ వినియోగించాలని పరిశ్రమల శాఖ మంత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో జరిగిన నిర్ణయంఉన్నది. ఆ సమావేశంలో జరిగిన ఈ నిర్ణయాన్ని మంత్రివర్గం ధృవపరచవలసి ఉన్నది అమ్మకంపన్నునుంచి చేనేతవస్త్రాలను మినహాయించాలనే నిర్ణయాన్ని ధృవపరచినప్పటికీ యీ నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం ధృవపరుస్తుందన్న విషయంలో అనుమానమేమీ లేదు.

చేనేత వస్త్రాలను అమ్మకంపన్ను విధించే వాటనుంచి మినహాయించే విషయంగురించి మొదట పరిశ్రమలశాఖ మంత్రి విజయవాడ నుంచి ఒక ప్రకటన చేశారు. ఆ తరువాత మంత్రివర్గం. ఆయన చేసిన నిర్ణయాన్ని ధృవపరిచింది.

పోలీసువారి తలపాగలకూ, అప్పులలో కట్టకూ మొదలయినవాటికి చేనేతవస్త్రాలను, ఖద్దరునూ ఉపయోగించాలని పరిశ్రమలశాఖ మంత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తున్నది. మద్యనిషేధశాఖ అటవీసంపద సముద్ధరణశాఖల ఉద్యోగులు ఖద్దరు, చేనేతవస్త్రాలను ఉద్యోగస్తులుగా వాడతారు. పోలీసు, మద్యనిషేధశాఖల ఉద్యోగులకు స్థానిక చేనేత సహకార సంఘాలు చేనేత వస్త్రాలు సప్లయిచేస్తవి. చేనేతవస్త్రాలు వాడవలసిందిగా స్థానిక పరిపాలన సంస్థలు ఆదేశించబడినవి. ఈ శాఖలకు చేనేతవస్త్రాలు సప్లయిచేసే విషయంలో రాష్ట్ర చేనేత సహకార సంఘం కూడా పెండర్లు దాఖలు చేస్తుంది.

చేనేత పారిశ్రామికులకు కొంతమేరకు చిక్కదానికి వీలుగా చేనేత సహకారసంఘాలను పెలకొల్పే కార్యవిధానాన్ని ప్రభుత్వం అవలంబించుతున్న విషయం పాఠకులకు తెలిసినదే పైగా రంగునీరెలను, ధోవతులలో నూటికి 40 శాతంలు చేనేత పరిశ్రమకు కేటాయించే విషయాన్ని భారతప్రభుత్వం ఆమోదించింది. చేనేత పరిశ్రమ పేస్తువిధినుంచి 37,70,718 రూపాయల క్రమంగా చేనేతపరిశ్రమ సహాయానికి వినియోగించబడుతవి. చేనేత సహకార సంఘాలలో ఇతోధికంగా చేనేత పారిశ్రామికులను సభ్యులుగా చేర్పించడానికి వీలుగా ఆ సంఘాల పెట్టుబడులు ఇస్తారు. చేనేతసహకార సంఘాల పర్యవేక్షణకు గాను విరాళాలు ఇవ్వబడుతవి. రాష్ట్ర చేనేత సహకారసంఘం యొక్క కార్యకలాపాలను ఎక్కువ చెయ్యడానికి వీలుగా ఆ సంఘాన్ని విస్తృతం చేస్తారు. చేనేత వస్త్రాల ప్రచారానికి గాను పోటీలు వాసను సప్లయి చేస్తారు చేనేత వస్త్రాల ప్రదర్శనాలు తయారు చెయ్యడానికి పథకాలు కేటాయిస్తారు. ఇంకా పలురకాల సహాయాలు జరుగుతవి.

మేలిరకం వస్త్రాలు, కృత్రిమపట్టు వస్త్రాల మీద సుంకాలు విధించాలని కేంద్ర ప్రభుత్వం ఈ యేడు నిర్ణయించింది. ఇందువల్ల నోటీ అరవై లక్షల రూపాయల ఆదాయం రాగలదనుకుంటున్నారు. నిజానికి చేనేత వస్త్రాలఅమ్మకానికి ఈ డబ్బు విడుదల గావచ్చు. మార్చినెల ఖరు వరకు చేనేత పారిశ్రామికులకు గంజి కేంద్రాలు నిర్వహించుతారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడానికి కూడా యీ డబ్బు వినియోగించ బడుతుంది.

ఈ సమస్యలు, కార్యక్రమాలన్నింటినీ గురించి తగు సలహాలు ఇవ్వడానికి గాను చేనేత సలహా సంఘం ఏర్పాటు చేయబడింది.

అయితే పరిశ్రమల శాఖ మంత్రి చెప్పినట్లు ప్రజలు ఈ విషయంలో అవసరమైన సహకారం ఇవ్వకపోయినా, క్రమపద్ధతులలో చేనేత పారిశ్రామికులు ఈ సహాయాన్ని వీలయినంతి ఎక్కువగా వినియోగించుకొనకపోయినా ఈ కృషి అంతా వృథాకావచ్చు

పెడల్ మగ్గాల వర్క్‌షాప్

ఎమ్మిగనూరు, మార్చి 13: పెడల్ మగ్గాలు తయారు చేయటానికి వర్క్‌షాపును ప్రారంభించాలనే తీర్మానంతో ఉన్నామని శ్రీమాన్ సోమప్పగారు ఇక్కడకు వచ్చిన పరిశ్రమల మంత్రితో అన్నారు.

ఈవర్క్‌షాప్ స్థాపనకు కావలసిన ఆర్థిక సహాయం కొంతవరకు కేంద్రకుటీర పరిశ్రమశాఖనుంచి పొందవచ్చని ఆశిస్తున్నామన్నారు. స్వ. వి.

క్షామప్రాంతాల్లో మహిళా సంక్షేమ కేంద్రాలు

కర్నూలు, మార్చి 14: కరువు ప్రాంతాలలో స్థాపించిన మహిళా సంక్షేమ కేంద్రాలను తిరిగి నెలకొల్పే సూచి నొకటి ఉన్నదని మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి జె. జమునా బాయిగారు ఈ వేళ పత్రికా విలేఖరులతో అన్నారు.

ముద్రాసు నుంచి ఆమె నిన్న ఇక్కడికి వచ్చారు.

కరువు ప్రాంతాలలో నెలకొల్పబడనున్న మహిళా సంక్షేమ కేంద్రాలలో ఒక్కొక్కదానికి ఒక్కొక్క మహిళా సంక్షేమ శాఖాధికారిణి నియమించబడతారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరుగురు మహిళా సంక్షేమ శాఖ సహాయాధికారిణులు పని చేస్తున్నారు. అంటే రెండేసి జిల్లాకు ఒక అధికారిణి ఉన్నారన్నమాట.

కర్నూలు, కడప జిల్లాలలోని మహిళా సంక్షేమశాఖ కార్యాలయాలను తిరిగి చెయ్యడానికిగాను శ్రీమతి జమునా బాయిగారు రేపటి నుంచి ఈ నెల 24 వ తేదీ వరకు ఆరెండు జిల్లాలలో పర్యటించాలనుకుంటున్నారు.

మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారిని ఆమె ఈ వేళ కల్సుకొన్నారు. మహిళా సంక్షేమ శాఖను సంస్కరించే విషయం ఆమె ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

అదనపు పన్నులపల్ల ఆంధ్ర ప్రభుత్వానికి పచ్చేరాబడి

కమిషన్ ఏజెంట్లపైఅమ్మకంపన్నువల్ల 50 లక్షలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, మార్చి 14: వాణిజ్యపంటయిన వేరుశెనగ, పొగాకు, వత్తి, కొబ్బరి కాయలమీద ఏరేటున పన్ను విధించవలసినదీ ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు.

కాని, ఈ పంటల మీద ఇరవయి అయిదు ముప్పయి లక్షల రూపాయల ఆదాయం వస్తుందని ప్రభుత్వం ఆశించుతున్నది.

నీటి తీరువను ఎక్కువ చేయడం వల్ల కూడా మరో ఇరవై అయిదూ ముప్పయి లక్షల రూపాయల ఆదాయం వస్తుందని ప్రభుత్వం ఆశించుతున్నది.

కమిషన్ ఏజంట్లమీద అమ్మకం పన్ను విధించాలనే ప్రతిపాదన అసెంబ్లీలో వెగ్గితే దానివల్ల ప్రభుత్వానికి యాభై లక్షల రూపాయల ఆదాయం వస్తుంది.

వాణిజ్య పంటలమీద పన్నులు విధించడం రాయలసీమ వారికి ఇష్టం కాకపోవచ్చు. నీటి తీరువను ఎక్కువ చేసే నూతనను కృష్ణా - గోదావరి డెల్టావారు వ్యతిరేకించవచ్చు. ఇక కమ్యూనిస్టులు ఈ మూడు సూచనలనూ వ్యతిరేకించవచ్చు. ఈ మూడు రకాలపన్నులనూ శాసనసభ ఆమోదించితే, చేనేత వస్త్రాలు, గుడ్డూ, చేపలూ, మాంసమూ, కూరగాయలను అమ్మకం పన్నునుంచి మినహాయించినా, ఆర్థిక మంత్రి విశ్వనాథంగారు ప్రకటించినట్లు బడ్జెట్‌లోట్ కోటి రూపాయలు తగ్గుతుంది.

అయితే రామమూర్తి కమిటీ వారి సిఫార్సులను అమలు జరిపినట్లయితే ఈ మూడు రకాల పన్నులూ విధించవలసిన అవసరం ఉండదనీ, అలా చేయడం ద్వారా మద్యనిషేధాన్ని రద్దు చేసినట్లవుతుందని ప్రభుత్వం భావించవలసిన అవసరం ఉండదనీ మంత్రులలో కొందరు అనుకొంటున్నట్లు కనిపిస్తుంది. అటువంటి విధానంవల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే కార్యక్రమాలలో మద్యనిషేధం ఒకటి అవుతుంది.

మద్యనిషేధ కార్యక్రమాన్ని ఇక ముందుకూడా అమలు జరపాలా వద్దా అనే విషయాన్ని మంత్రివర్గం నిర్ణయించ వలసిన అవసరం లేదనీ, శాసనసభ సర్వసభ్యులకి దాన్ని వదలి వేయవచ్చునని మరో అభిప్రాయం కనిపిస్తున్నది బడ్జెట్‌లోని మద్యనిషేధ కార్యక్రమానికి సంబంధించిన డిమాండు మీద శాసనసభను ఎదుర్కొనడమే బడ్జెట్ సమావేశంలో యీ సమస్యా పరిష్కారానికి మార్గము. మద్యనిషేధానికి వ్యతిరేకంగా ఒక వేళ శాసనసభా నిర్ణయం చేస్తే అది ప్రభుత్వచర్య కోలుదు కాని మంత్రివర్గం అధికారంలో ఉండవచ్చా అనే సమస్య ఉత్పన్నం కాగలదు. అయితే శాసనసభకు తీవ్రలో విశ్వాసం వున్నదో లేదో తెలియ

ఎన్నికల నిర్వహణపై ఆరోపణలు

ఇదిట్లా వుండగా, శాసనసభ ఎన్నికలు న్యాయంగా జరగలేదని కొన్ని వారూ, ఇతర పక్షాలూకూడా ఆరోపణలు చేస్తున్నాయి. ఈ ఆరోపణలతో కూడిన ఫిర్యాదులు కిరపరంపరగా వచ్చిపడుతున్నాయి. వీరు అధ్యక్షుడు నూరుల్ అమీన్ అధికారికంగా తాము నివసిస్తూ వుండిన బంగళాను ఖాళీ చేశారు. ఆయన అల్లా వెళ్లి వెళ్లగానే ఢాకా వైద్యశాలలో విద్యార్థులు సుమారు వందమంది ఆ బంగళాలో తిష్ట వేయటానికని పడకచుట్టలతో ఆవరణలో జొరబడారు. బంగళాలోనికి పోకుండా పోలీసులు వారిని అటకాయించగా, ఆవరణలోనే పడకలు పరుచుకొని పడుకొన్నారు. తర్వాతి సురవర్దీ, ఫజ్లుల్ హక్ వచ్చి విద్యార్థులను శాంతిపరిచి, తమ పార్టీ కార్యాలయంలోనే వారికి నెలవు కలిగిస్తామని చెప్పివంపారు. ఈ విద్యార్థులు మూడేండ్లనుంచీ తమకు నెలవు కావాలని కోరుతూన్నా ఫలితం లేకపోయిందట.

కేంద్రం సహకరిస్తేనే ప్రభుత్వం ఏర్పడతానని ఫజ్లుల్ హక్

తమపార్టీ కార్యక్రమాన్ని అమలు జరపటానికి పాక్ కేంద్ర ప్రభుత్వ సహకారం లభిస్తుందన్న నమ్మకంకలిగితేనే కాని తాము తూర్పు బెంగాలులో ప్రభుత్వం ఏర్పాటు చేయరనియునైటెడ్ ఫ్రంట్ నాయకుడు ఎ. కె. ఫజ్లుల్ హక్ అన్నారు. తమకు ఎన్నికల్లో అఖండ విజయం రూఢిఅని ఈవార్తా రంటున్నారు. వీరి కార్యక్రమంలో ప్రధానాంశాలు: (1) తూర్పు బెంగాలుకు అధికతర రాష్ట్రీయ స్వాతంత్ర్యం (2) ఇండియా పాకిస్తాన్‌మధ్య ప్రయాణాలకు పాసు లిచ్చేపద్ధతి రద్దు, ఇండియాతో వ్యాపారాభివృద్ధి (3) బెంగాలీని ప్రభుత్వ భాషలలో ఒకటిగా చేయడం. కేంద్రం రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, నాణాలు. ఈ మాటపైనే అధికారం వుంచుకోవాలి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మధ్య సఖ్యం అవసరమనీ, పొందులాభియూ, పోరు నష్టమునని హక్ అన్నారు.

ప్రత్యర్థిపక్షం విజయాలు

పోతే గతరాత్రి రెండు వినోదక నైపుణ్యాల ఫలితాలు వెల్లడైనాయి. ఈ రెండూకూడా యునైటెడ్ ఫ్రంట్ కే వచ్చాయి. ఈ శాసనసభలో మొత్తం స్థానాలు 309. వీటిలో ముస్లిములకి 237 అల్పసంఖ్యాకులకి 72.

తూర్పు బెంగాలులో గవర్నర్ పరిపాలన

—గవర్నర్ జనరల్ ఉత్తర్వు

కరాచీ, మార్చి 15: తూర్పు బెంగాల్‌లో గత అర్ధరాత్రినుంచీ గవర్నరు పరిపాలన అమలు జరుపుతూ పాక్ గవర్నర్ జనరల్ ఉత్తరువుచేశారు.

ఆ రాష్ట్ర శాసనసభ కాలపరిమితి అంతటితో తీరిపోయింది. కొత్త ఎన్నికలు పూర్తి అయాయి కనుక వాటి ఫలితాలు తెలిసి, కొత్తప్రభుత్వం ఏర్పడేవరకూ గవర్నరు పరిపాలన జరుగుతుందని అనుకొంటున్నారు.

గవర్నరు పరిపాలన అమలు కు సంబంధించిన ఉత్తరువు వెలువడటానికి కొంచెముందు ఇంతవరకు ముఖ్యమంత్రిగా వున్న నూరుల్ అమీన్ అధికారిత్వా తాము నివసిస్తూ వుండిన బంగళాను ఖాళీ చేశారు. ఆయన అల్లా వెళ్లి వెళ్లగానే ఢాకా వైద్యశాలలో విద్యార్థులు సుమారు వందమంది ఆ బంగళాలో తిష్ట వేయటానికని పడకచుట్టలతో ఆవరణలో జొరబడారు. బంగళాలోనికి పోకుండా పోలీసులు వారిని అటకాయించగా, ఆవరణలోనే పడకలు పరుచుకొని పడుకొన్నారు. తర్వాతి సురవర్దీ, ఫజ్లుల్ హక్ వచ్చి విద్యార్థులను శాంతిపరిచి, తమ పార్టీ కార్యాలయంలోనే వారికి నెలవు కలిగిస్తామని చెప్పివంపారు. ఈ విద్యార్థులు మూడేండ్లనుంచీ తమకు నెలవు కావాలని కోరుతూన్నా ఫలితం లేకపోయిందట.

ప్రచ్ఛన్న యుద్ధానికి బదులు ఆర్థిక పోటీ

రష్యా కోరుతున్నదని మాలెంకోవ్

మాస్కో, మార్చి 13: "పశ్చిమ రాజ్యాలతో శాంతియుత ఆర్థికపోటీని రష్యా కోరుతున్నదే కాని ప్రచ్ఛన్న యుద్ధాన్ని కాదు" అని సోవియట్ ప్రధాని మాలెంకోవ్ నిన్నరాత్రి ఇక్కడ సుప్రీంసోవియట్ ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

బ్రిటన్ పాలకులు రష్యాతో సంబంధాలు నెలకొల్పుకోవటం అవసరమన్న అంశాన్ని క్రమంగా గ్రహిస్తున్నందుకు తాము సంతోషిస్తున్నామని ఆయన ప్రకటించారు.

తూర్పు - పశ్చిమ రాజ్యాల వ్యాపారం

జెనీవా, మార్చి 13: తూర్పు, పశ్చిమ దేశాల మధ్య వ్యాపారాన్ని అభివృద్ధి చేయటానికి సోవియట్ ప్రతినిధి నిన్న చేసిన ప్రతిపాదనలను సమర్థిస్తూ ఐ. రా. స. యూరప్ ఆర్థిక సంఘంలో బ్రిటన్ కెడొక తీర్మానం ప్రతిపాదించింది.

అమెరికన్ ప్రతినిధి కూడా దీనికి సుముఖులమేనని అన్నారు.

మిండనావ్ దీవిలో దుర్భర క్షామం

మనిలా, మార్చి 18: ఫిలిప్పీన్స్‌లోని మిండనావ్ దీవిలో రాకాసులుకలగ చెలరేగి పంటలన్నీ తినివేయటం వల్ల దుర్భర క్షామ పరిస్థితులు ఏర్పడినట్లు బి. రా. ప. శిక్షణ సహాయ నిధి డైరెక్టర్ మకావ్ తెలియజేశారు పంటలన్నీ పోయి, తిండిలేక, పనిపాటలులేక జనానికి పిచ్చి కూడా ఎత్తుతున్నదనీ, తక్షణం వారికి సహాయం చెయ్యాలనీ ఆయన ఫిలిప్పీన్స్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

మతిభ్రమణం కలిగిన జనం తమ పిల్లల్నే పరికిపారేస్తున్నారట.

కటాబాన్ ప్రాంతంలోని 10ఊళ్లు ఈ ఎలుకలదాడికీ, క్షామబాధకూ గురి అయినవనీ, 18 వేల కుటుంబాలు దెబ్బతిన్నవనీ మకావ్ తెలియజేశారు.

బొంబాయి రేవువద్ద పడవ ప్రమాదం

కనబడని 7 గురి కోసం గాలింపు

బొంబాయి, మార్చి 14: పోర్టుట్రస్టు లాంచీలు, జాబలు రోజంతా చెరికి నప్పటికి పదుగురు స్త్రీమరు 'జాబ్'లో తల్లి కిందులయినప్పుడు కనపడకుండా పోయిన 7 గురిని కనుగొనజాలక పోయినవి.

ఈ జాబ 40 మందితో పశ్చిమతీరమునందలి కొలికటుకు పోతూవుండెను. 33 గురిని రక్షించారు. 7 గురు కనబడడం లేదు. వీరిని జాబులపడవలు రక్షించి కోస్తాలో ఏదో ఒక్కగ్రామానికి చేర్చి వుంటారని పోర్టుట్రస్టు ఆఫీసరు ఆశిస్తున్నాడు. పోలీసు లాంచీలు వీరికోసం చేపు వెతికినవని ఈఆఫీసరు తెలిపారు.

మైసూరు బంగారు గనుల పరిశ్రమ

జాతీయంచేసే సూచన

బెంగుళూరు, మార్చి 11: మైసూరు బంగారు గనుల పరిశ్రమను జాతీయం చేసే అవకాశమున్నదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యగారు ఈ వేళ ఇక్కడ సూచించారు.

ఏసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "బంగారుగనులను ప్రభుత్వం స్వయంగా తవ్వించి బంగారుతీయవలసిన పక్షే అవసరమని ప్రభుత్వం సమర్థంగా నిర్వహించగలదనే విశ్వాసం కాకపోవచ్చుదే" అని హనుమంతయ్యగారు అన్నారు.

పండ్లమీద పన్ను రద్దు చెయ్యాలని విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 15: శాసనసభ్యులు శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు, మూర్తి నాయుడుగారలూ, బొబ్బిలి సంస్థానాధీశ్వరుడు ఉపాధ్యక్షుడు పలపల అప్పల స్వామిగారూ నిన్న స్థానిక పరిపాలనా శాఖమంత్రి పి. తిమ్మారెడ్డిగారిని కలుసుకొని బండ్లమీద పన్నును రద్దు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ప్రభుత్వం ఆవిధంగా చేస్తుందని మంత్రి వారికి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

కర్షక సమస్యల విషయమై శ్రద్ధ

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు కాంగ్రెస్ కార్యదర్శి ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 18: రయితుల దైనందిన సమస్యల విషయమై శ్రద్ధ వహించాలని కాంగ్రెసు కార్యదర్శి అగర్వాల్ కాంగ్రెసువాదులను కోరుతున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలకు ఒక లేఖ వ్రాస్తూ అగర్వాల్ ఇలా చెప్పుతున్నారు: దేశమువందలో వివిధ భాగాల్లో రయితులను దొదుర్కొంటున్న దైనందిన సమస్యలు అనేకం వున్నాయి. ఉదాహరణకు, రయితులను భూములలో నుంచి వెళ్లగొట్టుతున్నారనీ, సహకార విక్రయసంఘాలు లేకపోవడంవల్ల దళారులు వ్యవసాయపంటల నుండి తక్కువ ధరలకు కొని యెక్కువ ధరకు విక్రయించు కొని వ్యవసాయదార్లు పొందాల్సిన లాభాన్ని తాము పొందుతున్నారనీ ధాన్యాదికము యొక్క ధరలు విపరీతంగా పడిపోయినవనీ, అతి వృష్టివల్ల, అవావృష్టివల్ల పంటలు పోయినవని ఫిర్యాదులు వస్తున్నవి. భూమిలేని కూలివారి విషయమై గూడా నిరంతరమైన శ్రద్ధ, సానుభూతి అవసరము

రయితు సమస్యలలో శ్రద్ధా సక్తులు కల కాంగ్రెసు ప్రముఖులతోను, పార్లమెంటు సభ్యులతోనూ కూడిన ఒక సలహా సంఘాన్ని ఏర్పరచాలని ఏ. ఐ. సీ. సీ. సంకల్పిస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు గూడా యిట్టి సలహాసంఘాలను యేర్పరచాలి.

మన బలం భారతి రయితాంగము యొక్క సుహృద్భావము పైనను, సహకార భావంపైనను ఆధారపడి వున్నదనే విషయమును ప్రతి కాంగ్రెసువాదీ గ్రహించి గ్రామసీమల జరూరు అవసరాలకు తోడి ప్రాధాన్యం యివ్వాలి."

రేడియోలో గ్రామస్థుల కార్యక్రమోద్దేశాలు

డా॥ కేస్కార్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18: దైనికపత్రిక, నాటకరంగము, సినీమా పట్టణవాసులకు దొరుకుటవో ఏ. ఐ. ఆర్. గ్రామస్థుల కార్యక్రమాలు భాగ్యమైనంతమట్టుకు గ్రామీణులకు అట్టివిగా వుండాలని తాను బాంధిస్తున్నట్లు సమాచార, ప్రచారశాఖమంత్రి డా॥ బి. వి. కేస్కర్ ఈ వేళ యిక్కడ ప్రకటించారు.

కేంద్రప్రోగ్రామ్ సలహా సంఘం మూడవ సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: గ్రామజీవితానికి సంబంధించిన అన్ని విషయాలను గూర్చి, నిత్యజీవితంలో గ్రామస్థులకు ఆక్కరకువచ్చే అన్ని విషయాలను గూర్చి ప్రసారాలు చేయడం ఏ. ఐ. ఆర్. గ్రామస్థుల కార్యక్రమోద్దేశ్యమైవున్నది. గ్రామీణులను జాతీయాభివృద్ధి ప్రణాళికలు చేయడమూ, జాతీయ కృషినిగూర్చి తెలపడమూ, అంతర్జాతీయ సంఘటనలను గూర్చి తెలపడమూ రోజంతా కష్టపడి పని చేసినవారికి వినోదం కలిగించడమూ ఈ గ్రామస్థుల కార్యక్రమోద్దేశ్యము.

గ్రామస్థుల కార్యక్రమాలను తయారుచేయడంలో స్టేషన్ డైరెక్టర్లకు గ్రామీణ సలహాసంఘాలు సలహా యిస్తున్నవి. ఈ కమిటీలలో రాష్ట్రీయ ప్రభుత్వం ప్రతినిధులు గూడా వున్నారు.

ఏ. ఐ. సీ. వారి 'రీల్ ఉపన్యాసాల' పద్ధతిలో 'పశెల్ ఉపన్యాసములు' అనే ప్రసంగాలు యేర్పాటు చేయ ఏ. ఐ. ఆర్. నిశ్చయించింది.

ప్రసంగాల జాతీయ కార్యక్రమంలో 'భారతి నృత్యమునుగూర్చి ప్రసంగాలని ఏప్రెల్ 14 నుంచి ప్రారంభమవుతుంది. కేంద్ర హిందీ సలహా సంఘంవారి సలహా ననుసరించి జూలైలో హిందీభాషలో పాంస్కృతికి విషయములనుగూర్చి ప్రసంగాలు ప్రారంభమవుతవి.

ఇకముందు ఆలిండియా రేడియో వారు భారతి జాతీయ వీరుల జయంతులను, దాదాభాయ్ నారోజీకాలము నుండి యిప్పటివరకు భారతి స్వాతంత్ర్యానికి పోరాడిన మహాపురుషుల జయంతులను దేశమంతటా జరుపుతారు. ఇంతేగాక జాతీయ దినోత్సవాలను, సారస్వతంలో ప్రతిభిమాపిన మహనీయుల వార్షికోత్సవాలను గూడా జరుప ఆలిండియా రేడియో వారు నిశ్చయించారు.

హిందీలో ప్రజలకు ఆదరాభిమానాలు కలగజేయడానికి తీసుకొన్న వివిధచర్యలను కమిటీవారు గుర్తించారు.

గవర్నరు కుమారుని వివాహ సందర్భంలో విందు

కర్నూలు, మార్చి 14: గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదీ, ఆయనపత్ని శ్రీమతి కుసుమ్ త్రివేదీ గారూ తమ కుమారుడు శ్రీ బాలకుండ్ వివాహం సందర్భంలో రాజభవనంలో విందు ఏర్పాటు చేశారు. సౌరాష్ట్రప్రభుత్వం రెవిన్యూ శాఖ కార్యదర్శి శ్రీ రమణలాల్ గారి కుమార్తె కుమారి ఊర్మిళ విందులు. నేటి సాయంకాలం రాజభవనంలో జరిగిన ఈ విందులకు ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారూ తదితర మంత్రులూ, శాసన సభ్యులూ, ఉద్యోగులూ హాజరయినారు.

ఆంధ్ర కిసాన్ మహాసభ

ఈ నెల 20 న

కర్నూలు, మార్చి 15: ఆంధ్ర కిసాన్ మహాసభ ఈ నెల 20 వ జరుగుతుంది. ఆమహాసభ ప్రతినిధులు శ్రీ పైకృష్ణారావు, జి. పత్యాలరాయనగారలు ముఖ్యమంత్రిని విన్న కలుసుకున్నారు. కిసానులూ, వ్యవసాయ కూలీల తరపున ఒక విజ్ఞప్తిని తీసుకుంటానికి ముఖ్యమంత్రి ప్రకాశం ప

అప్పు: రు. 1500/- వరకు స్వంత పూచీ మీద అప్పులు ఇవ్వబడును ఇంగ్లీషులో వ్రాయండి. Indian Union - Finance Corporation, Western Extension, New Delhi 5.

కావలెను: రు. 250/- జీతం, రు. 150/- కారు ఆలవెన్సుతో జిల్లా డెవలప్‌మెంటు ఆఫీసర్లు కావలెను. యోగ్యతాపత్రములతో దరఖాస్తు చేయండి. Indian Dominion Airways Ltd, 6/3, Madan Street, Calcutta-13

దక్షిణ రైల్వే

పెండరు నోటీసు

గోదావరి జిల్లా, పసివేదల స్టేషనుపద్ద ప్రస్తుతము రైల్లు అగుటకు, క్రాసింగుకుయున్న పవతిని 80 బండ్లను రాబట్ట గలట్లు మార్పు చేయుటకు

పెండర్లు.

పైపనికి సీలు వేసిన కవర్లలో "పర్సెంటేజి షెడ్యూలు పెండర్లు" 1954 ఏప్రిల్ 20-వ తేదీ నుండి శుక్రవారమధ్యాహ్నం 12 గంటలకు ముందుకుండె తిమను చేరునట్లు రీజనల్ ఇంజనీరు, దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు-18, వారు కోరుచున్నారు.

2. పెండర్లు నిర్దిష్టాకారములో పంపవలెను. రీజనల్ అకౌంట్సు ఆఫీసరు దక్షిణరైల్వే, మద్రాసు-8, తిరుచినాపల్లి లేక పైనూరువారికి ఫారములఖరీదు క్రింద రు. 10/-పదిరూపాయలు చెల్లించి, పొందిన రశీదు చూపి పదరు ఫారములు రీజనల్ ఇంజనీరు, రాయపురం వారిఆఫీసులో పొందవచ్చును. కాపీలు అధనముగా కావలసినచో, కాపీ 1-కు రు. 2/-లు రెండు రూపాయలు మాత్రము చెల్లించి పొందవచ్చును. ఈ కాపీలు అధికముగా ఉన్నయెడల వెనుకటివి రద్దయి చేయబడును. పెండరు ఫారము ఖరీదు యే పరిస్థితులలోను వాపసు చేయబడదు. పెండరు ఫారములు యితరులకు బదార్చబడదు.

3. పెండరు ఫారాలు 1954 ఏప్రిల్ 27 తేదీ శనివారము మ॥ 12 గంటలు వరకే ఇవ్వబడును.

4. మద్రాసు రీజియానకు అచ్చువేసి యుంచబడిన షెడ్యూలులో గోదావరి జిల్లా యేరియాకు తెలుపబడిన కొలతేమనుల రేట్లకు ఎంతకాలము తగ్గింపు పదియు లేక హెచ్చించు పదియు పెండరులో తెలుపుకొనవలెను. అచ్చువేసి యుంచబడిన రేట్ల షెడ్యూలు కాపీకి రు. 5/- (అయిదు రూపాయలు) చెల్లించి మద్రాసు రీజియన్‌లోని యే డిస్ట్రిక్టు ఇంజనీరు వారి ఆఫీసునుండైనవి పొందవచ్చును. మరియు దక్షిణ రైల్వే పనుల స్పెసిఫికేషనుల కాపీ ఒకటికి రు. 8/-(మూడు రూపాయలు మాత్రము) రోకుముగా గాని, మనియార్డరు ద్వారా గాని చెల్లించి పొందవచ్చును. రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, మద్రాసు 8, మైసూరు లేక తిరుచినాపల్లి వారికి పైవివరించిన మొత్తములు చెల్లించి పదరు ఫారములు మదరాసు రీజనల్ ఇంజనీరుగారి ఆఫీసువద్ద కూడా పొందవచ్చును.

5. పెండరుకు 2,600/- (రెండు వేల ఆరు వందల రూపాయలు) ముందుగా బయానాక్రింద రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, మదరాసు-8, మైసూరు లేక తిరుచినాపల్లి వారివద్ద 1954 ఏప్రిల్ 19 తేదీ సోమవారం మధ్యాహ్నం 8 గంటలలోగా చెల్లించి, పదరు రశీదును పెండరుకు జతపర్చి పంపవలెను. డిమాండు డ్రాఫ్టు, చెక్కు బగైరాలు పెండరుతో పంపగూడదు.

6. పెండర్లు పెండరుతో టి, ఆదాయపు పన్ను, చెల్లించి పొందిన సర్టిఫికేట్లును కూడా జతపర్చి పంపవలెను.

7. 1954 ఏప్రిల్ 21 తేది బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పెండర్లు రాయపురం రీజనల్ ఇంజనీరుగారి ఆఫీసువద్ద తెరువబడును.

8. ఏ కారణములు తెలుపకయే ఒక పెండరునుగాని అన్ని పెండర్లనుగాని నిరాకరించుట ఆధికారము రీజనల్ ఇంజనీరు గారు రిజర్వు చేసికొనియున్నారు.



I.W.C.
GOVT. REGD No. 1583
"BEST PAYING PASTIME"
MONTHLY OFFERS Rs. 80,000
WINNING LINE
SPECIAL CONTEST No. A 80
111222221112 12
NAMES OF PRIZE-WINNERS WILL BE PUBLISHED IN NEXT ISSUE OF NEW INDIA A COPY OF WHICH MAY BE SENT ON PAYMENT OF ANNAS SIX ONLY FOR YOUR INFORMATION TO -
I. W. COMPETITION, CALCUTTA-5.

రాష్ట్రవార్తలు

భీమడోలు

భీమడోలు ధర్మ ఆసుపత్రి 21-2-54 తేదీన పి. యం. యస్. చైర్మన్ కె. యస్. పంతులిగారిచే ప్రారంభింపబడినది. డాక్టరు. యస్. యం. శాస్త్రిగారు మెడికలు ఆఫీసరుగా చార్జి పుచ్చుకొన్నారు.

రాజమండ్రి

పట్టణ వాణిజ్యమండలి కార్యనిర్వాహకవర్గ సమావేశం యీ నెల 7వ తేదీ దేవతరామమోహనరావుగారి అధ్యక్షతన జరిగినది. రాష్ట్రంలోనే వ్యాపారం చేసేవారికి కమిషన్ లైసెన్సులు తొలగించరాదని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

బందరు

కృష్ణవెన్నులో శివరాత్రి పండర్భంలో శ్రీ హనుమాన్ లింగస్వామి అధ్యక్షతన సభజరిగింది. చదలవాడ పిచ్చయ్య, మండలి వెంకటకృష్ణారావు, పామిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగార్లు ప్రసంగించారు. వాడపల్లిలో కూడ నూదాబత్తుల జగన్మోహనరావు గారి అధ్యక్షతన రేపు లేదీన సభ జరిగింది. బుర్రకథలు చెప్పబడెను.

భీమవరపల్లి

శ్రీమతి శిరంగు రంగనాయకమ్మ బోర్డు హైస్కూలు పుపాధ్యాయ సంఘ ద్వితీయ వార్షికోత్సవం జరిగినది. శ్రీ యస్. పేములు మొదటి రోజు పతాకోత్సవం చేశారు. శ్రీ వి. రామచంద్రమూర్తిగారు రెండవరోజు పతాకోత్సవం జరిపారు. శ్రీ పి. రామచంద్రరావుగారు సభి కధ్యక్షతవహించారు. జమ్ముల మడకశూ ధనరామశిర్మగారు సంస్కృతిభావ ప్రాధాన్యత వివరించారు. శ్రీ జె. సత్యనారాయణమూర్తి ఆంధ్రసంస్కృతిపై మాట్లాడారు. ద్వితీయ దినకార్యక్రమానికి శ్రీ బి. రామచంద్రమూర్తి అధ్యక్షతవహించారు.

దుర్ల

గ్రామసహకారసంఘ కార్యదర్శి శ్రీ వి. లక్ష్మీనారాయణగారు రాజమండ్రి బదిలీకాబడిన సందర్భంలో కృష్ణా బాడ్మింటన్ క్లబ్ వారు పిడ్కిలు విందు చేశారు. శ్రీ శ. సుబ్బారావుగారి అధ్యక్షతన సభి కూడ జరిగింది. రాత్రి అంకంసుబ్బారావుగారు సంఘం డైరెక్టర్లు విందు చేశారు.

చీరాల

చీరాల ఫిర్కా వ్యవసాయ కూలీ కాంగ్రెసు మూతిన కార్యవర్గ ఎన్నికలు జరుపబడెను. శ్రీ మున్నంశెట్టి చంద్రరెడ్డిగారు అధ్యక్షతన వహించారు. అధ్యక్షులు-శ్రీ మున్నంశెట్టి చంద్రరెడ్డిగారు, ఉపాధ్యక్షులు-శ్రీ యస్. పి. రాజాగారు, కార్యదర్శి-శ్రీ శిఖాకొల్లి జగన్నాధంశిష్టగారు. కోశాధికారి-శ్రీ దండావెంకట సుబ్బయ్యగారు, సంయుక్త కార్యదర్శి శ్రీ కరణం రామకృష్ణమ్మగారు, మరి 9 మంది కార్యనిర్వాహక సభ్యులుగ ఎన్నుకొనబడినారు.

చిత్తూరు

స్థానికబోర్డు హైస్కూలు లలితకళా సంఘం ఆధ్వర్యమున శ్రీ త్యాగరాజస్వామివారి యుత్సవం 22-2-54 నుంచి 26 వ తేదీ వరకు ప్రతిరోజున్ను సంగీతకచ్చేరీలతో సంభ్రమముగా జరుపబడినది.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు మొదటిదినం కార్యక్రమమునకు, కడపటిరోజు కార్యక్రమానికి జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారి పర్సనల్ అసిస్టెంటు శ్రీ రవీంద్రనాథ గారున్ను అధ్యక్షతన వహించినారు.

హైస్కూలు సంగీతోపాధ్యాయులు శ్రీ వైద్యలింగం భాగవతార్, శ్రీ డి. శ్రీనివాసాచార్యులుగార్ల సంగీత కచ్చేరీలు జరిగినవి.

భీమవరం

పశ్చిమ గోదావరిజిల్లా మహేంద్ర సంఘ మహాసభ యిక్కడ యీ నెల 8 వ తేదీన తణుకు తాలూకా యువజన కాంగ్రెస్ ప్రెసిడెంటు సందా వరసింహమూర్తిగారి అధ్యక్షతన జరగినది. పశ్చిమ గోదావరిజిల్లా మహేంద్రసంఘ అధ్యక్షులు జొరిగె వెంకన్నగారు మహేంద్రుల స్థితిగతులు వివరించారు. పశ్చిమ గోదావరిజిల్లా మహేంద్రసంఘమునకు తాడేపల్లిగూడెంలో భవనం కొనుటకు తీర్మానించుకొన్నారు. ఈ సంఘమునకు జొరిగె వెంకన్నగారిని అధ్యక్షులుగను, సందా సుబ్బారావుగారిని కార్యదర్శిగను, మూరా వీరాస్వామి, పిల్లి గౌరయ్యగార్లను సహాయ కార్యదర్శులుగను ఎన్నుకొనబడినారు.

రాజమండ్రి

శ్రీ మెహర్ బాబా భక్తబృంద 27 వ యిచటకు వచ్చారు. మున్సిపల్ హైస్కూలు ఆవరణలో గొప్ప బహిరంగ సభ జరిగినది. శ్రీ దేవత రామమోహనరావు, ముద్దూరి అన్నపూర్ణయ్య, జిల్లాజడ్జి శ్రీ ఎ. వి. కృష్ణారావు దంపతులు, మున్నగు పురప్రముఖులు వేలాదిజనులు బాబాగారి సందేశం వివరప్రవాదం స్వీకరించారు శ్రీ ముద్దూరి అన్నపూర్ణయ్యగారు భక్తుల తరపున స్వాగత పత్రం సమర్పించారు. శ్రీ చిన్నయ బ్రహ్మంగారు బాబాగారి మీద తరశరత్తులు వ్రాసి చదివి సమర్పించారు

చేనేత వార్తలు

భట్టిప్రోలు

భట్టిప్రోలు చేనేత సహకారసంఘ అధ్వర్యాన 10-3-54 తేదీన చేనేత వారోత్సవములు జయప్రదముగా జరుపబడినవి. ఉదయం మధ్యాహ్నం వరకు పెల్లలూరు, దోనేపాడు, కోటిపల్లి గ్రామాదులలో తిరిగి చేనేత వస్త్రములను గురించి సంఘముతరఫున సంఘ కార్యకర్తలచే ప్రచారము చేయబడెను. సాయంత్రం బ్రహ్మాండమైన పూరేగింపు జరుపబడెను. మద్దుల వెంకటగిరిరావుగారి అధ్యక్షతన సభి జరిగెను. చలంచర్ల బ్రహ్మయ్య యిసుకపల్లి సీతారామయ్య రాచాబత్తుని గురుమూర్తి జోన్నాదుల చలపతిరావుగార్లుతదితరులు చేనేతసమస్యలను గురించి, చేనేత వారోత్సవముల ప్రాముఖ్యములను గురించి విపులముగా ప్రసంగించారు. సభా ప్రారంభమున చేనేత వస్త్రప్రదర్శనము జరుపబడినది.

పెద్దాపురం

సహకారసంఘ కార్యాలయం నుండి సుమారు రెండువేలమంది చేనేత పారిశ్రామికులతోను, మ్యునిసిపల్ మార్కెట్లో బాలబాలికలతోను పురప్రముఖులతోను బ్రహ్మాండమైన ఊరేగింపు జరుపబడెను. ఊరేగింపులో అధికారులు కూడ పాల్గొన్నారు. ఊరేగింపులో చేనేతబట్టల ప్రదర్శనము చేస్తూ, చేనేతవస్త్రముల ప్రాముఖ్యాన్ని గూర్చి నినాదములు చేశారు.

కార్యక్రమము పట్టణ చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ముప్పన రామారావుగారు, జిల్లా చేనేత కాంగ్రెసు అర్గనైజరు శ్రీ అల్లక చిన వీరభద్రంగారు, శ్రీ గుత్తి మల్లికార్జునుడుగారు, శ్రీ బల్లి అప్పారావుగారు నిర్వర్తించారు.

అనకాపల్లి

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గంధి రమణయ్య బాబుగారి అధ్వర్యమున చేనేతవారి ఊరేగింపు జరిగింది. సాయంత్రం గాంధీ మార్కెట్టులో శ్రీ పుప్పల పెదరమణగారి అధ్యక్షతన బహిరంగసభి జరిగింది. శ్రీ కోరుకొండ బుచ్చిరాజు, మంగిపూడి కామయ్య, అయ్యల సోమయాజుల అన్నపూర్ణయ్య, పిళ్లా చిన్న పరిదెశి నాయుడు, గ్రంధి కన్నయ్యపంతులు, బి. విశ్వేశ్వరరావుగార్లు చేనేత కార్మికుల కర్తవ్యంగూర్చి సహకార సంఘాలుగూర్చి ఉపన్యసించారు.

మగానికి రు. 200/-లు చొ॥ పడీ లేకుండా అప్పు యివ్వాలనీ, నూలు ధరలు వ్యత్యాసంలేకుండా చేయమనీ, మిల్లునూలుకుసక్రమమైనధర నిర్ణయించమనీ, చేనేతబట్టపై అమ్మకంపన్నులేకుండా చేయమనీ, బట్టలకు ఉపయోగించే రంగులపై పన్నులు రద్దుచేయమనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

కోవెలకుంట్ల

బోర్డుహైస్కూలు ఆవరణలో శ్రీ కె. అంకిరెడ్డిగారి అధ్యక్షతన ఈనెల 10 తేదీన చేనేత వారోత్సవ సభ జరిగింది. శ్రీ పి. ఎస్. రామకృష్ణ, జనాబ్ వజీర్ అలీఖాన్, గఫూర్ మియ్యా, పి. వెంకటసుబ్బయ్యగార్లు ప్రసంగించారు. సభకు మునుపు గొప్పఊరేగింపు జరిగింది.

తిరుత్తణి

ఈనెల 11 వ సహకార విక్రయశాల నుంచి చేనేత పారిశ్రామికులు గొప్ప ఊరేగింపు జరిపారు. జిల్లాసెటిల్మెంటు వుద్యోగి శ్రీ పి. వేదాంతంఅధ్యక్షతన బహిరంగసభి జరిగినది. శ్రీయుతులు ఇ. ఎస్. త్యాగరాజముదలి, జి. బాలయ్యనాయుడు, ఎ. సుబ్బారాయుడు, టి. శేరవణయ్యరు, మాదుగూరు వేణుగోపాలపెట్టి, బూదూరు రామానుజులురెడ్డి వి. కె. శిశిగోపాలాచార్యులు, ఎల్. కె. గణేశం, బబ్బాలముని కన్నయ్యగార్లు ప్రసంగించారు. శ్రీ రామచంద్రయ్య వందనములర్పించారు.

రాజమండ్రి

రాజమండ్రి తాలూకా మురమండి గ్రామములో ఈనెల 7-వ "చేనేత వారము" సహకార సంఘం ప్రెసిడెంటు శ్రీ చింతా చినపోతురాజుగారి అధ్యక్షతన ప్రారంభింపబడెను. 59 గురు చేనేత పారిశ్రామికులు పలంటీర్లుగా బయలుదేరి మురమండి నుండి మాధవరాయుడుపాలెం, జేగురుపాడు, పావరం, కడియం, బుర్లంక, కడియపులంక, పిరవరం, దుర్లగ్రామములు తిరిగి పలురకముల చేనేత వస్త్రముల ప్రదర్శించారు. ప్రతిగ్రామములోను ఆయా గ్రామ పంచాయతీబోర్డు ప్రసిడెంటుగార్ల అధ్యక్షతనున సభిలు జరిగినవి. సభిలో పారిశ్రామికులు చేనేతపరిశ్రమయొక్క పూర్వవైభవమును, నేడుపారిశ్రామికులు పడుచున్న యిక్కట్లు తెలియజేసి ఎల్లప్పుడు చేనేత బట్టలనే వాడవలసినదని ప్రజలను కోరారు.

కాళహస్తి

చేనేత సప్తాహ సందర్భంలో జిల్లా కలెక్టరు శ్రీ యాగంటి అధ్యక్షతన పంచాయతీ పార్కులో సభి జరిగెను. అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ చేనేతవార ప్రాముఖ్యత వివరించారు. శ్రీ పి. ఈశ్వరయ్యశెట్టి, ఆర్. రాఘవులు, టి. రంగయ్య, జిల్లా రామకృష్ణయ్య, సి. రామరత్నమ్మ గార్లు మాట్లాడారు. చేనేత వస్త్రాల ప్రదర్శనం చేసిన సంఘ స్త్రీలకు ఫేసరుగారు పర్యవేక్షణజేసిరి.

దగ్గులూరు

శ్రీ నీలకంఠేశ్వర చేనేత సహకార వుత్పత్తి, విక్రయసంఘంవారు జరుపుచున్న అఖిల భారతి వారోత్సవముల సందర్భమున 7-3-1954 తేది వుదయం దగ్గులూరు గ్రామ కరణంగారయిన బ్రహ్మశ్రీ బొప్పర్తి జగన్నాధశర్మగారిచే ప్రారంభోత్సవము జరుపబడినది. గ్రామకరణంగారు చేనేతగురించి చేనేత బట్టల మన్నిక గురించి విపులముగా వుపన్యసించారు. తిరుపరి సంఘ డైరెక్టర్లు, శిద్దాని చిట్టిబోటిలింగంగారు చేనేతను గురించి విపులముగా మాట్లాడారు. తిరుపరి వారా కోటవీరయ్యగారి వందనములతో సభి ముగిసెను.

నరసాపురం

అఖిలభారతి చేనేత వారవుత్సవములు యీనెల 7 నుండి యిచ్చట ప్రారంభింపబడెను. అధికార, అనధికారులు, సుమారు రెండువేలమంది చేనేతపారిశ్రామికులు, ఆరోజు సాయింకాలము పట్టణ వీధులలో బ్యాండు మేళములతో పూరేగి చేనేత వస్త్ర ప్రదర్శనశాలవద్దకు చేరారు. స్థానిక ఆర్. డి. ఒ. శ్రీ కె. సత్యనారాయణగారు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. వెనుకబడిపోతూన్న చేనేత పరిశ్రమను ప్రోత్సహించి భారతీయ సౌభాగ్యమునకు తోడ్పడవలసినదని, సమితం వీరకోటయ్యగారు ప్రజలను కోరారు.

వేల్పూరు

పశ్చిమ గోదావరిజిల్లా వేల్పూరు గ్రామములో శివాలయంవద్ద చేనేత వారోత్సవ సందర్భమున సభి జరుపబడినది. సభకు శ్రీ పాతేతి బత్తుల వీరమల్లయ్యగారు అధ్యక్షతన వహించగా 7-3-54 తేది ఉదయం 11 గంటలకు బ్యాండు మేళములతో సుమారు వెయిమంది చేనేత పారిశ్రామికులతో యితర గ్రామ ప్రజలు వంటలాగా వైభవోపేతముగా వూరేగింపు జరుపబడినది.

సాయంత్రము 6 గంటలకు శివాలయంవద్ద జరిగిన బహిరంగ సభిలో రిపైర్డు డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ చావలి సుబ్రహ్మణ్యంగారు భారతీ ప్రభుత్వమువారు చేనేత పరిశ్రమకు చేయు సహాయము గురించియు చేనేత పరిశ్రమయొక్క భవిష్యత్తును గురించియు విపులముగా మాట్లాడారు. ఇంకా యితర చేనేత బాయకులు ప్రముఖులు ప్రసంగించారు. వేల్పూరు చేనేత సహకారసంఘ మేనేజరు శ్రీ భమిడిపల్లి సుబ్బారావుగారు చేనేత పరిశ్రమ దుస్థితి వివరించారు. ఆంధ్రప్రభుత్వమువారు నిరుపేద చేనేతపారిశ్రామికులకు ఇండ్లపన్నులు రద్దుచేసినందున ప్రభుత్వమువారిని అభినందించారు. పశ్చిమగోదావరిజిల్లా చేనేత కాంగ్రెసు అర్గనైజరు శ్రీ తాడిశెట్టి వీరన్నగారు చేనేత పారిశ్రామికులకు, క్రొత్త మగ్గములకు ఆర్థిక సహాయ్యమును గురించి విపులముగా మాట్లాడారు. సభాధ్యక్షులైన శ్రీ పాతబత్తుల వీరమల్లయ్యగారి వందన సమర్పణలతో సభి ముగిసినది.

వెంకటగిరి

వెంకటగిరిలో చేనేత పారిశ్రామిక సహకార సంఘమువారి అధ్వర్యమున చేనేత సప్తాహ మహోత్సవము 7 వ జరిగినది. శ్రీ పి. సుబ్బయ్యనాయుడుగారు అధ్యక్షత వహించారు. శ్రీ కె. యల్. నారాయణరావుగారు పతాకోత్సవము జరిపారు. చేనేత ప్రాశస్త్యము, ఆర్థిక దుస్థితి, గూర్చి వుపన్యసించారు. శ్రీ భోగా బాలాజీదాసు, జి. రామనాధంగారలు వుపన్యసించారు. గవకల వెంకటేశం, పిదిరాఘవయ్యగారలు యిక ఎల్లప్పుడూ చేనేతబట్టనే ధరించునట్లు దీక్ష వహించారు. అధ్యక్షులవారు తోడిచేనేత కార్మికులను, తదితరులను వారి ఆదర్శము ననుసరించి చేనేత పరిశ్రమను ప్రోత్సహించ వలసినదిగా ప్రబోధించారు. పురవీధులనుండా చేనేత పారిశ్రామికులు ఊరేగింపు జరిపారు. సహకారసంఘ కార్యదర్శి శ్రీ టి. ఈశ్వరదాసుగారి వందన సమర్పణతో వాటి కార్యక్రమము జయప్రదముగా ముగింపబడినది.

బొమ్మలూరు

బొమ్మలూరు చేనేత సహకార, వుత్పత్తి, విక్రయ సంఘం నుంచి చేనేత వస్త్ర ప్రదర్శనం గావించుకుంటూ గొప్ప ఊరేగింపు జరిపారు. పాయంత్రం డా॥ అడుసుమిల్లి వారాయణ రావుగారి అధ్యక్షతన జరిగిన సభిలో శ్రీ జి. కృష్ణమూర్తి, శ్రీ వి. వి. నరసింహారావు, రాచాబత్తుని నరసింహారావుగార్లు వుపన్యసించారు.

చిలకలూరిపేట

సహకార విక్రయశాల, చేనేత సహకార సంఘాలవారు 9 వ తేదీన గొప్ప ఊరేగింపు జరిపారు. శ్రీ దివి కోటేశ్వరరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి గుడిపూడి రాజేశ్వరీదేవి ప్రార్థన చేసి కొన్ని గేయాలు పాడారు. జాస్తి వెంకట నరసయ్య, శ్రీమతి రాజేశ్వరీదేవిగార్లు వుపన్యసించారు. శ్రీ వార్తి వెంకట సుబ్బారావు వందనము లర్పించారు.

చోడవరం

వీరవిల్లి తాలూకా చేనేత సహకార సంఘము చోడవరం, వారిచే అఖిలభారత చేనేత సప్తాహ మనోత్సవము 7-3-54 తేది ఆదివారము వుదయము శ్రీ కందర్ప వెంకట రామేశం గారిచే ప్రారంభోత్సవము సహకార సంఘ ఆవరణలో జరుపబడెను ఉదయము 8 గం॥ లకు గ్రామములో ఊరేగింపు వుత్సవము జరుపబడెను. సాయంత్రము శ్రీ సి. ఆంజనేకుమార్, (సబ్ మేజిస్ట్రేట్) గారి అధ్యక్షతను, కస్తూరీబాయి పార్కులో జరిగిన బహిరంగసభలో పెక్కుమంది చేనేత పరిశ్రమను ప్రోత్సహించమని కోరుతూ వుపన్యసించారు. శ్రీ యస్. సత్యేశ్వర శాస్త్రిగారి వందనమునతో సభి ముగిసెను.

మండపేట

చేనేత వారోత్సవం మండపేటలో శ్రీ ఎర్రమిల్లి జగ్గన్న శాస్త్రిగారి అధ్యక్షతన చాల ఉత్సాహంగా జరిగినది. చేనేత కార్మికులూ, పురప్రముఖులూ, సహకారశాఖ ఉద్యోగులూ చాలమంది పాల్గొన్నారు. పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ పిచ్చిక తాతిబ్బాయి, శ్రీ పత్తిచిట్టి రత్నం, శ్రీ ఏడిద అమ్మిరాజు, శ్రీ జాన మలికార్జునుడు, శ్రీ బల్లి రామన్న గార్లు యీ సప్తాహ ప్రాశస్త్యమును గురించి వివరించారు.

పేటేరు

చేనేత వారం యీ నెల 10 వ వైభవంగా జరిగింది. పాయంత్రం శ్రీ మూర్కొండేయ చేనేత సహకార విక్రయ సంఘంనుండి గొప్ప ఊరేగింపు జరిగెను. పేటేరు పంచాయతీ ఆఫీసులో గ్రామ మునసబు యల్లాప్రగడ సత్యనారాయణగారి అధ్యక్షతన బహిరంగసభి జరిగెను. జానపం వెంకట కృష్ణమూర్తి, కవుతిరపు సుబ్రహ్మణ్యం, బూదాటి పిచ్చయ్య, జానారాయణం పిచ్చయ్యగార్లు మాట్లాడారు.

శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి

రాజమండ్రి సభలో జోహార్లు

రాజమండ్రి, మార్చి 10: శ్రీ రామకృష్ణ పరమహంసల 119 వ జన్మదినోత్సవ సందర్భమునసోమవారంసాయంత్రము స్థానిక శ్రీ రామకృష్ణ మఠములో డాక్టర్ వి. యస్. కదం (భారతీ ప్రభుత్వ పాఠశాల పరిశోధనా శాఖ డైరెక్టరు) గారి అధ్యక్షతను బహిరంగ సభి జరిగింది. పురప్రముఖులు పలువురూ-చాలమంది మహిళా మణులూ-ప్రజలూ సభికు వచ్చారు. శ్రీ యలమర్తి సుబ్బారావు (రిటైర్డు జిల్లాజడ్జి)-శ్రీ జాపెర్ల వెంకటరావు శ్రీ పాలసాబాపయ్య (మాజీ మున్సిపల్ ఛయిర్మన్) శ్రీమతి దాట్ల సత్యవతీదేవి, శ్రీమతి కదం మొదలగువారు సభలో పాల్గొన్నారు.

శ్రీ యార్లగడ్డ తాతారావు భాగవతర్ గారిచే ప్రార్థనానంతరం శ్రీ గొడవర్తి సూర్యనారాయణగారు (టీచర్స్ట్రయినింగు కాలేజీ) శ్రీ రామకృష్ణుల జీవితి విశేషములు-వారి ప్రబోధముల గురించి ఉపన్యసించారు. శ్రీ రామకృష్ణ మఠమున స్వచ్ఛందంగా సాంఘిక సేవ చేస్తూవున్న యువకుడు శ్రీ రామమూర్తి ప్రసంగిస్తూ శ్రీ రామకృష్ణ మిషన్ ఆయన శిష్యులచే యేర్పరచబడిన శ్రీ రామకృష్ణుల మూర్తి పరోక్షంగా వుండి యీ సంస్థ చేత యింతి మహా తేమమైన సాంఘిక సేవ చేయిస్తున్నదని అన్నారు.

మఠము యొక్క స్థానికాధ్యక్షులు శ్రీ స్వామి నిత్యబోధానంద మాట్లాడుతూ "శ్రీ రామకృష్ణపరమహంసలు భారతజాతిని సైతిక పతనము నుంచి పునరుద్ధరించి - పునరుజ్జీవనము కలుగజేశారు. వీరి నొక మతిప్రవక్తగా గాని మతోద్ధారకునిగా గాని ఒక భాష్య కారునిగా గాని పర్యటించడం నిజము గాదు," అన్నారు. శ్రీ రామకృష్ణులు సర్వమతి సమానత్వముగల ఒక మహా సంఘ పునర్నిర్మాతి అనీ ఆయన వివేకానందులకూ యితర శిష్యులకూ బోధించిన ఆత్మవిశ్వాసమూ, ధైర్యమూ యీనాడు విరివిగా ప్రచురితి నుపుతున్నదని చెప్పారు. మహాత్మాగాంధీ జనబాహుళ్యానికీ-ప్రజానీకానికీ చిరకాలంగా కొల్పోయిన మనోధైర్యాన్ని ఎటు రగుల్కొల్పి దేశ ప్రజల పురోగమింప జేశారో మన అందరికూ తెలుసునన్నారు. అట్లే శ్రీ రామకృష్ణుల బోధలతో శ్రీ వివేకానందులవారు ఆత్మ విశ్వాసమునూ-ధైర్య స్థైర్యములనూ బోధించి యీ మహా సన్యాసి సంఘము (శ్రీ రామకృష్ణ మిషన్)ను సంఘోద్ధరణ-సంఘ సేవా సంస్థగా నిర్మించారని వివరించారు.

అధ్యక్షులు డాక్టర్ కదమ్ మాట్లాడుతూ చిరకాల పరదేశ పరిపాలనా దాసులమయిన మన భారతి జాతిలో 'హిందూ మతిమంటే అనాగరిక ఆచారములూ-మూఢనమ్మకాలు తిప్ప నిజంగా మతి మేలేదని' ఒక అపనమ్మకపు వాతావరణము సృష్టించబడిన పరిస్థితిలో-శ్రీ రామకృష్ణులు బయల్దేరలేని తమ శిష్యులయిన వివేకానందుల ద్వారా హిందూమత ప్రాశస్త్యమూ-ఆ మతములో గల పరమతి సహనమూ ప్రపంచానికి వెల్లడించారని-శ్రీ రామకృష్ణులు పతనమైన భారతజాతిని పునరుద్ధరించిన మహాయోగి పుంగవులనీ ప్రతిగృహస్థూ తమతమ వృత్తుల చేసుకుంటూ తమ పామాన్య జీవనమునకు భంగము గాకుండా నే శ్రీ రామకృష్ణుల బోధనల తెలుసుకొని ఆచరించేందుకు అవకాశమున్నది గనుక అట్లు చేయుట మనకు శ్రేయస్కరమని హెచ్చరించారు. (స్వ. వి.)

పుదయము శ్రీ కందర్ప వెంకట రామేశం గారిచే ప్రారంభోత్సవము సహకార సంఘ ఆవరణలో జరుపబడెను ఉదయము 8 గం॥ లకు గ్రామములో ఊరేగింపు వుత్సవము జరుపబడెను. సాయంత్రము శ్రీ సి. ఆంజనేకుమార్, (సబ్ మేజిస్ట్రేట్) గారి అధ్యక్షతను, కస్తూరీబాయి పార్కులో జరిగిన బహిరంగసభలో పెక్కుమంది చేనేత పరిశ్రమను ప్రోత్సహించమని కోరుతూ వుపన్యసించారు. శ్రీ యస్. సత్యేశ్వర శాస్త్రిగారి వందనమునతో సభి ముగిసెను.

ఆంధ్ర మంత్రివర్గ పరిపాలనా ధోరణి

ప్రకాశంగారిపై లచ్చన్నగారి విమర్శ

రేపల్లె, మార్చి 8: ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీవాయకులు శ్రీ గొతు లచ్చన్నగారు మొన్న నిన్న ఈ తాలూకాలో పడింపల్లి, పెద పులివర్రు, కూచిపూడి, ధూళిపూడి, వల్లూరు, పెనేనివారిపాలెం, విశ్వేశ్వరం, చేతపూడి గ్రామములలో పర్యటించి నిన్న సాయంకాలం ఇద్దుట మండ్రమాళిపిన అవరణలో ఒక బహిరంగ సభలో ఉపన్యసించారు. సభకు శ్రీ గోగినేని రామబాధంచౌదరిగారు అధ్యక్షత వహించారు. రేపల్లె పట్టణ చేనేత కాంగ్రెసువారు సమర్పించిన వ్యాగతపత్రాన్ని అందుకొంటూ చేనేత వారోత్సవ ప్రారంభదినమున చేనేత పారిశ్రామికులు పత్యాగ్రహముజరిపి విజయము సాధించిన రేపల్లెలో తాము చేనేత కాంగ్రెసువారిచే సన్మానపత్రము స్వీకరించుట ముదావహమని తమ పార్టి ఎల్లప్పుడు చేనేత పారిశ్రామికులకు అండగా నిల్వగలదనిన్నీ శ్రీ లచ్చన్నగారు అన్నారు. ఆంధ్రరాష్ట్రము వచ్చినదిలగాయతూ రాజధాని విషయములో తమ పారిపనీన నిర్ణయములను, వాటిని మార్చుకొనుటకుగల కారణములను శ్రీ లచ్చన్నగారు విశదీకరించారు. తాము ఎటి పరిస్థితులలో మంత్రిత్వమును స్వీకరించినది, ఏ పరిస్థితులలో తాము రాజధాని సమస్యపట్ల తటస్థముగా యున్నదీ తెలియచేశారు. శ్రీ ప్రకాశంపంతులుగారు స్వతంత్రదృష్టితో ప్రభుత్వము సాగించలేక పోవుచున్నారనిన్నీ వారు శ్రీ సంజీవరెడ్డిగారి చేతిలో కీలుబొమ్మగా వ్యవహరించుచున్నారని, ప్రాంతీయాభిమానములను రెచ్చగొటి దేశములో అసైక్యతను దారి చూపుచున్నారని, హైకోర్టు విషయములోగాని రాజధాని విషయములోగాని శ్రీ ప్రకాశంపంతులుగారు విశాఖపట్నంపై ప్రేమతో ఆ పట్టణమును సూచించి వుండలేదని, తమ పార్టిని చీలదీయుటకు మాత్రమే విశాఖపట్టణమును రాజధానిని గాని హైకోర్టును గాని ఇచ్చుటకు ప్రతిపాదించారని చెప్పారు. మద్యపాన నిషేధదిట్టము రద్దుచేయడంతో ఏప్రిల్ నెలలో పత్యాగ్రహమును మొదలు పెట్టెదమని, మద్యపాననిషేధము సక్రమముగా అమలు జరుగుట అసంభవమని కల్లుగీత పనివారలు పనులు లేక అల్లాడుచున్నారని, వారికి తోచినట్లు వారు ఆచరించుటే బాగుండునని అన్నారు. రేపల్లె తాలూకా కృషీకార్ లోక్ పార్టివారు పార్టినిధికి వసూలు చేసిన రు 1514/- ఇచ్చిన దాతలిచ్చేట్లు సభిలోనడివారు. స్వ. వి.

నియోజక వర్గాల విభజన సలహాలు

ప. గో. కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తి

ఏలూరు, మార్చి 10: త

సామాన్యులపై రవాణా పన్ను

బస్సు-లారీ వ్యాపారస్థుల అభ్యర్థన

మదరాసు, మార్చి 14: బస్సులు, లారీల వ్యాపారము ప్రస్తుతం చాలా గడ్డుగా నున్నందున ప్రయాణికులు సామాన్యులపై రవాణా పన్ను విధించే దృష్టిమును రద్దుపరచి రోడ్డు రవాణా కార్మికులకు అత్యావసరమైన సహాయ్యం చేయాలని మదరాసు ఆంధ్ర ప్రభుత్వాలను కోరుతూ నిన్న సాయంత్రం బస్సులారీల వ్యాపారస్థులు సెంట్ మేరిస్ హాలులో ద్వితీయ మహాసభ జరుపుతూ ఒక తీర్మానం గావించారు.

బస్సు లారీల రవాణా పరిశ్రమ దార్లి ఆర్థిక స్థితిగతులు గూర్చి లెక్క వివరాలను ఒక నిష్పక్షిక కమిటి ద్వారా సేకరించి ఈ వ్యాపారంమీద ఎంతవరకు పన్ను భారము వేయడం తగునని సంగతి నిర్ధారణ చేయాలని కూడా కోరుతూ ఈ సభవారు వేరొక తీర్మానం చేశారు.

శ్రీయం. రామన్నగారు (బళారి) ఈ సమావేశానికి అధ్యక్షతి వహించారు.

మదరాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి డా॥ యి. కృష్ణారావుగారు కొద్దిసేపు సమావేశమున హాజరైనారు.

శ్రీ కె. వారివారన్ గారు ఆహ్వాన సంఘాధ్యక్షుడు సభ్యులకు స్వాగతి మొసగుచూ బస్సు ప్రయాణికుల సర్ ఛార్జి పన్ను పెనుకయుండిన రూ. 17 నుండి రూ. 30 వరకు పెంచబడ్డదని అందువల్ల బస్సు వ్యాపారస్థులు చాలా నష్టపడుతూ వ్యాపారం జరుపుటలో బలిని పడుతున్నదని అన్నారు. పెనుకయుండిన బస్సులపన్ను రేటు యిప్పుడు 10 రెట్లు పెరిగియున్నదని మదరాసు ఆంధ్రలో వున్న పన్ను ప్రపంచంలోనె అన్నిటికంటే ఎక్కువైయున్నటు చెప్పారు. సర్ ఛార్జి పన్ను రద్దు చేయని పక్షంలో బస్సు లారీల వ్యాపారం నశించగలదని మదరాసు ఆంధ్ర ప్రభుత్వాలు ఈ విషయమై ఆక్షర చూపి తగు సహాయ్యం చేయాలని కోరారు.

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షులు శ్రీ యం. రామన్నగారు 1912 సంవత్సరమునుండి రోడ్డురాన్సు పార్టు పరిశ్రమ చరిత్రను వివరిస్తూ 1953 సంవత్సరమున కేంద్రప్రభుత్వానికి మోటారుబండ్లు వాటి భాగాల మీద పన్నులవల్ల ఎప్పుడూ లేనంతగా రూ. 56 కోట్లు ఆదాయం చేకూరిన దనీ, దానితో పాటు 27 రాష్ట్రాలు మరి 30 కోట్ల రూపాయలు వసూలు చేశాయని అన్నారు. మదరాసు ఆంధ్ర రాష్ట్రాలలో మోటారుబండ్ల పన్ను 1952-53 సం॥ వత్సరం లో రూ. 76 లక్షలుండి 1952-53 లో రూ. 585 లక్షలవరకు పెరిగినది. 1954-55 లో బస్సులు లారీలపై సర్ ఛార్జి విధింపబడిన కారణమున పన్ను మరింత ఎక్కువైనది. ఈ ఉభయ రాష్ట్రాలకు ప్రస్తుతం రూ 8 కోట్లవరకు యీ పన్ను మండి ఆదాయం చేకూరుచున్నది. అనగా 1939 సం॥ లో నున్నదానికంటే యిప్పటిపన్ను 10 రెట్లు ఎక్కువ.

బస్సు లారీల వ్యాపారస్థులు ఇంతే పన్ను భారము భరిస్తూ మోటారుభాగాల హెచ్చు ధరలు చెల్లించుకొని వ్యాపారము సమంలేకుండా నిర్వహించలేక పోతున్నారు. కొంతకాలం క్రిందటపరిస్థితులు ఉండేట్లయితే యీ పరిశ్రమ తప్పక క్షీణించి తప్పక నశిస్తుంది. గనుక ఉభయరాష్ట్రాల ప్రభుత్వాలు యీ పరిశ్రమ బాధకాలు ఆర్థికస్థితిగతులు విచారణచేసి పన్నుతగ్గించుటకు పూనుకొని పరిశ్రమకు సహాయపడవలెనని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. కె. కృష్ణ్, శ్రీ రాజా చిదంబరం యం. యల్. ఎలు మాట్లాడుతూ బస్సువ్యాపారము ప్రస్తుతం లాభకరముగా లేదని సర్ ఛార్జీవల్ల ఈ వ్యాపారంమీద ఎక్కువ భారం పడుచున్నదని ఈ వ్యాపారం శ్రేయస్సును ఆశిస్తే ప్రభుత్వం సర్ ఛార్జీలను వెంటనే రద్దుచేయాలని విన్నవించారు.

శ్రీయుతులు టి. వి. యస్. కృష్ణమాచార్, హెచ్. సి. ఫెర్నాండెజ్, పి. యస్. నారాయణయ్యర్ మొదలైనవారుకూడా బస్సు వ్యాపారంలో కష్టనష్టాలను వివరించి పరిశ్రమ ఇప్పుడు పన్నులభారంవల్ల నష్టముగా నున్నదని బస్సుయజమానులు పన్నులు చెల్లించలేనిస్థితిలో నున్నారని చెబుతూ, ప్రభుత్వము ఈ పరిశ్రమదార్లకు సహాయం చేయాలని కోరారు.

శ్రీ టి. యస్. సంతానంగారు [illegible] పరిశ్రమ, [illegible] యస్. కడపజిల్లాలో ప్రారంభ దశయందు యీ పంట తృప్తికరంగా నుండి తరువాతి కొవలసినంత వర్షం లేకపోయిన కొరణమున పంట దెబ్బతిన్నది. చిత్తూరుజిల్లాలో పంట చాలా బగుపాయింది.

సంగతులలో 2-1-54 తేదీన 82-2/7 మామలు లేక 3200 టులాల సెనగపప్పు ధర రూ. 21-0-0 అయి యుండినది.

గుంటూరు మున్సిపాల్టీకి అప్పుచేసే అధికారం

స్వాగతసభలో ఆర్థికమంత్రి హామీ

గుంటూరు, మార్చి 13: త్వరలో నే గుంటూరు గొప్పహోదా, ప్రాముఖ్యతి పొందనున్నది. గనుక తగు వసతులు కల్పించుటకు ఋణం స్వీకరించే నిమిత్తం మున్సిపల్ కౌన్సిలుకు అనుమతి యొసంగుటకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదనీ, డబ్బు మినహా మరి యితరసహాయమైనా చేస్తుందనీ ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు నిన్న సాయింత్రం పట్టణ పురపాలక సంఘం వారు జరపిన సమ్మానానికి సమాధానంగా హామీనిచ్చారు.

నిన్న సాయంకాలం ఆర్థికన్యాయ శాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి గుంటూరు పురపాలక సంఘం వారు పురమందిరంలో ఘనమైన పౌర సన్మానం చేశారు. పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీమతి చిట్టూరి రంగమ్మ వల్లి తాయారమ్మగారు మంత్రిగారికి పుష్పమాల సమర్పించి సన్మానపత్రం చదివి సమర్పించారు. శ్రీమతి యామర్తి సరోజినీదేవి ప్రార్థన గీతంతో సభ ప్రారంభమయింది.

సన్మానపత్రంలో శ్రీ విశ్వనాథంగారి స్వార్థరహిత దేశసేవను, త్యాగమును ప్రశంసించారు. గుంటూరుపట్టణ ప్రతిభకు తగిన ప్రాముఖ్యత యిపుడు హైకోర్టు మూలంగా లభించిందన్నారు. ఈ నూతన ప్రాముఖ్యతమూలంగా తగిన సదుపాయములు ముఖ్యంగా నీటి సౌకర్యము పూర్తి చేయుటకు ప్రభుత్వము తగిన ధనసహాయం చేయాలని కోరారు.

శ్రీ విశ్వనాథంగారు సమాధానం చెపుతూ గుంటూరులో హైకోర్టు స్థాపింపబడనున్నందులకు తమ కెంతో సంతోషం కలిగిస్తున్నదన్నారు. తమ రాజకీయ జీవితప్రారంభదినములలో నే గుంటూరులో పూజ్యులు కీర్తిశేషులైన శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారివద్ద అనేక విషయములు నేర్చుకొనుటకు గుంటూరు వచ్చేవారమన్నారు. తరువాత పెద్దలు శ్రీ నడింపల్లి నరసింహారావుగారు నాయకత్వం వహించి గుంటూరు పట్టణంలో స్వాతంత్ర్యసమరం సాగిస్తున్న సమయంలో అనేకమారులు యిచ్చటికి వచ్చేవారమన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం తాత్కాలికంగా యిచ్చటికి మార్చినపుడు తాము యిచ్చటికి తమ కుటుంబంతో సహా వచ్చి కొంతకాలం వున్నామన్నారు.

త్వరలో గుంటూరు గొప్ప హోదా, ప్రాముఖ్యం రానున్నదని, అందుకు తగిన వసతులన్ని పురపాలక సంఘంవారు చేయవలయునని అందుకు పురపాలక సంఘము అప్పుచేయు అధికారం ప్రభుత్వం యిచ్చుటకు సిద్ధంగానున్నదన్నారు. ధనం మినహా తదితర సహాయం యావత్తు ప్రభుత్వం చేయుటకు సిద్ధంగానున్నదన్నారు.

ఆంధ్రప్రజలు ఆంధ్రరాష్ట్రప్రజలు తమ వ్యవహారములు ఎట్లు నిర్వహించుకుంటారో యావద్భారతి దేశమే కాక ప్రపంచమంతకూడ అతి శ్రద్ధగా పరిశీలించుచున్నదనియు, అంతే శ్రద్ధగా యితరులు మన వ్యవహారములు గమనించుచున్నప్పుడు ఆంధ్రులు కార్యశూన్యులు, అన్యోన్య విభేదములవల్ల అవకతవకలు గందరగోళము చేసుకుంటారన్న అపఖ్యాతి దేశమంతటా వ్యాపించియున్నప్పుడు, మనమందరం ఎంతో ఐకమత్యంతో కార్యశూరతతో ఒకేమాటమీద వ్యవహరించటం అవసరమన్నారు. పరస్పర నిందలకు స్వస్తిచెప్పి పరస్పర ప్రశంసలతో, పరస్పర ప్రేమ సహకారములతో, పార్టీ విభేదాలమానడాడి దేశపురోభివృద్ధి దృష్టితో దీక్షతో దేశకల్యాణానికి కృషి చేయవలయునని విజ్ఞప్తి చేశారు.

శ్రీ టి. యస్. యన్. గాంధిబాబుగారి వందనములతో సభ ముగిసింది. (స్వ. వి.)

సాంకేతిక విద్యలను నేర్చుకోండి

విద్యాశాఖ డైరెక్టర్ హితవు

బందరు, మార్చి 10: "కట్టుదిట్టమైన సంఘంకొరకు విపరీతకాల పనివారలు కావాలి. ఇప్పుడు, యంత్రాలనువాడుకలో పెట్టుటం కల్గినదగాన, పనివారలు విద్యావంతులై పోవాలా? ఉన్నవారితో ఏకీభవించటానికి ప్రయత్నించాలి యున్నది" అని ప్రభుత్వ విద్యాశాఖా డైరెక్టర్ ఎస్. గోవిందరాజులనాయుడుగారు నిన్న పాయంత్రం పానిక హిందూ కళాశాల హైస్కూలు, దానిశాఖలు బహుమతుల సభకు అధ్యక్షతి వహిస్తూ ఉద్బోధించారు.

ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టర్ గోవిందరాజులు నాయుడుగారు నిన్నటి దినం ఇక్కడకు వచ్చిన ప్రభుత్వ హరిజన హైస్కూలు, బ్రేయి నింగు స్కూలు, లేడీ ఆంప్రిల్ బాలికల హైస్కూలును చూచారు.

హిందూ కళాశాల హైస్కూలు బహుమతిసభకు అధ్యక్షతి వహిస్తు మనమంతా హిందూ దేశ పిల్లలమనిభావించి దాని క్షేమానికి పనిచేయాలనీ, విద్యా విధానం బాగుండలేదని చెప్పతారు. పట్టణం పరిశుభ్రంగా లేదంటే, దోషం పూర్తిగా మునిసిపాలిటీదే అని వీలులేదనీ, ప్రజల సహకారం, ఇతర విషయాలమీద ఆధారపడి ఉంటుందనీ, ప్రాథమిక సెకండరీ కళాశాల విద్యల సూచనలను కమీషన్ సూచించారనీ, వాటిని పరీక్షిస్తున్నామనీ అన్నారు. చదువుకొనువారి సంఖ్య పెరిగినకొద్దీ, విద్యాప్రమాణం తగ్గటం సహజమేననీ, ఆంధ్రలో 40 వేలమంది విద్యార్థులు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు హాజరవుతున్నారనీ, పిల్లలు తర్వాత ఏమి చెయ్యాలో తల్లి దండ్రులు బాగా ఆలోచించుకోవాలనీ, వివిధ రకాల చదువులను అభ్యసించాలనీ నాయుడుగారు పేర్కొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు వి. రామయ్యగారు నివేదిక చదివారు. కళాశాల ప్రిన్సిపాల్ గారీపాధ శాస్త్రిగారు పాట్టి శ్రీరాములు ధాయాచత్రి నిన్న అవిష్కరిస్తూ శ్రీరాములు ఆదర్శాలను ఉల్లేఖించారు. బందరు ఇంపీరియల్ బ్యాంకు ఏజెంటు పతీమణి శ్రీమతి తారా గుర్వాడిగారు బహుమతులు ఇచ్చారు. విద్యాశాఖా డైరెక్టర్ [illegible] ఈ రోజున ఉదయం గుడివాడ వెళ్లారు. (స్వ. వి.)

ఆంధ్ర న్యాయామ కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ సందర్శనం

విజయవాడ, మార్చి 8: ఆంధ్ర విద్యాశాఖా డైరెక్టర్ శ్రీ గోవిందరాజులనాయుడుగారు [illegible] పాయంత్రం ఆంధ్రన్యాయామ కళాశాలను దర్శించారు. కళాశాల [illegible] శ్రీ మాకినేని [illegible] నాయుడు, ఉపాధ్యాయులు [illegible] శ్రీ పేరాశాస్త్రి [illegible] ప్రిన్సిపాల్ [illegible] పంచ తెలుగులు [illegible] కళాశాలలో [illegible] చూపించారు.

కళాశాల [illegible] ప్రదర్శనము [illegible]

పంచదార మిల్లుల పరిసరాలలో రోడ్లు

ప్రభుత్వానికి శాసన సభ్యుల విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 14: ప్రభుత్వం చెరుకుమీద మిల్లులనుంచి 'సస్సు' రూపంలో వసూలు చేసే 70 వేల రూపాయలనుంచి బొబ్బిలి, సీతానగరం మిల్లుల, పరిసర గ్రామాల మధ్య రోడ్లు నిర్మించటానికి పూనుకుని, రైతులకు రవాణా సదుపాయాలు కలుగజేయుమని శ్రీకాకుళంజిల్లా శాసనసభ్యులు శ్రీయుతులు కొల్లి వెంకట కూరిమి నాయుడు, సి. గున్నయ్యగారు మంత్రి తిమ్మారెడ్డిగారికి ఇవాళ విజ్ఞప్తి చేశారు.

ఒక మెమోరాండంను సమర్పిస్తూ బొబ్బిలి, సీతానగరం పంచదార మిల్లులకు, బొబ్బిలి తాలూకాలోని 150 గ్రామాల రైతులు ఏటేటా చెరుకును 'సరఫరా చేస్తున్నారనీ' సరైన రవాణా సౌకర్యాలు లేనందున సంతృప్తికరంగా మిలులు పనిచేయటం జరగటంలేదనీ, ప్రభుత్వం చెరుకుపంట మీద మిల్లులనుంచి వసూలు చేస్తున్న 70 వేల రూపాయలను రవాణా సదుపాయాలను కలిగించటానికి వినియోగించాలనీ వివరించారు.

రవాణా సౌకర్యాలను కలిగించటం విషయంలో సానుభూతితో ఆలోచిస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

ప్రసూతి వైద్యశాల శిశుసంరక్షణ కేంద్రాలు

ప్రభుత్వానికి ఎమ్మిగనూరు పంచాయితీబోర్డు విజ్ఞప్తి

ఎమ్మిగనూరు, మార్చి 14: "ప్రభుత్వం కానీ, లేదా జిల్లాబోర్డువారు కానీ సంస్థల నిర్వహణకు హామీనిచ్చే పక్షంలో, ప్రసూతి చికిత్సాలయానికీ, శిశు సంరక్షణ కేంద్రానికీ 25 వేలరూపాయలు విరాళాన్ని పంచాయితీ బోర్డు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నది" అని పరిశ్రమల మంత్రి పట్టాభిరామారావుగారికి పంచాయితీబోర్డు అధ్యక్షుడు మూచాని సోమప్పగారు నిన్న సమర్పించిన స్వాగతి పత్రంలో పేర్కొన్నారు.

గ్రంథాలయం, పశువాలయ నిర్మాణానికీ, రోడ్లను వేయటానికీ, బస్సు స్టాండ్‌లో విశ్రాంతి షెడ్ ఏర్పాటుకూ పంచాయితీ బోర్డు సొమ్మును కేటాయించిందనీ, ఇటీవలనే ప్రభుత్వం నిర్మాణానికి సాంకేతిక సహాయాన్ని కలుగజేసిందని స్వాగత పత్రంలో వివరించారు.

హైస్కూలు భవన నిర్మాణానికి పంచాయితీ బోర్డు ఒకలక్ష అయిదు వేలు ఖర్చుచేసిందనీ, బళ్లారి జిల్లా బోర్డు 15 వేలు ఇచ్చిందనీ, ప్రభుత్వం ఇవ్వవలసిన 35 వేలు ఇవ్వాలని కోరబడింది.

చేనేత సప్తాహోత్సవాల సందర్భంగా ఇక్కడకు నిన్నవచ్చిన పరిశ్రమల మంత్రిపట్టాభిరామారావుగారికి పంచాయితీబోర్డు అధ్యక్షుడు మూచాని సోమప్పగారు బోర్డు తరఫున స్వాగత పత్రం సమర్పించారు.

మంత్రి పట్టాభిరామారావుగారు పంచాయితీబోర్డు కృషిని ప్రశంసిస్తూ హైస్కూలు భవన నిర్మాణం గ్రాంటు విషయంలో చూస్తామని వాగ్దానం చేశారు. తదితర విషయాలను స్థానిక పరిపాలన మంత్రికీ, ప్రజారోగ్యశాఖా మంత్రికి చెబుతానన్నారు.

ఒంగోలు తాలూకాలోని బంజర్ల వ్యవసాయకూలీల విజ్ఞప్తి

ఒంగోలు, మార్చి 10: ఈ తాలూకాలో ముసినదికి యిరువైపులా రైతులు స్వాధీనంలోఉన్న అనేకవేల ఎకరాల బంజరుభూములను వేద వ్యవసాయ కూలీలకు ఉచితముగా యిప్పించాలని కోరుతూ క్రితం వారం ముసిఒడ్డున నిడమానూరులో జరిగిన ఒంగోలు ఫార్క్ వ్యవసాయకూలీ సభలో తీర్మానించారు.

సభకు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. సి. కేశవరావుగారు అధ్యక్షతి వహించారు.

డా॥ పరి వెంకటేశ్వర్లుగారు సభను ప్రారంభిస్తూ, వ్యవసాయ కూలీల నీతి బాగుపడనిదే దేశము అభివృద్ధిలోకి రాజాలదని అన్నారు.

అధ్యక్షులు శ్రీ వి. సి. కేశవరావుగారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వ్యవసాయ కూలీలకు కనీసకూలిని నిర్ణయించే శాసనం చేయాలని, అందుకు వ్యవసాయకూలీలందరు ఆందోళన [illegible] లభించాలని [illegible] రత్నంగారు [illegible]

సందికొండ్రపాడు [illegible] జాలికలో చేర్చాలని, ఒంగోలు [illegible] వ్యవస్థటంగా ఒంగోలు కనిగిరి పొదిలి దర్శి విసుకొండా కంభం మార్కాపురం తాలూకాలతో జిల్లా ఏర్పాటు చేయాలని వ్యవసాయకూలీలకు కనీస కూలీ నిర్ణయించటానికి కమిషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరి కొన్ని తీర్మానాలు చేశారు. దోసెంబూడి సుబ్బారావుగారి వందనాలతో సభ ముగిసినది. స్వ. వి.

ఈతఆకు కోసిన నేరం

ముద్దాయిల విడుదల చేస్తూ మేజిస్ట్రేట్ తీర్పు

తిరుపతి, మార్చి 6: పుడిపట్ల గ్రామంలో జులై 31 వ తేదీన ఫిర్యాదితాలూకు యీతిచెట్ల ఆకులు కోశారనే నేరంమోపి, కె. గంగిరాయుడు (1 వ ముద్దాయి) సి. ఉడవాడు (2 వ ముద్దాయి) అనువారిపై ఐ. పి. సి 426, 447 సెక్షన్ క్రింద పెట్టిన కేసును స్థానిక స్పెషలరీ సబ్ మేజిస్ట్రేటు శ్రీ పి. వి. నరసింహంగారు కొట్టివేసి, ముద్దాయిలను విడుదల చేశారు.

మొదటి ముద్దాయి ప్రాశస్త్యం పై మిగతావారు యీతిఆకులు కోశారని ప్రాసిక్యూషన్ అభియోగం.

ఈతచెట్లు ముద్దాయిది కాదని గంగమ్మ విగ్రహానికి పోయేత్రోవ ప్రక్కగ యీ చెట్లుఉన్నవనీ, యీ చెట్లు ఉన్న ప్రాంతం గంగమ్మ కట్టవ అని వ్యవహరింపబడుతున్నదనీ, అది గాక, యిదివరకునుంచిఉన్న ఆచారంప్రకారం రాచబండవద్ద పైకప్పు వేయడానికి ఈతిఆకులు కోయడమైందని, ముద్దాయిల తరఫున వాదించబడింది.

యిదివరకునుంచి యీ ఆకులుకోయడం ఆచారంగా ఉన్నదని ముద్దాయిలు చెప్పిన సంగతి ప్రాసిక్యూషన్ రెండవసాక్షి అంగీకరించారు. యీ ఆచారం ప్రకారం ముద్దాయిలు ఆకులు కోయగల హక్కు వారికి ఉన్నదా లేదా అనేది సివిల్ కోర్టులోతీర్చుకోవలసిన విషయం అని మేజిస్ట్రేటుగారు తమ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్ తరఫున గ్రామకరణంగారు, ముద్దాయిల తరఫున గ్రామునసబ్ సాక్ష్యం యిచ్చారు.

రైలు స్టేషన్లవద్ద సౌకర్యాలు

తుమ్మపూడి, మార్చి 2: దక్షిణ రైల్వే సలహాసంఘ సభ్యుడు శ్రీ ఎస్. సంజీవరాయణంగారు ఇలా ప్రకటిస్తున్నారు.

"ఈ దిగువ పేర్కొనబడిన సౌకర్యాలలో ఏ సౌకర్యాలు ఏ యే స్టేషన్లలో కావలసినదీ ఆయాప్రాంతాలలోని వారు తెలుసుకొని దయచేసి ఈనెల 20 వ తేదీలోగా ఈ దిగువ చిరునామాకు తెలుపగోరుతున్నాను. దక్షిణ రైల్వే ప్రయాణికులసంఘం వారు కూడా ఈ సౌకర్యాలనుగురించి చర్చించనున్నందున రైల్వే వారికి తెలపడానికి వీలుగా యీ వివరాలు తెలుపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(1) ప్రయాణికుల విశ్రాంతి మందిరాలు ఏ యే స్టేషన్లలో కొత్తగా నిర్మించాలి, పాతవాటిని ఏ యే స్టేషన్లలో అభివృద్ధిచెయ్యాలి? (2) స్టేషన్లలోనూ, గూడ్సు షెడ్లలోనూ మంచినీళ్ళ సప్లయి (3) ఫలాహారశాలలు, విశ్రాంతి మందిరాలు, తినుబండారాల విక్రయశాలలు (4) మరుగుదొడ్డి నిర్మాణం, ఇదివరకు ఉన్నవాటిని మరమ్మతుచేయించడం తదితర సౌకర్యాలు (5) పాట్ ఫారాముల పొడుగు ఎక్కువచేయడం మొదలయిన సౌకర్యాలు (6) ఓవర్ బ్రిడ్జీలు, సబ్ వేలు కొత్తవాటిని వేయించడం పాతవాటిని మరమ్మతు చేయించడం (7) స్టేషన్లలో త్రాగు నీళ్ల గదుల ఏర్పాటు (8) స్టేషన్లకువచ్చే దారుల మరమ్మతు దీపాల సౌకర్యం (9) ప్రయాణీకుల విశ్రాంతిమందిరాలలో దీపాలు, విద్యుత్ పంకాల ఏర్పాట్లు (10) బుకింగ్ ఆఫీసుల అభివృద్ధి - సమాచార కార్యాలయాలు (11) గుడ్సు షెడ్డులవద్ద కావలసిన సౌకర్యాలు తదితర సౌకర్యాలు: చిరునామా:- ఎస్. సంజీవరాయణం, తుమ్మపూడి, తుమ్మపుపూడి (పో)

మధిరలో సత్యకవి సన్మానం

మధిర, మార్చి 10: సుప్రసిద్ధ సత్యదుర్గేశ్వర కవులలో ఒకరైన శతావధాని ద్వివేది సత్యకవిగారికి మధిరలో ఇటీవల సన్మానం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలయందు జరిగిన ఈ సన్మానసభలో కవిగారు 2 గంటలపాటు భారతీయ నాటక రచనను గురించి గంభీరోపన్యాసం యిచ్చారు. క్లబ్బులో తివాసీల్లారు అధ్యక్షతను జరిగిన సభయందు కవిగారు తమ కావ్యాలనుంచి కొన్ని భాగాలను చదివి వినిపించారు. ఎర్రుపాలెం సభలో పౌరులు కవిగారికి రూ 150 బహూకరించారు.

కాకరపర్రు హిందీ ప్రేమీమండలి స్థాపన

పెనమలి, మార్చి 11: కాకరపర్రు శ్రీ వెంకటేశ్వర్ల బోర్డుహైస్కూలు హిందీ ప్రేమీమండలి సభ 'యాళ్లిబండి [illegible] స్వామిగారి అధ్యక్షతన నిన్న [illegible] 4-30 గంటలకు జరిగింది. [illegible] నాథంగారు ప్రార్థన [illegible] ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార [illegible] పండూరి పోతిరాజా [illegible] గారు హిందీ ప్రచారావశ్యకతను వివరించారు.

కాకరపర్రులో యాళ్లిబండి [illegible] అధ్యక్షులుగానూ, [illegible] పండూరి [illegible] గారు కార్యదర్శిగానూ హిందీ ప్రేమీమండలిని ఏర్పాటుచేయటానికి తీర్మానించారు. (స్వ. వి.)

ఒంగోలు పురపాలక సంఘ సమావేశం

ఒంగోలు, మార్చి 13: ఛైర్మన్ తి లక్ష్మీపరమేశ్వామిగారి అధ్యక్షతన ఒంగోలు పురపాలకసంఘం ఫిబ్రవరి 27 వ తేదీన సమావేశమైనది. తమకు పశువులలో ఎపిడెండా అందజేయబడలేదని కె. పట్టాభిరామయ్యగారు తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను చైర్మన్ త్రోసివేశారు. శ్రీ పట్టాభిరామయ్యగారు సమావేశం నుంచి వెళ్లిపోయారు.

పురపాలక ఆరోగ్యాధికారి ఉద్యోగాన్ని రద్దుచెయ్యాలని లోగడనేసిన తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించనందున, ఉద్యోగాన్ని ఉంచటానికి కౌన్సిల్ తీర్మానించింది.

దృష్టి విద్యాసంఘానికి శ్రీ కె. మోసెస్ గారిని సభ్యునిగా ఎన్నుకున్నారు. రెండవ మాతారత్నం అనే సెంటు పదవిని ఒక ఏడాదిపాటు మంజూరుచేశారు. ఈ ఉద్యోగాన్ని శాశ్వతంచెయ్యాలన్న ప్రతిపాదనను శ్రీ ఎస్. సీతారామయ్యనాయుడుగారు తీవ్రంగా వ్యతిరేకించారు.

పశుప్రదర్శన ఖర్చులకు సంబంధించిన విషయాన్ని వాయిదావెయ్యాలని శ్రీ సీతారామయ్యనాయుడుగారు కోరారు, ప్రతిపాదనను ఓటుకు పెట్టగా 8-2 ఓట్లు వచ్చాయి. పశుప్రదర్శన ఖర్చులను ఆమోదించారు. శ్రీ సీతారామయ్య నాయుడుగారు, మరూబాబీ పాలోజ గారితో సమావేశంనుంచి వెళ్ళిపోయారు. స్వ. వి.

కీ. శే. వడ్లమన్నాటి బ్రహ్మానందంగారు

బందరు, మార్చి 8: భూమితివఖాబ్యాంకు వ్యవస్థాపకులు ప్రథమ అధ్యక్షులు అయిన వడ్లమన్నాటి బ్రహ్మానందంగారు 89-వ ఏట మొన్న పొయంకాలము వడ్లమన్నారు. గ్రామములో పరలోకగతులైనారని తెల్పుటకు చింతిల్లుచున్నాము వడ్లమన్నాటి ల్యాండు మార్టిగేజ్ బ్యాంకు స్థాపకులు. వీరికి భార్య, 8 కుమారులు, 4 కుమార్తెలు గలరు ఈ రోజున వడ్లమన్నాడం గ్రామంలో దహన సంస్కారములు జరిగినవి.

కీ. శే. జక్కా బలరామస్వామి

గుడివాడ, మార్చి 6: మండపల్లి గ్రామస్తులు శ్రీ జక్కా బలరామస్వామి నాయుడుగారు ఈ పుదయం స్వర్గస్థులయినారు. వీరి వయస్సు 83 సం॥లు. బోర్డుహైస్కూలు స్థాపకులలో వీరు చాలా కృషిచేశారు. సంతాప సూచకంగా స్కూలు ఈదినం మూసివేశారు. (స్వ. వి.)

దేనివంటి టూత్‌బ్రష్ లేదు!
ఇదిమీకు తగినతయారి! మీకుసరిపోతుంది!
పళ్లు ఆరోగ్యంగా వుండడానికి కొత్త విశేషాలు
• బాగా శుద్ధిచేయబడింది.
• నాటేట్ టూత్‌బ్రషుల పడుకు అనేక రంగులలో లభ్యం కాగలవు కనుక మీకు కావలసింది ఎంచుకోవచ్చు.
• నిజమైన నైలాన్ కుచ్చుతో తయారైన కుంచె, ప్లాస్టిక్ విధి
• మృదువుగా వుంటుంది. పండ్లపై మెదుగులేలిపోడు.
• మెల్లిగా తేముకుంటే చిగుళ్లుగట్టి పడగలవు.
పిల్లలకు
స్త్రీలకు
పురుషులకు
2 సైజులు
పెద్దవారికి, పిల్లలకు
హార్డ్, మీడియమ్, సాఫ్టబ్రష్‌లు
COLGATE Nylon TOOTH BRUSH
AN EXCELLENT QUALITY TOOTH BRUSH WITH GENUINE NYLON BRISTLES - FIRMLY FASTENED
కాల్గేట్ నైలాన్ టూత్‌బ్రష్
మెతకవ్రయ్యదు

శరీరపోట్లు
త్వరితంగ అనాస్పిన్ తీసుకోండి
WILL NOT UPSET THE STOMACH
DOES NOT HARM THE HEART
2 ANNAS INDIA 1949
ANACIN
TRADE MARK REGISTERED
TABLETS
EACH CONTAINING QUININE ½ gr.
ACETYLSALICYLIC ACID 3 gr.
PHENACETIN 1 gr. CAFFEINE ¼ gr.
FOR HEADACHES, COLDS, FEVER, TOOTHACHE, MUSCULAR PAIN & RHEUMATISM.
DOSAGE 1 TABLETS WITH WATER REPEATING TABLET IN THREE HOURS IF NEEDED
CONTENTS 2 TABLETS
Manufactures in India by GEOFFREY MANNERS & COMPANY LIMITED Magazi House, Dongri Road, Bombay 1
Trademark Proprietors
WHITEHALL PHARMACAL COMPANY, NEW YORK, U.S.A.
2 విళ్ళలుగల ప్యాకెట్ మరియు 32 విళ్ళలుగల డబ్బాలందు.
త్వరితంగ బాధనుండి విముక్తిపొందుటకు

గట్టి నమ్మకం ....
ఎంత మోటుగా, బేపర్వాగా వాడినా



బ్రిటిష్ నౌకా, వైమానిక, పదాతిదళాలకు చేతి గడియారాల సరఫరాకు 1952లో తిరిగి ఒమేగా ఎన్నుకొనబడింది. ఎందుచేత? అత్యుష్ణ మండలాలలోని అరణ్యాలలోను....ఆర్కటిక్ తీరపు మంచు గడ్డకట్టుకొనిపోయే చలికి....ఎడారులలో కొట్టే దుమ్ము దూమారాలకు ఆగకలిగినటువంటి మేలిరకం గడియారం కావలెనని బ్రిటిష్ ప్రభుత్వం అనుకొనడమే కారణం అదే ఒమేగా....
OMEGA Ω
Seamaster
ఏదో ఒకనాడు మీరు ఒకటి కొంటారు
ఇండియాలో సోల్ ఏజెంట్లు, మ. అబ్రాట్
5-5 వైట్ బిల్డింగ్స్, కలకత్తా మరియు 260 హారనీబీ రోడ్డు, బొంబాయి
ఒమేగాను విశ్వసించడం ప్రపంచం నేర్చుకున్నది

మేల్పాకంలో భిక్షుక గృహం

రాజాజీ ప్రారంభోత్సవం

మద్రాసు, మార్చి 15: మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు మద్రాసుకు 15 మైళ్లలో ఉన్న మేల్పాకంలో నిన్న పాతుంత్రం భిక్షుకశిబిరాన్ని ప్రారంభించారు. జయప్రదంగా పనిచేయడానికి ప్రజా సహకారం అవసరమని తెలియజేశారు. మొట్టమొదట ఈ పని కొంచెం కష్టంగా ఉన్నా, ఈ ఉద్యమాన్ని దీటుతో కొనసాగించవలసివచ్చి, పోలీసుల సహకారం ముఖ్యమంత్రి హామీనిచ్చారు. ఇంతకు పరమ పూజనీయ కృషిని ప్రశంసించారు.

ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ నటరాజయ్యంగారు పథకానికి స్వాగతమిస్తూ మద్రాసులో భిక్షుక సమస్య కలతపెట్టేదైనదనీ, సంఘ సేవకులు కొందరు సేకరించిన లెక్కల ప్రకారం నగరంలో 7,000 యాచకులు ఉన్నారనీ, అందులో 2,000 పిల్లలనీ తెలిపిందన్నారు. వృద్ధులకు పనిచేసేటట్లు, అవధ్యులకు వారి శిబిరాన్ని ప్రభుత్వం పంపిస్తుందనీ, రాయపేటలో 300 మందికీ, శిబిరంలో 200 మందికీ, కృష్ణాపేటలో 400 మంది అవధ్యులను మాత్రమే ఉంచగలిగినందున మిగతా యాచకులు సమస్య తీరలేదని అన్నారు.

ఈ భిక్షుక శిబిరం పోలీసు శాఖ ఆధ్వర్యాన నడుపబడుతోందనీ, మార్చి 1 న 88 మంది యాచకులతో ప్రారంభించిన ఈ శిబిరంలో ఇప్పుడు 229 పురుషులు, 64 మంది స్త్రీలు, 20 మంది పిల్లలు చేరారనీ తెలియజేశారు. ఈ శిబిరంలో 300 మందికి మాత్రం తావు ఉంది. వీరికి రెండు పూటలా భోజనం, బట్ట ఇవ్వబడుతుందనీ వైద్య సహాయం ఉంటుందనీ చెప్పారు. యాచకులకు పొలవు కల్పించి, వారికి జీవనాధారాన్ని చూపించడమే ప్రభుత్వ కార్యక్రమమని వివరించారు. కేకి, బ్రాకెట్లు అల్లడం, కుర్చీలు అల్లడం నేర్పుతారనీ, పిల్లలకు పాఠశాల ఏర్పాటు చేశామనీ అన్నారు.

రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ యాచకుల సమస్యపరంగా స్పందించి, ప్రజలకు యాచన తప్పించడం ప్రభుత్వ అంతిమధ్యేయమని చెప్పారు. ఈ ప్రదేశంలో మంచి నీళ్లూ లేవు. ఒకప్పుడు పంట ఒకటే పండేదనూ ఉటాము. పక్షులన్నీ వెళ్లిపోయేవి. కాడ్జాలలో పంటే కాదు, కాడ్జాలలో పంటే కాదు. యాచకులంటే అసహ్యించుకోకండి. వారి విషయం మనకు గర్వమేనని. ప్రజలకు పని కల్పించి, భిక్షుకులకు ఆధారం కల్పిస్తున్నందుకు పోలీసులను అభినందిస్తున్నాను. ఇందులో విజయం సాధిస్తే, అయినకపడి మీ విధిని నెరవేర్చాలి. ఇది సేవా లేక సంఘసేవకు నిధులను నిర్వహించే పని. ప్రజలు ఈ పథకానికి సహకరించాలి. ఇందులో ఎవరికీ ఇబ్బంది కలిగించకుండా పనిచేయాలి. ఈ పథకం ఒక ఉద్యమం. ఈ ఉద్యమాన్ని ప్రజలు జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాను."

మద్రాసు పోలీసు కమిషనర్ ఎస్. పార్థసారథి అయ్యంగార్ అభినందనలు సమర్పించారు.

మంగళగిరిలో బ్రహ్మోత్సవాలు

మంగళగిరి, మార్చి 18: ఇచ్చట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు యీ నెల 10 వ తేదీన ప్రారంభమైనవి. 21 వ తేదీవరకూ జరుగుతాయి. 17 వ తేదీన పొన్నవాహనము, 18 వ తేదీన కళ్యాణోత్సవం, 19 తేదీ వసంతోత్సవము జరుగుతాయి.

అందరికీ అందుబాటులో ఆయుర్వేద చికిత్స

ఉత్తమ పరిశోధన సాగించాలని దేశీయవైద్య కళాశాల విద్యార్థి సభలో శ్రీ ప్రకాశ ఉద్బోధ

మద్రాసు, మార్చి 15: "ఆయుర్వేదవైద్యులు, దేశీయవైద్యులు తమ మందులు తమతోనే అంతమయ్యేటట్లు వ్యవహరించక, ఏ ఏ మూలికలతో, ప్రక్రియలతో మందులు తయారు చేస్తున్నారో లోకానికి వెల్లడిపరచి, ఆయుర్వేదంలో మంచి పరిశోధనలు కొనసాగించి ఆధునిక వైద్యానికన్న ఆయుర్వేదము, దేశీయ వైద్యము ఎంత మాత్రము తీసిపోదనీ, మన దేశస్థులకు సులభము గను, అందుబాటులోనూ ఉండేదీ చికిత్సా విధానమని మరి మరి ఋజువు చేయాలి" అని మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు నిన్న సాయంత్రం మద్రాసు దేశీయ వైద్య కళాశాల విద్యార్థిసంఘ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

కళాశాల డీన్ డా॥ ఎ. శ్రీనివాసులు నాయుడుగారు స్వాగతమిస్తూ ఏక వైద్యవిధానాన్ని సమకూర్చడానికి యత్నించాలన్నారు.

సంఘ సహాయ కార్యదర్శి బి. హెచ్. వి. సత్యనారాయణగారు ప్రముఖులు పంపిన శుభాకాంక్షా సందేశాలను చదివారు.

కార్యదర్శి ఎ. సుబ్రహ్మణ్యకుమారిన్ వార్షికనివేదికను సమర్పిస్తూ తమ కళాశాల పాఠ్యక్రమాన్ని ఎం. బి. బి. యస్. పాఠ్యక్రమంతో సరిసమానంగా చేసినందుకు పంతొమ్మిది కలడినూ, వైద్యశాఖలలో తమ కళాశాలలో ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగావకాశ ప్రభుత్వం తీర్మానించినందుకు కృతజ్ఞతాపూర్వక అభినందనలను ప్రభుత్వానికి తెలియజేశారు. ఏటా రెండువార్షిక పట్టభద్రులు నిచ్చే ఉత్సవాలు జరుపబడలేదనీ 1914 మద్రాసు మెడికల్ రిజిస్ట్రేషను చట్టంక్రింద ఉన్న జాబితాలో ఈ కళాశాల పట్టభద్రులను చేర్పించాలనీ కోరారు.

అనంతరం గవర్నరుగారు గోదావరీ పరదేశాంతాలలో సేవచేసిన తొమ్మిదుగురు విద్యార్థులకు ప్రశంసాపత్రాలను పంచిపెట్టారు.

మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రి ఎ. బి. షెట్టిగారు దేశీయ వైద్యకళాశాలలో పోధనా కార్యక్రమాన్ని అభివృద్ధి చెయ్యడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. "కళాశాలలో ప్రయోగములు జరపడానికి పరికరాలను పనిమార్చడానికి ప్రభుత్వం యీ 45 వేలు కేటాయించారు. కొత్తభవనాలు కొన్ని కట్టించారు. పరికరాన్ని కొత్తవి కట్టించనున్నారు. ఆధునిక వైద్యశాస్త్రజ్ఞులను, వైద్యులను పరిశోధకులను ఈ సభలో స్నేహపూర్వక వాతావరణంలో చూడ గలిగినందుకు సంతోషిస్తున్నాను. ఆధునిక వైద్య మీ తీరుకు రాకడానికి ఆయుర్వేదము ఎంతగానో డ్వడేవది. దీనిని నిర్లక్ష్యము చేయుట విచారకరము. మనకు స్వరాజ్యము వచ్చినదిగనుక దీన్ని తిరిగి చక్కని పరిశోధనతో కూడిన ఉజ్వలమైన వైద్యముగా ప్రజల కందచేయుటకు మనము కృషి చేయవలెను. ఆయుర్వేద, యునాని వైద్యులు, రోగియొక్క బాహ్యలక్షణములనే గాక, మనస్తత్వాన్నిగూడా ప్రశాంతంగా గమనిస్తారు. రోగి తిత్తివము, వాతి, పిత్తి, శ్లేష్మ ప్రకృతులలో ఏదో ఒకదానిగా నిర్ధారించుకుంటారు. చాలా ఓపికతో ప్రశ్నలు వేసి తెలుసుకుంటారు. ఆధునిక వైద్యులవచ్చి, చూచి, పుస్తకంతీసి, మందు రాసు వైద్యవిజ్ఞానమును చదువుకుంటారు. జాబితాలో తమ పేరు చేర్చాలనీ కోరుతున్నారు. విద్యార్థుల ఆశయాలయినా ప్రభుత్వానికి హామీఘాతి ఉన్నది. అయితే ఆధునిక వైద్యులు దిన్నిత్రీవంగా ప్రతిఘటిస్తున్నారు. భారతదేశ మంతటిలో దేశీయ వైద్యకళాశాల ఈ పద్ధతిలో ఉత్తమమైనదిగా ఛోప్రా కమిటీవారు ప్రకటించారు. దేశమంతా ఒకే వైద్యపద్ధతినుపొందే పోధనా క్రమం ఉండాలని హైదరాబాదులో ఆరోగ్యశాఖా మంత్రుల సమావేశం వారు తీర్మానించారు. అయితే దురదృష్ట వశాత్తు బొంబాయి ప్రభుత్వంవారు "శుద్ధ ఆయుర్వేదమే" కావలెనని ఒక అడుగు వెనుకంజ వేశారు. ఈ నిర్ణయం ఏ ప్రజలకు సంఘ సేవార్థులకు అనుగుణంగా లేదని నిన్న విన్నవిస్తున్నాను.

డా॥ ఆదంట లక్ష్మీపతి గారు: "మంత్రిగారు పొరపాటు పంగతి చెబుతున్నారనగా మంత్రిగారు లక్ష్మీపతిగారు తమ అక్షేపణను తిరస్కరించి చెప్పవచ్చునన్నారు.

శ్రీ శెట్టిగారు తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు: "ఆధునిక వైద్యాభివృద్ధికి ప్రతి దేశము యథాశక్తి కృషి సాగిస్తూనే ఉంది. ఏదైతే ఉత్తమమైన పద్ధతి గలదో అది ఆధునిక వైద్యంలో ఇముడ్చబడుతోంది. రోగ చికిత్సకు ప్రధానంగా రోగాన్ని సవ్యంగా నిర్ణయించడం విద్యార్థులు నేర్చుకోవాలి. మనం తిరగిరాలవాడు ఏ సీటులో ఉన్నామో అక్కడే ఉండలేము. రోగములు మారినవి. చికిత్సా ప్రక్రియలు కాలంలో మారాలి. వైద్యుడు ప్రతి కుటుంబమునకు ఉత్తమమైన పచివుడుగా వ్యవహరించాలి."

డా॥ లక్ష్మీపతిగారు మాట్లాడుతూ శుద్ధ ఆయుర్వేదమనగా ఆధునిక అభ్యుదయమార్గ సంయుతమైన సమగ్ర ఆషాంగ ఆయుర్వేదమని మంత్రిగారు గమనించవలెనన్నారు.

పండిత ఎం. దొరైస్వామి అయ్యంగారు మాట్లాడుతూ ప్రభుత్వ సహాయంలేకుండా గంగాతీరాన మూడు కోటరూలు వెచ్చించి ఒక ఇక్కడ ఆయుర్వేద పంథను పెంపొందిస్తున్నామనీ ఆయుర్వేద వైద్యాన్ని సుదృఢంగా తీసివేయడం తగదని గర్హించారు.

గవర్నరు ప్రసంగం

మద్రాసు గవర్నరుగారు తమ ప్రసంగంలో ఇల్లా చెప్పారు: "ఏకదృష్టితో వ్యవహరించలేని పలువురు శాస్త్రజ్ఞులను, వైద్యులను పరిశోధకులను ఈ సభలో స్నేహపూర్వక వాతావరణంలో చూడ గలిగినందుకు సంతోషిస్తున్నాను. ఆధునిక వైద్య మీ తీరుకు రాకడానికి ఆయుర్వేదము ఎంతగానో డ్వడేవది. దీనిని నిర్లక్ష్యము చేయుట విచారకరము. మనకు స్వరాజ్యము వచ్చినదిగనుక దీన్ని తిరిగి చక్కని పరిశోధనతో కూడిన ఉజ్వలమైన వైద్యముగా ప్రజల కందచేయుటకు మనము కృషి చేయవలెను. ఆయుర్వేద, యునాని వైద్యులు, రోగియొక్క బాహ్యలక్షణములనే గాక, మనస్తత్వాన్నిగూడా ప్రశాంతంగా గమనిస్తారు. రోగి తిత్తివము, వాతి, పిత్తి, శ్లేష్మ ప్రకృతులలో ఏదో ఒకదానిగా నిర్ధారించుకుంటారు. చాలా ఓపికతో ప్రశ్నలు వేసి తెలుసుకుంటారు. ఆధునిక వైద్యులవచ్చి, చూచి, పుస్తకంతీసి, మందు చదువుకున్నవారి వెళ్లిపోతారు. కొంచెము సేపు ఆగితే తమకు ప్రాక్టీసు లేదని ఎవరైనా అనుకొనిపోతారేమోనని వారికి భయం (నవ్వు) ఆధునికంగా గాక ఆధునిక వైద్యులు రోగులకు కష్టసుఖాలు వివరించడానికి అధికకాలాన్ని వినియోగించాలని కోరుతున్నాను.

"దేశీయ వైద్యుల పరిస్థితి ఈ గతికి వచ్చుటకు వారుగూడా కొంతకారకులని చెప్పక తప్పదు. వారు తమ మందులు తామే తయారుచేసుకొనుటలో హెచ్చుకొలమును వినియోగించుకొంటున్నారు. ఒక నిర్దిష్ట పద్ధతిని ఎవరికి వారిదిగా గాక ఆయుర్వేదమందులు తయారుచేసిన మంచిది. ఉత్తమమైన మందులు కొన్ని వైద్యులతో పాటే అంతమగుచున్నవి. అటులగాక ఏ ఏ మందులు ఏవి విధముగా తయారు చేస్తున్నారో వాటి ప్రక్రియలు వెల్లడి చేయవలెను. పూర్వము రాజులకు భాగ్యవంతులకు వైద్యులు చికిత్స చేయుటకు చెసిన మందులను చేదలకు ఉచితముగా ఇచ్చెడివారు. ఇప్పుడు వైద్యులు చాలామంది పట్నాలలో ఉంటున్నారు. అటులగాక గ్రామాలకువెళ్లి వైద్యులు సిద్ధంగా అక్కడ పాతుకొని ఆధునిక పరిశోధన లన్నిటినీ వినియోగించుకొని రోగులకు సులభముగాను, ఆదరముతోను వైద్యాన్ని లభింపచెయ్యాలి."

పి. కె. రతీదేవిగారు అభివందనాలు అర్పించారు. అనంతరం సంగీత, నృత్య నాట్యప్రదర్శనములతో సభ ముగిసినది.



గుంటూరు పట్టాభిరామపురం కాలనీలో చాటలి సూర్యనారాయణగారితో ముచ్చటిస్తున్న విశ్వనాథంగారు.

మొన్న టి దినం మద్రాసు విచ్చేసిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు మీనంబాక్కం విమానాశ్రయంలో మద్రాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ్ స్వాగతం.

మద్రాసుకు శ్రీమతి విజయలక్ష్మి రాక

విమానాశ్రయంవద్ద ప్రముఖుల స్వాగతం

మద్రాసు, మార్చి 15: విశ్వరాజ్య సమితి అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఢిల్లీనుంచి కొలంబో వెడుతూ నిన్న సాయంత్రం మద్రాసులో దిగారు. విమానాశ్రయంలో ఆమెకు మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ (భర్తృతులు స్వాగతమిచ్చారు. ఆకేకసంధుల తిరస్కరణ ఆమెకు పుష్పగుచ్ఛాలు సమర్పించబడినవి. సింహళ ప్రధాని ఆహ్వానంపై కొలంబో వెడుతున్నారనీ, ఇది చాలా ప్రయోజనకరమైన ప్రయాణంగా భావిస్తున్నామనీ ఇరుగుపొరుగువారు ఒకరినొకరు తెలుసుకోవడం అవసరమనీ శ్రీమతి విజయలక్ష్మి చెప్పింది. దక్షిణ దేశంతో ఆమె పన్నిహిత సంబంధం ఏర్పరచుకోవందుకు విచారాన్ని తెలుపుతూ ఈ పదవి అయిపోయాక దేశంలో వివిధప్రాంతాల పర్యటించి అద్భుత స్థితిగతుల తెలుసుకొని ప్రజలతో పరిచయం కలుగచేసు కుంటానని ఆమె తెలియచేసింది. పోలియట్ ప్రధానమంత్రి మాలెంకోవ్ మార్చి 12 వ చేసిన ప్రకటనను గూర్చి ప్రశ్నించగా, స్నేహపూర్వకమైన ఏ ప్రకటనగాని తమకు అంగీకార యోగ్యమని సమాధానమిచ్చింది. ఆమెతో ఆమె కుమార్తెలు శ్రీమతులు చంద్రలేఖ, తారా ఉన్నారు. ఆమె రాజధానంలో బసచేస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు రాజధానానికివెళ్లి ఆమెను కలిసి ప్రశ్న చేశారు. శ్రీమతి విజయలక్ష్మి ఇవాళ కొలంబో వెడుతున్నారు.

మొన్నటి సింగపూరు విమానప్రమాదంలో మరణించిన మద్రాసు వర్తక ప్రముఖుడు యం. సి. టి. యం. చిదంబరం చెట్టియారుగారు.

మాజీఖయిదీ హత్య

బస్సుదిగుచుండగా జరిగిన దురంతం

ప్రొద్దుటూరు, మార్చి 15: జమ్మలమడుగు తాలూకా చౌటపల్లె గ్రామంలో చౌటపల్లె కొపరస్తులు సుబ్బరాయుడు అనువతిడు ఫిబ్రవరి 28 వ తేదీన బస్సు దిగుచుండగా హత్యచేయబడినాడు. ఇతడు లోగడ హత్యానేరంమీద యావజ్జీవాంతరిక్షిత విధింపబడి, ఆంధ్రప్రభుత్వం మంజూరుచేసిన ఖయిదీల విడుదల పందర్భంలో విడుదల చేయబడ్డాడు. (స్వ. వి.)

ఢిల్లీ ఆంధ్ర సంఘం

ఢిల్లీ ఆంధ్రసంఘానికి యీ క్రింది వారు 1954 సం॥ పు కార్యవిర్వాహక వర్గంగా ఎన్నిక అయినారు:

అధ్యక్షులు- శ్రీ జి. జగత్పతి బి. ఎ. ఎల్, ఉపాధ్యక్షులు- శ్రీ వి. కె. పి. నాయుడు; కార్యదర్శి- శ్రీ కె. బసవరాజు; సహాయ కార్యదర్శి- శ్రీ లంక సీతపతి; కోశాధిపతి- శ్రీ పి. యస్. చౌదరి.

భవననిర్మాణానికి నిధికమిటి శ్రీ పి. రంగయ్య కార్యదర్శిగానూ, వై. రామారావు, కె. రాజగోపాలరావు గారు సభ్యులుగా ఎన్నికయినారు.

[illegible]

క్రీడారంగం

నేషనల్ హాకీ పోటీలు ప్రారంభం

హైదరాబాద్ గెలుపు

సికింద్రాబాద్, మార్చి 14: రంగస్వామికప్ అఖిలభారత హాకీపోటీలు నేడిక్కడ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో ప్రారంభమయినవి. తొలిపందెంలో అన్ని విధాల సామర్థ్యాన్ని చూపి హైదరాబాద్ జట్టు పంజాబ్‌ను 2 గోలులతో ఓడించింది (2-0). పోటీలను ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ప్రారంభించారు. రక్షణ హాకీ సంఘాధ్యక్షుడు కలూరి బసవరాజుగారు ముఖ్యమంత్రిని అభ్యర్థించగా వారిరువురూ స్టేడియం అవరణలో జెండా ఆవిష్కరణను నెరవేర్చారు.

మొదట పంజాబ్-హైదరాబాద్ లఫ్టంట్ జయపాల (కెప్టెన్ కూడా) ఒక గోలు చేయగా, రెండవపందెంలో సెంటర్ ఫార్వర్డ్ పద్మనాభరెడ్డి (జాతీయ రి) పెనాల్టీ స్ట్రోక్‌తో రెండవ గోలును సాధించాడు. పెన్నా జట్టు తీర్పుకు రెండుకు ఎంతో ప్రయత్నించింది. కాని లాభించలేకపోయింది.

హైదరాబాద్ జట్టు: బహదూర్ దీన్ ఖాన్ (గోలర్), కిషోరీలాల్, కదూస్ (వింగర్), పహమ్మద్ (వింగర్), జఫర్ అహమ్మద్, జయపాల, నిరంజన్ సింగ్, జయపాల, పహమ్మద్ (జాతీయర్), బలవంతరావు, ఫిరోజ్‌ఖాన్.

పెన్నా: రవీందర్ (గోలర్), బల్వంత్ సింగ్ (వింగర్, కెప్టెన్), బాల్ కిషన్ సింగ్, గురుబచన్ సింగ్, (బా॥ గురుబచన్ సింగ్, మనోహర్ లాల్, చిరంజీత్ సింగ్, బల్వంత్ సింగ్ (జూ), బాబూసింగ్, గురుబక్ష్ సింగ్, రణ్‌జీందర్ సింగ్.

మద్రాసు టెన్నిస్

మద్రాసు, మార్చి 14: నేడు మద్రాసు హార్బర్ టెన్నిస్ పింగిల్స్ ఫైనల్స్‌లో ఆర్. కృష్ణన్ విష్టు మార్టిన్‌ను ఓడించాడు (6-2, 6-1, 6-1).

రన్‌జీట్రోఫీ ఫైనల్స్

ఇందూరు, మార్చి 15: మొన్న ఇక్కడ ప్రారంభమయిన రన్‌జీ ట్రోఫీ ఫైనల్స్ క్రికెట్ పోటీలో బొంబాయిజట్టు నేడు లంచి విరామ సమయానికి 4 వికెట్ల నష్టానికి 291 పరుగులు చేసింది. నిన్న లంచి వేళకు హోల్కార్ జట్టు మొదటి ఇన్నింగ్స్ 292 పరుగులకే పూర్తి అయింది.

మొదటి ఇన్నింగ్స్ హోల్కార్ 292 (వ్యక్తిగత 82, రంగ సెంచరీ 54, బాలు 95 కి 8, మంకడ్ 65 కి 3)

బొంబాయి- వి. మంకడ్ (రన్ అవుట్) 17, ఎం. ఎల్. అపే (ధనికాడే) 88, ఎం. కె. మంత్రి (అర్జున నాయుడు) 91, ఆర్. ఎస్. మోడీ (అవుటు కాలేదు) 110, ఉమ్రిగర్ (సర్వత్రా) 26, ఆర్. బి. కెన్నీ (అవుటు కాలేదు) 6, ఎక్స్‌ట్రాలు 2, మొత్తం 4 వికెట్లకు 291.

రేడియో

బుధవారం, మార్చి 17వ తేదీ

విజయవాడ

ఉ॥ 6.55 వ్యాకరణం, 7 తెలుగువార్తలు, 7.15 మద్రాసు (బి) బలె, 7.30 మద్రాసువలె, 8 ఆంగ్లమువార్తలు,

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 మద్రాసు (బి) బలె, 1.30 మద్రాసు (ఎ) బలె, 1.40 హిందీలో వార్తలు, 1.50 తెలుగువార్తలు, 2 మద్రాసు (బి) బలె, 2.15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు,

సా॥ 5.30 బి రామారావు, వయొలిన్, 6 సంగీతశిక్షణ, 6.15 పౌనికి ప్రకటనలు, వాతావరణం, 6.20 తిలక్ మహమ్మద్, ఘజలే, 6.30 గ్రామస్థులు కార్యక్రమం, 7 తెలుగువార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, ప్రబంధపఠనం, 7.30 గానసుధ (రి), 7.45 ఆంధ్రాభ్యుదయ ఉద్యమాలు, మహిళాఉద్యమం. కవ పర్తి వరలక్ష్మమ్మ, 8.5 పరాజితి వ్యక్తి నాటిక, సామాన్యపౌరుడు. వ్యాయకాసవాలు, 8.50 బి రామారావు వయొలిన్, 9 ఆంగ్లమువార్తలు, 9.15 ధ్వని (రి),

మద్రాసు (ఎ)

ఉ॥ 6.55 వ్యాకరణం, 7 మధ్యవిమర్శనం, 7.15 తమిళమువార్తలు, 7.30 వై. నెల్లాయి. వీణ, 8 ఆంగ్లమువార్తలు,

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 1 మహిళా మజలి (తమిళం), 1.30 గీతమంజరి (రి), 1.40 హిందీలో వార్తలు, 1.50 గీతమాలిక (రి), 2 తమిళమువార్తలు, 2.10 మద్రాసు (బి) బలె, 2.15 [illegible] (రి).

[illegible]

సా॥ 5.30 ఎ. ఆర్. అలీ రజా, పారంగి. 6.15 ఎ. లక్ష్మి. 7 మరుతాండవిరి కృతులు. 7.15 తమిళమువార్తలు 7.30 జంగ్రతి సమీక్షణము. 7.45 సమాచార సేవగిరి (తమిళ సంగీతం). 8 మనవాక్కి కీర్తనలు. వి. కె. జయరామన్. 8.30 సామాన్య పౌరుడు వ్యాయకాసవాలు. 8.50 మద్రాసు (బి) బలె. 9 ఆంగ్లమువార్తలు, 9.15 పి. ఆర్. రంగనాథన్, వేణువు 10 ద్వారం వెంకటస్వామి నాయుడు.

మదరాసు (బి)

ఉ॥ 6.55 మద్రాసు (ఎ) బలె. 7 తెలుగువార్తలు 7.15 కృష్ణకర్ణామృతం: ఎమ్. యల్. వసంతకుమారి. 7.30 మద్రాసు (ఎ) బలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం. 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు. 1 గీతమాలిక (రి) 1.30 ఆంగ్లమువార్తలు 1.40 గీతి మంజరి (రి). 1.50 తెలుగువార్తలు 2 గోలు వాద్యం నీలయ విద్వాంసుడు. 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు. 4.30 మద్రాసు (ఎ) బలె.

సా॥ 5.30 మద్రాసు (ఎ) బలె. 6.15 ఆ. చౌడయ్య వయొలిన్. 6.30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగువార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమం. 7.30 మద్రాసు (ఎ) బలె. 7.45 సాహిత్య శృంగారలహరి. 8.0 పరాజితి వ్యక్తి (నాటిక) రచన: కొపిపటగంటి కుటుంబరావు 8.30 వి. యూడాయణి (గాత్రం) 9.0 మద్రాసు (ఎ) బలె 10.0 కంబన్ తియాట్రు

హైదరాబాదు

ఉ॥ 6.55 సుప్రభాత్ (రి) 7.0 తెలుగువార్తలు 7.15 కమలా రఘునాథ్ 7.45 కవాలి 8.0 ఆంగ్లమువార్తలు. 8.15 హిందీలో వార్తలు. 8.30 ఎస్. నాథ్ బాలముకుంద్ భజన్ 8.45 కవాలి.

మ॥ 12.30 మిలీ జుల్ అవాజ్ (రి) 12.50 మరాఠీలో వార్తలు. 1.0 పంకజమల్లిక్ (రి) 1.10 ఆరాధన(రి) 1.50 తెలుగువార్తలు.

సా॥ 5.30 టి. పద్మావతీదేవి 6.0 హిందీ వాహిని పురవైభవం(రూపక) కార్యక్రమం, 6.30 టి. సూర్యకుమారి (రి) 6.40 వైనిక ప్రకటనలు 6.45 గ్రామసీమ గీతావళి కవికొండల వంకటరావు రచనలు 7.0 తెలుగువార్తలు. 7.15 గ్రామసీమ వైశాఖిక పరాజయము నాటిక (రి) ప్రయోగ కోదండరామశాస్త్రి 7.45 కన్నడమువార్తలు. ఎస్. యస్ బాలముకుంద్ 8.30 సామాన్యపౌరుడు వ్యాయకాసవాలు 8.50 కయ్యూమ్ మాస్టర్ బారంగి 9.0 ఆంగ్లమువార్తలు. 9.15 ఉర్దూలో వార్తలు. 9.30 కమలా రఘునాథ్.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 15:

బంగారు-వెండి పేటెముఖ్యమైనవి 1 గంటకు పదరసము 1-8 ఎడ్వర్టుబొమ్మ పేల్పుటాక్సుతో పసిడి	రు. 88-10-0
పెట్టబంగారు తులం	రు. 90-0-0
నూపు బంగారు	రు. 88-12-0
వీసపు వెండి తులం 100 కి రెడి	166-0-0
చిల్లర ధర	రు. 1-11-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-8 ఎడ్వర్టుబొమ్మ పేల్పుటాక్సుతో పసిడి తులం మెషి.5- పేల్పుటాక్సుతో పసిడి) రు. 162-165

వేరుశనగనూనె ఎక్సు పెల్లర్ టిన్ 8 డ్జ (500పౌ.) రెడి చిల్లరధర రు. 815-0-0

కొబ్బరినూనె (37½ పౌనులు) అంబుమార్కు రు. 82-0-9

ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా 82-0-9

రాలా బ్రాండ్ రు. 81-8-9

ఆముదం

500 పౌనులు గల బారువ ఒకటికి తిరుపత్తూరు రు. 280-0-0

పలూరు జాపిటర్ బ్రాండ్ 87½ పౌ. 16-0-9

పండదార

బిటెము(తెల్లది) (2అందరు) 87-12-9

జర్మనీబీట్ షుగర్ (228పౌను) 86-12-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 15: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

పండి (100 రు.)	164-4-0
బంగారపు (1 రు.)	89-1-6
పావరిసి	68-4-0
కలకత్తా ధరలు: —	168-2-0
68-12-0 పావరిక	67-12-0

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వంక చేశం.)

హైదరాబాద్, మార్చి 15:

బంగారం తు. 1-8	88-4-0
వెండి 100 రు.	165-6-0
పసుపుపల్లా	107-110
పెసలు	80-0-0-88-8-0
కందులు	25-8-0-88-12-0
మినుములు	85-0-0-88-0-0
లంకలు	81-81-8-0
ఉలవలు	22 0-0-28-0-0
కందిపప్పు పెద్ద	40-42-0-0
కందిపప్పు చిన్న	[illegible]0-0-86
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]